


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 119, పేజీలు : 12 వెల : 6.50







షార్ మీడియా సెంటర్‌లో రాకెట్ శాటిలైట్ నమూనాలు ప్రదర్శిస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, శాస్త్రవేత్తలు

# 'నావిక్' ప్రయోగం సక్సెస్

సమాధానమిచ్చేశారు. ఇదిలావుంటే సోమవారం ఉదయం శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లే సరిగ్గా 10.42 గంటలకు షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్వీ సిరీస్‌లోని అతి పొడవు ఉన్న రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. 420 టన్నుల బరువు ఉన్న మూడు దశల రాకెట్‌లో మొదటి ఘన ఇంధన దశ ఎస్ 139 సక్రమంగా మండి నిటారుగా పైకి ఎగిరింది. ఆ తర్వాత ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉన్న నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్లు మండుకొని అత్యంత వేగంగా రాకెట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లాయి. 40 టన్నుల బరువు ఉన్న రెండవ ద్రవ ఇంధన దశ కూడా సక్రమంగా నడిచి గమ్యస్థానం వైపు రాకెట్ పయనించింది. అయితే ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు కొంతకాలంగా కొరకరాని కొయ్యగా మారిన క్రయో ఇంధన దశ అంటుకుంది. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛీఫ్‌తో సహా పలువురు శాస్త్రవేత్తలు ఈ దశ పయనాన్ని ఊపిరి బిగబట్టి వీక్షించారు. మొత్తంమీద రాకెట్‌ను ప్రయోగించిన అనంతరం 18 నిమిషాల 45 సెకన్లకు భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్ 01ని ఈ రాకెట్ భూమికి తక్కువదూరంలోని 170 కిలోమీటర్ల (పెరిజీ) వద్ద క్షేమంగా విడిచిపెట్టింది. అప్పటికి రాకెట్ వేగం సెకనుకి 9 వేల 750 మీటర్లుగా ఉంది. ఉపగ్రహం అంతరిక్షంలో చేరిన దృశ్యాలను వీడియో తెరల మీద చూసిన శాస్త్రవేత్తలు, షార్‌లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన ఐదువేల మంది సందర్శకులు, మీడియా సెంటర్‌లోని ప్రతినిధులు ఒక్కసారిగా చప్పట్లు చరుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**ఇతర దేశాల వ్యవస్థతో కలిసి నావిగేషన్ సేవలు**

సోమవారం అంతరిక్ష కక్ష్యను చేరిన 2232 కిలోల బరువు ఉన్న మన నావిగేషన్ ఉపగ్రహం ఇప్పటిదాకా ప్రయోగించిన నావిక్ ఉపగ్రహాలలో అతిపెద్దది. ఈ ఉపగ్రహం బరువు ఎక్కువ కావడంతో జీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా మాత్రమే ప్రయోగించాల్సి వచ్చింది. అయితే బరువు ఎక్కువైనప్పటికీ ఈ ఉపగ్రహంలో ఎల్1 అనే సాంకేతిక వ్యవస్థను మొట్టమొదటిగా ప్రవేశపెట్టారు. ఈ ఫ్రీక్వెన్సీ వల్ల ఇప్పటికే వినియోగంలో ఉన్న ఇతర దేశాల జీపీఎస్ వ్యవస్థలను అనుసంధానం చేసుకొని ఇది భారతదేశానికి సేవలందిస్తుందని శాటిలైట్ డైరెక్టర్ అయిన మన తెలుగు శాస్త్రవేత్త కోట వెంకటసత్య భాస్కర్ తెలిపారు. 12 సంవత్సరాల పాటు ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి భారత్‌కు సేవలందిస్తుంది. నావిక్ ఉపగ్రహాలు మరిన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ పేర్కొన్నారు.

ఇప్పటికే వినియోగంలో ఉన్న వాటితో సోమవారం ప్రయోగించిన తాజా ఉపగ్రహం చేరుతుందని, అయితే మరో నాలుగు ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రతి ఆరు నెలలకొకసారి ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. నావిక్ వ్యవస్థ భవిష్యత్ అవసరాలకు, ముఖ్యంగా వాహన దారులకు ఇంకా చేరువకాబోతుందన్నారు. ముఖ్యంగా జీఎస్ఎల్వీ రాకెట్ల వైఫల్యాల తర్వాత తమకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంపూర్ణ సహకారం మరవలేనిదని ఇస్రో ఛీఫ్ చెప్పారు. షార్‌లో త్వరలో జరగనున్న వివిధ ప్రయోగాల గురించి కూడా ఆయన చెప్పు ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి శ్రీహరికోట మేజర్ రోల్ పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

షార్‌లో ఈ ఏడాది నాలుగు నెల్లలో నాలుగు విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించామని, ఇందుకు సంబంధించి లాంచ్ ఆథరైజేషన్ బోర్డు ఛైర్మన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, అధికారులను అభినందించారు. వచ్చే ఏడాది గగన్‌యాన్‌కు సంబంధించిన వ్యోమగాములు లేకుండా పంపించే మానవ రహిత ప్రయోగం కూడా శ్రీహరికోట నుంచి ఉంటుందని సోమనాథ్ స్పష్టం చేశారు.

# కాల్వల అభివృద్ధికి చర్యలు

మాలన్ని నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలి కాల్వలపై పార్కులు, పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లతో వాటిని ఏర్పాటు చేయాలి.మిషన్ ఫర్ క్లీన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారు.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను అధికారులు రూపొందించాలన్నారు కాల్వల సుందరీకరణతో పాటుగా నదుల గట్లను ఆధునీకరించాలన్నారు. స్థలాభ్యత ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని పర్యాటక ఆకర్షణీయంగా రూపొందించాలన్నారు. సాగుకు, మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర,గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ధి చేయడమే లక్ష్యంగా పున్యన్నారు,కాలవ గట్లపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాకింగ్‌లు,పార్కులుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైట్‌ను ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు. 10 వేల కిలో మీటర్ల గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు. ముందుగా 1344 కిలో మీటర్లు,36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడుతున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.కాల్వల సౌందర్యీకరణ విషయంలో లైనింగ్‌లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వలకట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్‌వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి,సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు.



సోమవారం కొత్త సివిసి ప్రవీణ్‌కుమార్ బాధ్యతల స్వీకారానికి హాజరైన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ

# సివిసిగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 29:** కేంద్ర ప్రభుత్వపరిధిలోని విజిలెన్స్ కమిషన్‌కు కొత్త కమిషనర్ నియా మకం జరిగింది. ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ సోమవారం కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా పదవీప్రమాణం చేసారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీవాస్తవచేత రాష్ట్ర పతిభవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం తాత్కాలిక సివిసిగానే వ్యవహరి స్తున్నారు. గత ఏడాది డిసెంబరునుంచి అప్పటి కమిషనర్ సురేష్ ఎన్‌పటేల్ పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి సివిసి ఖాళీగానేఉంది. చివరకుపూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీవాస్తవనే పూర్తిస్థాయి సివిసిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

1988 బ్యాచ్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ అసోం మేఘాలయ కేడర్‌కు చెందిన వారు. వివిధశాఖల్లో ఉన్నతస్థాయి కొలువుల్లో కొనసాగారు. తొలుత విజిలెన్స్ కమిషనర్‌గా చేరిన శ్రీవాస్తవ తన హయాంలో కేంద్రానికి అనేక కీలక అంశాల్లో సేవలందించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ వివాదాల పరంగా అప్పటి వాణిజ్య శాఖ డిప్యూటి కార్యదర్శి డైరెక్టర్ హోదాలో సేవ లందించారు. రైట్స్‌లో చీఫ్ విజిలెన్స్ అధికారిగా పనిచేసారు. జెఎన్ఎన్‌యుఆర్ఎంలోఎ మిషన్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. హోంశాఖలో అదనపు కార్యదర్శి, ప్రత్యేకకార్యదర్శిగాపనిచేసిన శ్రీవాస్తవ ఐపిఎస్, కేంద్ర సాయుధ పోలీస్ బల గాలనియామకాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవహా రాలను పర్యవేక్షించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధానిమోడీ ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకర్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకంలో ఘోర ప్రమాదం

## కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు, ఐదుకు చేరిన మృతులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని జాతీయ రహ దారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య సోమవారానికి ఐదుకు చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయ వాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడ నుంచి హిందూపురం వెళ్లేందుకు ప్రయాణికులతో బయలుదేరింది. అయితే అది త్రిపురాంతకం మండల కేంద్రానికి వెళ్లకుండా వెలుపల ఉన్న జాతీయ రహదారిపై వెళ్తుంది. అదే సమయంలో విజయవాడకి చెందిన కొందరు వ్యక్తులు అనంత పురం నుండి విజయవాడ కారులో బయలు దేరారు. విజయవాడ నుంచి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, అనంతపురం నుంచి వెళ్తున్న కారు 544డి జాతీయ రహదారిపై ఉన్న సివిల్ సప్లై గోడౌన్ వద్దకు వచ్చే సరికి అదుపు తప్పి ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ఉన్న ఆరు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

అయితే ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడికి అక్కడే ముగ్గురు మృతిచెందారు. మృతులు పిల్లి శ్రీను(28), పిల్లి చంద్రశేఖర్ (21), గ్రంధి వెంకట సాయి కుమార్(31) ఉన్నారు.అక్కడికక్కడే మృతి చెందగా ఆర్‌కే రాజా (27) వినుకొండ వైద్యశాలకు వెళ్లిన తరువాత మృతి చెందారు.ఆర్ భరాని శంకర్ వినుకొండ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అతనితో పాటు వినుకొండ తరలించిన కోయని రాజు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

అయితే రాత్రి నుంచి చికిత్స పొందుతున్న కోయాని రాజు(32) సోమవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 5 కి చేరింది. ఎస్సై వెంకట సైదులు అతని సిబ్బంది కొందరు ప్రయాణికులు సహాయంతో కారులో ఇరుక్కు పోయిన క్షతగాత్రులను బయటకు తీశారు. ఎస్సై వెంకట సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జూన్ 7న కేబినెట్ భేటీ

**విజయవాడ,మే29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జూన్ నెల7న జరుగనున్నది. సిఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశ ప్రాంగణంలో ఉదయం 11గంటల ప్రాంతంలో ఈ సమావేశం జరుగుతుంది. రాష్ట్రంలో పలు సంక్షేమ కార్యక్రమాల అమలు,అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితరంశాలపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు తీసుకునేందుకు ప్రభుత్వం తీసుకునే పలు నిర్ణయాలపై మంత్రి వర్గం చర్చిస్తుంది.మంత్రివర్గ సమావేశం నేపథ్యంలో ఆయా కీలక సంక్షేమ శాఖలను ప్రగతి నివేదికను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.ఆయా ప్రభుత్వ యంత్రాల నుంచి వచ్చే అంశాల ఆధారంగా మంత్రివర్గంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 247497
2nd Prize Rs.7000/- 57520
3rd Prize Rs.3500/-
12547 19757 32098 43116 44036
49645 65852 77514 84300 90403
4th Prize Rs.200/-
0088 0231 0868 1736 2507 3524 4398
5772 6150 9074
5th Prize Rs.100/-
0040 0086 1722 5046 5490 6477 7193
7833 8803 9523
6th Prize Rs.50/-
0038 1966 3225 4823 6054 7428 8642
0377 2056 3248 4824 6170 7431 8907
0434 2426 3316 4911 6214 7513 8949
0827 2519 3380 4954 6274 7583 9293
0945 2536 3390 5141 6290 7597 9362
1022 2597 3743 5200 6552 7602 9453
1026 2773 3916 5425 6733 7758 9579
1330 2803 3969 5435 6971 7848 9803
1343 2823 4135 5496 7011 7864 9820
1528 2866 4234 5555 7054 7965 9871
1541 2927 4462 5632 7081 8113
1638 3008 4499 5890 7116 8117
1725 3031 4552 5904 7255 8145
1755 3103 4669 5942 7341 8315
1950 3118 4751 5955 7347 8456

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 137724
2nd Prize Rs.7000/- 96911
3rd Prize Rs.3500/-
01795 15341 15476 33995 53182
55344 58351 88523 91739 98443
4th Prize Rs.200/-
0797 1126 1232 1645 3484 4593 5263
5526 8223 8495
5th Prize Rs.100/-
0950 3139 4957 6041 6689 6925 7118
7258 7365 8701
6th Prize Rs.50/-
0032 1638 3619 5062 6565 8139 9489
0305 1920 3768 5142 6631 8174 9501
0461 2039 3818 5199 6645 8272 9537
0508 2059 4003 5247 6751 8398 9547
0718 2207 4259 5422 6770 8464 9550
0791 2211 4306 5559 7035 8539 9591
0823 2578 4324 5563 7133 8574 9666
0986 2641 4400 5627 7222 8657 9713
0992 2678 4479 5913 7247 8672 9899
1190 2853 4574 5943 7395 8845 9922
1195 2922 4602 6147 7507 8999
1265 2980 4603 6171 7756 9026
1355 3305 4630 6202 7915 9256
1372 3520 4658 6245 7977 9262
1373 3573 4778 6428 8025 9479

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 281359
2nd Prize Rs.7000/- 13462
3rd Prize Rs.3500/-
03564 04798 23538 42755 49161
49983 66962 76342 82104 98079
4th Prize Rs.200/-
0098 0352 1923 2156 4513 4785 5460
7105 7391 7756
5th Prize Rs.100/-
0972 1219 1792 2050 2791 4642 6354
6649 9513 9719
6th Prize Rs.50/-
0102 1591 2792 4271 6317 7614 9009
0125 1662 2959 4296 6464 7616 9132
0137 1714 3155 4373 6498 7627 9286
0166 1742 3177 4637 6903 7628 9312
0257 1828 3217 4866 7055 7737 9444
0426 1840 3259 5098 7128 7959 9597
0473 1946 3417 5262 7170 8076 9809
0489 1972 3454 5550 7189 8108 9846
0523 2083 3455 5565 7228 8109 9881
0786 2123 3683 5707 7246 8416 9899
1054 2251 3770 5718 7361 8606
1180 2522 3784 5735 7367 8847
1261 2615 3996 5885 7376 8924
1395 2679 4073 5886 7412 8960
1553 2715 4264 6237 7592 8996

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 532186
2nd Prize Rs.7000/- 22916
3rd Prize Rs.3500/-
14561 24580 25586 32303 41042
48199 61822 71965 75783 89977
4th Prize Rs.200/-
2705 3826 3828 4889 5408 5703 6726
8745 9468 9723
5th Prize Rs.100/-
0843 2368 2631 3187 3544 3550 5072
5815 7692 9821
6th Prize Rs.50/-
0098 1573 3239 4512 6445 7738 8721
0145 1609 3259 4620 6700 7792 8761
0159 1662 3501 4694 6839 7889 8771
0193 1949 3526 4843 7108 7973 8824
0260 1957 3533 5132 7210 8012 9128
0300 1978 3688 5452 7259 8029 9374
0373 2297 3694 5459 7292 8174 9641
0438 2310 3861 5640 7315 8191 9774
0737 2445 4011 5802 7354 8222 9809
0763 2602 4044 5895 7375 8272 9925
0791 2652 4114 5964 7428 8365
0914 2920 4197 6119 7441 8374
0915 2984 4223 6325 7481 8387
0952 3095 4281 6381 7597 8505
1282 3204 4497 6393 7730 8614

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 189845
2nd Prize Rs.7000/- 27212
3rd Prize Rs.3500/-
05968 08839 10911 12253 41096
41930 74592 78515 79474 93964
4th Prize Rs.200/-
0373 1229 3149 3307 4947 6724 7931
8220 8759 8778
5th Prize Rs.100/-
1551 1565 1788 1864 4081 4312 4670
5409 5579 7058
6th Prize Rs.50/-
0064 0854 3009 4257 5665 7518 8952
0085 0884 3049 4368 5747 7873 8953
0092 0961 3147 4431 5912 8079 9127
0106 1081 3239 4483 6044 8131 9223
0117 1244 3254 4585 6193 8175 9444
0251 1367 3364 4815 6301 8318 9642
0336 1626 3381 4846 6320 8333 9652
0362 1639 3503 4901 6322 8417 9827
0386 1673 3535 4923 6336 8471 9834
0398 2320 3553 5022 6447 8479 9904
0526 2517 3675 5057 6542 8738
0662 2633 3697 5270 6870 8748
0746 2773 3888 5279 6990 8807
0768 2939 3970 5291 7413 8833
0804 2948 3983 5489 7433 8910

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 624863
2nd Prize Rs.7000/- 49873
3rd Prize Rs.3500/-
05626 18619 26065 27161 36395
37210 83506 84482 84957 90961
4th Prize Rs.200/-
0718 2648 2911 3152 3300 3901 5364
6521 8248 8282
5th Prize Rs.100/-
1790 1982 3558 4207 4532 4809 5383
9033 9247 9271
6th Prize Rs.50/-
0017 1405 2784 3741 4978 6701 8748
0024 1470 2803 3749 4998 6789 8816
0182 1618 2857 3819 5003 6821 8956
0328 1988 2877 3937 5084 6938 9034
0330 2016 3105 3971 5135 6950 9047
0407 2105 3185 3976 5223 7351 9053
0726 2121 3217 4157 5246 7387 9080
0793 2208 3256 4172 5336 7493 9593
0880 2235 3292 4215 5357 7612 9870
0970 2259 3401 4360 5418 8166 9994
1084 2280 3526 4363 5895 8202
1091 2375 3586 4436 6136 8249
1121 2503 3608 4774 6373 8533
1216 2513 3666 4920 6603 8562
1307 2546 3732 4963 6635 8576

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 482981
2nd Prize Rs.7000/- 92436
3rd Prize Rs.3500/-
04698 19891 21236 40503 55291
55898 55996 57410 81478 88334
4th Prize Rs.200/-
1176 1226 1238 3099 6050 6853 7708
7774 8149 9805
5th Prize Rs.100/-
1056 1154 3599 4037 4128 4469 4812
5015 5517 6541
6th Prize Rs.50/-
0103 1764 3259 4000 5736 7323 8642
0119 1846 3285 4205 5819 7631 8687
0139 1888 3307 4647 5829 7722 9000
0244 1923 3399 4693 5894 7791 9185
0404 1938 3474 4752 5905 7937 9256
0679 1949 3595 4760 5944 7944 9434
0699 2267 3674 4907 6075 7976 9493
0743 2281 3712 4940 6230 8011 9884
0784 2371 3758 5071 6503 8060 9892
0845 2375 3761 5143 6569 8109 9930
1264 2392 3828 5228 6606 8120
1583 2631 3832 5319 6657 8122
1675 3005 3949 5393 6681 8351
1680 3078 3974 5395 6848 8355
1703 3214 3983 5516 7013 8559

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 846573
2nd Prize Rs.7000/- 93209
3rd Prize Rs.3500/-
11234 17185 24623 35589 52084
58683 60100 67605 73362 83811
4th Prize Rs.200/-
0261 1764 4244 4970 6296 8096 8200
8236 8946 9302
5th Prize Rs.100/-
0690 1222 1228 2722 4213 5510 6149
6325 7157 9969
6th Prize Rs.50/-
0058 2187 3550 4503 5872 7175 8487
0330 2262 3561 4665 6010 7523 8785
0543 2302 3617 4667 6094 7546 9050
0765 2338 3755 4727 6224 7655 9109
0870 2525 3786 4887 6236 7684 9118
0933 2672 3802 4983 6743 7831 9130
0993 2712 4064 5002 6809 7920 9262
1152 2842 4067 5027 6840 8002 9435
1185 3060 4127 5083 6857 8116 9773
1397 3156 4142 5205 6871 8258 9827
1524 3404 4166 5228 6892 8284
1680 3419 4193 5336 6905 8288
1962 3423 4348 5494 6918 8309
1975 3431 4391 5639 6970 8311
2051 3436 4471 5868 7106 8423

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 427720
2nd Prize Rs.7000/- 22102
3rd Prize Rs.3500/-
23465 24577 33253 40816 42677
54238 56823 63422 85200 90612
4th Prize Rs.200/-
0717 1311 1584 1737 1892 3169 4119
6372 6715 8657
5th Prize Rs.100/-
0074 1441 1710 4925 7520 8568 8860
9009 9487 9916
6th Prize Rs.50/-
0026 1541 3054 4902 6582 7608 8909
0043 1565 3380 5261 6863 7639 9038
0393 1586 3625 5437 6940 7644 9519
0403 1938 3701 5514 6956 7971 9635
0463 2066 3791 5618 7013 7990 9638
0472 2072 3822 5624 7025 8078 9691
0817 2347 3832 5830 7065 8094 9714
0867 2391 3895 5854 7084 8291 9804
0900 2708 4061 5909 7186 8295 9829
0976 2747 4143 5941 7233 8399 9900
0993 2803 4200 6191 7325 8451
1093 2901 4253 6205 7366 8501
1338 2931 4558 6268 7386 8642
1428 2935 4671 6309 7416 8680
1498 3022 4770 6388 7473 8771

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 546631
2nd Prize Rs.7000/- 36654
3rd Prize Rs.3500/-
05657 06401 09507 27155 36377
39972 59140 64806 65090 89173
4th Prize Rs.200/-
0354 0383 0904 1298 2074 3166 4170
5359 7541 9556
5th Prize Rs.100/-
1029 1056 3151 3334 4055 4216 4438
7246 9547 9796
6th Prize Rs.50/-
0071 1833 3501 4885 6015 7762 9327
0147 1927 3559 4945 6373 7809 9440
0164 1929 3615 5002 6470 7991 9514
0217 2203 3695 5088 6708 8120 9576
0455 2243 3728 5106 7050 8338 9605
0540 2742 3845 5115 7072 8433 9625
0610 2797 3926 5166 7092 8600 9632
0698 2844 4075 5368 7261 8642 9683
1009 3025 4085 5386 7292 8819 9697
1069 3152 4126 5449 7376 8846 9960
1258 3164 4208 5575 7469 8855
1270 3186 4582 5638 7534 8906
1550 3266 4663 5696 7562 8961
1753 3329 4738 5720 7662 8976
1780 3447 4780 5784 7716 9006

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 831842
2nd Prize Rs.7000/- 86105
3rd Prize Rs.3500/-
18713 29414 31236 42300 42920
53529 64210 75420 86663 97822
4th Prize Rs.200/-
0014 0257 1137 1256 2247 2986 4972
6382 9886 9891
5th Prize Rs.100/-
1953 3857 4467 6032 8147 8340 8757
8942 9230 9250
6th Prize Rs.50/-
0050 1439 2784 4366 6934 7774 8995
0112 1489 2897 4376 6948 7803 9017
0408 1529 2940 5081 7068 7805 9058
0445 1604 2961 5177 7084 7914 9135
0685 1657 3051 5666 7089 7918 9199
0829 1913 3093 5939 7101 8131 9280
0913 1922 3215 6106 7343 8135 9541
1000 2075 3228 6270 7358 8159 9571
1006 2105 3264 6351 7380 8503 9801
1114 2110 3436 6444 7400 8644 9976
1230 2218 3520 6462 7406 8756
1241 2301 3674 6595 7457 8776
1245 2401 3804 6679 7475 8792
1310 2411 3968 6686 7533 8796
1371 2515 4139 6796 7556 8806

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 417613
2nd Prize Rs.7000/- 96863
3rd Prize Rs.3500/-
17355 17989 28207 39124 39877
41733 52502 52968 74274 85510
4th Prize Rs.200/-
0822 1319 1879 5030 5993 6897 7914
8135 8205 9214
5th Prize Rs.100/-
0996 3610 3942 4714 5314 6806 7297
7846 8050 8329
6th Prize Rs.50/-
0059 2280 3622 4620 6147 7596 9501
0068 2386 3688 4629 6156 7658 9511
0123 2469 3712 4669 6258 7820 9588
0273 2603 3748 4686 6276 7883 9674
0295 2772 3790 4911 6349 8004 9678
0620 2946 3865 4932 6424 8543 9683
0728 3015 3868 5282 6516 8682 9737
1024 3022 4000 5347 6802 8749 9890
1084 3026 4112 5448 6888 8877 9915
1150 3062 4121 5534 7306 8983 9998
1260 3186 4261 5595 7313 9066
1277 3251 4297 5682 7319 9174
1443 3312 4457 5996 7332 9293
1459 3574 4612 6016 7383 9349
1929 3592 4617 6090 7482 9491

# నావిక్ ఉపగ్రహ రూపకర్త మన కాకినాడ భాస్కర్



## షార్‌లో పలువురి అభినందనలు

**శ్రీహరికోట (తడ), మే 29 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇటీవల మన తెలుగు శాస్త్రవేత్తలు కూడా వినువీధుల్లో విజయపతాక ఎగరేస్తున్నారు. కాకినాడకు చెందిన కోట వెంకట సత్య భాస్కర్ సోమవారం శ్రీహరికోటనుంచి విజయవంతంగా కక్ష్యలో చేరిన ఎన్‌విఎస్01 నావిగేషన్ ఉపగ్రహానికి శాటిలైట్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. నావిగేషన్ సిరీస్‌లోనే ఇది పెద్ద ఉపగ్రహం కావడమే కాకుండా ఇందులో అత్యంత శక్తివంతమైన సుదీర్ఘకాలం ఉపయోగకరమైన ఆధునిక టెక్నాలజీని రూపొందించారు. నావిక్ తరహాలో సెకండ్ జనరేషన్ మొదటి ఉపగ్రహం ఇది. ఇందులో ప్రవేశపెట్టిన ఎల్1 అనే ఫ్రీక్వెన్సీ ద్వారా మొట్టమొదటిసారి ఇప్పటికే పనిచేస్తున్న ఇతర జిపిఎస్ వ్యవస్థలతో కలిసి పనిచేసే అద్భుత అవకాశం ఉంటుంది. అందుచేత ఈ ఉపగ్రహం కొంత భిన్నమైనది, కీలకమైనదిగా శాస్త్రవేత్తలు అభివర్ణించారు. కోట వెంకటసత్యభాస్కర్ ఇంతకుముందు కూడా మైక్రోశాట్ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకున్నారు. మిషన్ శక్తిగా ఈ శాటిలైట్ గగనంలోకి దూసుకెళ్లింది. సిఎంఎస్ 01 కమ్యూనికేషన్ ఉపగ్రహ తయారీలో కూడా భాస్కర్ శాటిలైట్ డైరెక్టరే. ఈ ఉపగ్రహం సైతం అత్యంత ఉపయోగకరమైనది. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన కోట గణపతిరావు, సుబ్బలక్ష్మిల కుమారుడు భాస్కర్ దుర్గాపూర్‌లోని ఎన్ఐటిలో విద్యాభ్యాసం చేశారు. బిట్స్ పిలానిలోనూ ఆయన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ కోర్సులో ఉత్తీర్ణులయ్యారు. ఆయన తండ్రి గణపతిరావు సైతం ఇస్రోలో ఉద్యోగిగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో శాస్త్రవేత్తగా ఉంటూ కీలకమైన నావిక్ ఉపగ్రహానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు. తనకు సహకరించిన ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సహచర శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సోమవారం మధ్యాహ్నం నుంచి పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ఆకస్మికంగా నిలిచిపోయాయి.సాంకేతిక కారణాలు ఏర్పడటం ఈ సమస్య చోటు చేసుకుంది.జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువలు భారీగా పెరుగుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ చార్జీలు గణనీయంగా పెరుగుతున్నాయి.దాంతో గత వారం రోజుల నుంచి భూముల రిజిస్ట్రేషన్‌లు కోసం క్రయ,విక్రయదారులు పెద్ద సంఖ్యలోనే సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకుంటున్నారు.దాదాపు ఇన్ని రోజులుగా రాత్రి పొద్దుపోయినా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగుతున్నాయి.ఇందులోనే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు భారీగానే జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో నెలాఖరు ఇంకా మూడు రోజులే ఉండటంతో రాష్ట్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు బీజీబీజీగా ఉన్నాయి.భూములు క్రయ,విక్రయదారులు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రద్దీగా కన్పించాయి. ఈ క్రమంలో నేటి మధ్యాహ్నం 12గంటల తరువాత సర్వర్ సమస్యతో ఏపీలో 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిలిచిపోయాయి.దీంతో క్రయవిక్రయదారులు భూములు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు.విజయవాడ,గుంటూరుతో సహా పలు నగరాలు,పట్టణాల్లో ఈ సమస్య తలెత్తింది.ఈ సమస్యను పరిష్కరించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖాధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అవసరతను సాంకేతిక సమస్య పరిష్కారమైతే, ఈ రోజు వీలునుబట్టి రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తామని పలు ఎస్ఆర్వో అధికారులు తెలిపారు.

# కేంద్ర మంత్రులతో సిఎం విస్తృత చర్చలు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన ముగిసింది.ఆయన సోమవారం రాష్ట్రానికి బయలు దేరారు.ఈ నెల 26 సాయంత్రం ఢిల్లీ వెళ్లిన సిఎం జగన్ 28వ తేది రాత్రి పొద్దుపోయేవరకు బిజిబిజిగా గడిచింది. ఢిల్లీలో అడుగుపెట్టిన తొలిరోజునే ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లు పైగా రెవెన్యూలోటు నిధులను అందించినందుకు ఆయన ఆమె ధన్య వాదాలు తెలిపారు. ఆమెతో జరిపిన భేటీలో రాష్ట్రా నికి విభజన హక్కుల చట్టం పరిధిలో రావాల్సి న నిధులు, పోలవరానికి అత్యవసర నిధుల కేటా యింపు తదితరంశాలపై ప్రస్తావించారు. తొమ్మి దేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అనేక ప్రాజెక్టుల నిర్మాణ సమస్యలు,నిధుల విడుదల తదితర అంశాలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించాలని కోరారు. మలి రోజున ఆయన ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన కీలకంగా. ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సి వుందన్నారు.

## వారం - వర్జ్యం

**30-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
దశమి ఉ.09-51; హస్త తె.3-33
వర్జ్యం ఉ.10-52 ల 12-34
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు విజయం.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** వాహన యోగం. దంపతుల మధ్య మనస్పర్థలు తొలగుతాయి.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** శారీరక శ్రమ అధికం. దంపతుల మధ్య మనస్పర్థలకు ఆస్కారం.

**మకరం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఉద్యోగులకు సామాన్యం.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. వ్యాపారులకు సమస్యలు.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 119, పేజీలు : 12 వెల : 6.50





## అంతరిక్షంలోకి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్-12

## నిర్ణీత కక్ష్యను చేరిన ఉపగ్రహం

## గగన్‌యాన్ ప్రయోగానికి షార్‌దే మేజర్ రోల్: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో భారత్ ఒక ప్రతిష్టాత్మక ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి సోమవారం ఉదయం జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ గురి తప్పకుండా గగన విహారం చేసింది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 2018 తర్వాత క్రయోజనిక్ దశ ఇబ్బంది లేకుండా ఈ ప్రయోగం విజయవంతమైంది. భారత శాస్త్రవేత్తలు క్రయో ఇంధనంతో జిఎస్ఎల్‌వి తరహా ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత షార్ నుంచి ఇది 15వ ప్రయోగం. అయితే ఇందులో నాలుగు అపజయాలు, రెండు పాక్షిక విజయాలు ఉన్నాయి. 2018 డిసెంబర్ 19న జిఎస్ఎల్‌వి ప్రయోగం విజయం తర్వాత ఈ తరహా రాకెట్లు సోమవారం మాత్రమే సక్సెస్ సాధించడం విశేషం. 2021 ఆగస్టు 12న శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ మూడవ దశ అయిన క్రయో ఇంధన దశ వైఫల్యంతో నేలకూలింది. అప్పటి నుంచి శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా ఈ తరహా రాకెట్‌ను రూపొందించలేకపోయారు. దీనికి గల కారణాలను ఇస్రో పెద్దలను సోమవారం మీడియా సెంటర్‌లో ప్రశ్నించినప్పటికీ 'ఏ దిల్ మాంగే మోర్' అని నవ్వుతూ ఇస్రోచైర్మన్ సోమనాథ్ ≫2

# కాల్వల అభివృద్ధికి చర్యలు

## గట్లను ఆధునీకరించి ఉద్యానాల ఏర్పాటు

## ప్రతి కాల్వకట్టపైన మురుగునీటి శుద్ధి కేంద్రాలు

## నాడు, నేడులో భాగంగా రాష్ట్రాభివృద్ధికి చర్యలు: సిఎం జగన్



**విజయవాడమే29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.దాంతో పాటు కాల్వలను ఆధునీకరించి,వాటిపై ఉద్యానాలు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాలి. నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకుని ఎక్కడిక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలు అందుబాటులో తీసుకుని రావాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని బాధ్యతయుతంగా నిర్వహించాలి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అమలవుతున్న పనులను సత్వరం పూర్తి చేయాల్సి ఉంటుంది. నీటి శుద్ధి, పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటికి విస్తరించడం, పూడిక తీయడం, కట్టలను అభివృద్ధి వంటి కార్యక్రమాలను సత్వరం పూర్తి చేసే దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంది. కాల్వలను అభివృద్ధి చేయడం ద్వారా నీటి ప్రవాహ సామర్థ్యం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి వీలు చిక్కుతుందని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.

ఆయన ఆదేశాలను అనుసరించి ఇరిగేషన్ అధికార యంత్రాంగం కాల్వల ఆధునీకరణపై దృష్టిని కేంద్రీకరించింది. సిఎం జగన్మోహనరెడ్డి కాల్వల ఆధునీకరణకు సంబంధించి ఆయా అధికారులకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తూ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్‌ను పరిశీలించినప్పుడు తగినరీతిలో అభివృద్ధి చెందలేదన్నారు.వీటి ద్వారా పూర్తి స్థాయిలో సాగునీరు అందాలన్నారు.అందుకు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వీటి పూడికతీత, విస్తరణతో పాటుగా కట్టలు అభివృద్ధి చేయడంతో పాటుగా నిర్దేశిత ప్రాంతాల్లో నీటిశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ, అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు. కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు.మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలను వివరించారు. కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్ట్రన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్టులుగా చేయాలి. ఈ కార్యక్ర ≫2



న్యూఢిల్లీలో జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో విజయఢంకా మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు

## న్యూఢిల్లీలో ఎపి స్విమ్మర్ల జైత్రయాత్ర

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఎ) సభ్యులు విజయదుందుభి మోగించారు. న్యూఢిల్లీలో ఆది వారం జరిగిన జాతీయ స్థాయి ఈతల పోటీల్లో మరో చరిత్ర సృష్టిస్తూ జైత్రయాత్ర కొనసాగించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో మొత్తం 59 పతకాలను కొల్లగొట్టారు. సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్‌బికెఎఫ్) 8వ జాతీయ ఈతల పోటీలను న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చారు. ఈపోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఎ) స్విమ్మర్లు 8 మంది పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొ న్నారు. అసోసియేషన్ (డిఎస్‌ఎ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీ దంపతులు స్విమ్మర్లకు శిక్షణ ఇచ్చారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, 2 ka 4 offer and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant.Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

వార్త


గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

- విల్ రోగర్స్

# ఆలయాల ఆస్తులు పరిరక్షించలేరా?

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాల్లో కొన్ని దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. దేవుని ఆస్తులను ఆక్రమించుకున్నవారి నుండి స్వాధీనం చేసుకొని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని దశాబ్దాల తరబడి అధికారంలోఉన్న పాలక పెద్దలు చెప్తున్నా అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదని చెప్పొచ్చు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమై ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. వాటి నుండి రావాల్సిన ఆదాయంలో వందోవంతు కూడా ఆయా దేవాలయాలకు చేరడం లేదు. మరొకపక్క ఆలయ భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు నిరంతరంగానే జరుగుతున్నాయి. దేవాలయాల అభివృద్ధి ముఖ్యంగా భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాజాగా తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి శనివారం ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టిన ధూపదీపనైవేద్య పథకం సాధ్యమయ్యేంత త్వరగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విస్తరించనున్నట్లు కూడా వెల్లడించారు. శనివారం దేవాదాయశాఖకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశంలో దేవుని భూములు, లీజ్, అద్దెలు తదితర అంశాలు సమీక్షించారు. ఆలయ భూములకు సంబంధించి పెండింగ్ కేసుల విషయంలో ఆక్రమణదారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు తగిన సమాచారం న్యాయస్థానాల ముందు ఉంచాలని ఆదేశించారు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ చట్టాన్ని పరిశీలిస్తే ఆక్రమణలో ఉన్న భూముల వివరాలను తెలుసుకుంటే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. చట్టాల్లో ఎన్ని మార్పులు చేసినా, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారు. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాల్లోని ఆలయ నిర్వాహణకు 1926 నాటి చట్టాన్ని రూపొందించి అమలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో దేవాలయాల నిర్వహణకు 1939 హైదరాబాద్ రాష్ట్ర ఆలయాల చట్టం అమలులో ఉండేది. రెండు ప్రాంతాల్లో రెండు రకాల చట్టాలు ఉండేవి. 1956లో రాష్ట్రం విలీనమైన తర్వాత కూడా రెండు ప్రాంతాలకు సంబంధించి విడివిడిగానే చట్టాలు అమలు చేశారు. 1966లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న పివి నరసింహారావు ఈరెండు చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమగ్ర అధ్యయనం అనంతరం రెండు చట్టాలను క్రోడీకరించి 1966లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ చట్టాన్ని అమలులోనికి తెచ్చారు. అప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కూడా ఈ చట్టపరిధిలోకే తీసుకువచ్చారు. 1979 మర్రిచెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక చట్టాన్ని రూపొందించారు. ఆ తర్వాత చట్టానికి మార్పులు చేయడానికి తెలుగుదేశం అధ్యక్షుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చొరవ చూపారు. జస్టిస్ చల్లాకొండయ్య నేతృత్వంలో ఒక కమిటీనివేశారు. ఆ కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత పర్యటన చేసి అనేక తర్జనభర్జన అనంతరం 1987లో కొత్త చట్టాన్ని (30/87) అమలులోకి తీసుకువచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టానికి కూడా మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ దేవుళ్ల ఆస్తుల పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. శనివారం తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి సమీక్ష తర్వాత మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరువేల రెండు ఎకరాల భూములు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఆస్తులను స్వాహా చేస్తే దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం చేసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి పతనం మొదలైందనే చెప్పొచ్చు. రాజకీయ అవసరాల కోసం దేవుణ్ణి, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం మొదలైనప్పటి నుంచి పరిస్థితి దిగజారిపోతున్నది. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో పాలకుల జోక్యం రోజురోజుకూ పెరిగిపోతున్నదని గతంలో ఎందరో ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవ ప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని మఠాధిపతులు డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఉద్యమం చేపట్టాల్సిన అవసరం వస్తుందేమోనని కూడా వారు అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నో విదేశీదాడులు ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నేటికీ నిత్యం పూజలు అందుకోలేని దేవుళ్లు, దేవాలయాలు వేలసంఖ్యలో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. ముఖ్యంగా ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవా ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించడంలో భాగస్వాములవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంత దేవుళ్లకు, దేవాలయాల ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

స్వర్గాన్ని నరకంగానూ, నరకాన్ని స్వర్గంగానూ మార్చగలది మనస్సు ఒక్కటే.



జాన్ మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

## ప్రజావాక్కు

### అటకెక్కిన మద్య నిషేధం!

అంచెలంచెలుగా మద్యనిషేధం అమలులోకి తీసుకువస్తామని చెప్పిన పాలకులు అందకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను పెంచుతున్నారు. పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో మద్యానికి బానిసలవుతున్నవారు అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పనులు లేక, తగినంత ఆదాయం లేక కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంటే మద్యపానం కోసం డబ్బులులేక కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడం, దొంగతనాలకు పాల్పడటం జరుగుతున్నాయి.మరోవైపు నాసిరకం మద్యంతో ఆస్పత్రులపాలై, ఆరోగ్యం సహకరించక పనులు చేయలేని దుస్థితికి వెళుతున్నారు. మద్యం ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అందరికీ భారం అవుతుంది. పాలకులుఇప్పటికైనా మద్యంఅమ్మకాలను నియంత్రించి మద్యపాన వ్యసనాన్ని కట్టం చేయాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఇడుపులపాయలో సామాజిక న్యాయమేది?

అమరావతి రాజధానిలో న్యాయస్థానం తీర్పుకు వ్యతిరేకంగా బృహత్తరప్రణాళికను విచ్ఛిన్నంచేసి అనర్హులకు సెంటు భూమి పంచి సామాజిక రాజధాని,సామాజిక న్యాయం అంటూ పాలకులు కొత్తపల్లవి ఎత్తుకున్నారు.సెంటుభూమి ఇచ్చి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆస్తి ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రేపు న్యాయస్థానం తీర్పు వ్యతిరేకంగా వస్తే మరివారికి ముఖ్యమంత్రి రూ.10లక్షలు ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తారా? నిజానికి ఆ భూములు పేదవారివి. పేదవాడి భూములు ఇతరప్రాంతాలలోని అనర్హులకు ఇవ్వడం సామాజిక న్యాయమా? ఇప్పటికే గత ప్రభుత్వం అదే రాజధానిలో నిర్మించిన పేదల ఇళ్లను లబ్ధిదారులకు నాలుగు సంవత్సరాలుగా ఎందుకు ఇవ్వలేకపోయారు? ఇదే సందర్భంలో మరి ఇడుపులపాయలో సామాజిక న్యాయం ఉందా? అక్కడ పేదలకు ముఖ్యమంత్రి భూములను ఎవరు పంచుతారు?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### కోతుల హల్‌చల్

వారణాసిలోని ప్రసిద్ధ కాశీవిశ్వనాథఆలయంలో కోతుల గుంపు హల్‌చల్ చేస్తున్నాయి.దర్శనానికి బారులు తీరిన భక్తుల మీద దాడిచేస్తూ వారు దేవునికి తీసుకువచ్చిన పండ్లు, పాలను, స్వీట్స్ నుబలవంతంగా లాక్కొనితినడం జరుగుతుంది. భయం భయంగానే గుడిలో ప్రదక్షిణలు చేసి దర్శించు కుంటున్నారు. పోలీసుశాఖ వారి మీద కూడా అరుపులు అరుస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. అధికారులు ఈ విషయం మీద స్పందించాలి.

-కామిడి సతీష్, భూపాలపల్లిజిల్లా

### ప్రభుత్వ సలహాదారుకి తగదు!

మాజీమంత్రి వివేకానందరెడ్డి గారి హత్యపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సిబిఐపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు. సజ్జల ప్రభుత్వ సలహాదారుగా ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుస్సంప్రదాయం అవుతుంది. ఒక సలహాదారు మీడియా ముందుకు రావడమే తప్పు. న్యాయ స్థానం తప్పుపట్టినా సజ్జల అసలు లెక్కచేయడం లేదు. ఇలాంటి పోకడలు వ్యవస్థల పనితీరుపై ప్రభావం చూపుతాయి. గవర్నర్ వెంటనే వారిని సలహాదారు పదవి నుంచి తొలగించాలి. వారు సలహాదారు హోదాను వదులుకొని రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు చేస్తే ఎవరికి అభ్యంతరం ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నకిలీ విత్తనంతో రైతుకు నష్టం

వ్యవసాయం అభివృద్ధి చెందాలన్నా, రైతు దిగుబడి పెరిగి ఆదాయం ఆర్జించాలన్నా సాగులోవిత్తనాలే కీలకం.విత్తనం మంచిదై పంటచేతికందితే అన్నదాతకు అదే సంతోషం. అలాంటిది మరి వేసవి అనంతరం సాగుమొదలవకముందే నకిలీవిత్తనాల బెడద మొదలైంది.ఇందుకు తెలంగాణలో వేర్వేరుచోట్ల రూ.85 లక్షల విలువైన దాదాపు మూడు టన్నుల నకిలీ విత్తనాలు శుక్రవారం పట్టుపడటం నిదర్శనం. అందులో బిజి-3, హెచ్‌టి విత్తనాలు ఉండడం, అవన్నీ ఓ ప్రముఖ సంస్థకు చెందినవి కావడం గమనార్హం. యాసిడ్‌లు, రసాయనాలు కలిపిన విత్తనాలతో సొమ్ము చేసుకుంటున్నారు. కర్షకుల పట్లకనికరం లేకుండా నట్టేట ముంచుతున్నారు.ప్రభుత్వ నామమాత్రపు చర్యలతో నకిలీలు పేట్రేగిపోతున్నారు.అలాంటి సంస్థలను నిషేధించి వాటి అనుమతులు రద్దుచేయాలి. వ్యాపారం చేసే వారికి పదేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలుతీసుకోవాలి.విత్తన, పెస్టిసైడ్స్,రసాయన, ఎరువుల దుకాణాల్లోవిస్తృత తనిఖీలు చేపట్టాలి.

-తలారి గణేష్, వెలంకి,యాదాద్రిజిల్లా

### బిసిల జనగణన చేయాలి

ఉత్పత్తి కులాలుగా ఉన్న బిసిలు దేశ సంపదను పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. కానీదేశంలో బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకకు నెట్టివేయబడ్డారు.దీనికి ప్రధానకారణం బిసిల జనాభా లెక్కలు లేకపోవడమే. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా బిసి కులగణన అంశాన్ని పక్కన పెడుతున్నాయి.దీనివల్ల బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుంది. కేంద్రం తక్షణమే బిసి కులగణన జరిపిఅన్నింటిలో జనాభా ప్రాతిపదికన అవకాశాలు అందించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాణాలు తీస్తున్న పొగాకు ఉత్పత్తులు!

**పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భం గా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి.**

డాక్టర్ టి. సేవకుమార్

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 48 లక్షల మంది ధూమపానం, ఇతర పొగాకు ఉత్పత్తుల దుర్వసనానికి బలైపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. అందులో 16 లక్షల మంది భారతీయులే కావడం ఆందోళన కలిగించే విషయం. డబ్బిచ్చి ప్రాణాంతక వ్యాధుల్ని కొనుక్కోవడం అంటే అలాంటి వ్యసనాలలో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం మొదటిది అవుతుంది. మనదేశంలో స్వయాన ప్రభుత్వ గణాంక వివరాల ప్రకారమే 145.5 కోట్ల మొత్తం జనాభాలో 34 శాతం పురుషులు, మూడు శాతం స్త్రీలు ఇప్పటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ధూమపాన దుర్వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకొని ఉన్నారు. వీరికి యేటా కొత్తగా 3.6 శాతం మంది ప్రజలు తోడవుతున్నారని ఆధునిక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో పొగాకు వాడకం యేటా 2.3 శాతం వంతున తగ్గుతుంటే మన భారతదేశంలో పొగాకు వ్యసనపరులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పొగాకులో, వాటి వివిధ ఉత్పత్తులలో సుమారు నాలుగువేల విషపదార్థాలు ఉన్నాయని రసాయన విశ్లేషకులు గుర్తించారు. వ్యసనపరుల్లో అవి 25 రకాల వ్యాధులకు ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులకు కారణమవుతున్నాయి. పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న దశాబ్దాలలో ధూమపానంతోసహా పొగాకు ఉత్పత్తులు చేసే చెరుపు అంతా ఇంతా కాదు. ఇప్పటికే ప్రతి మూడు అకాల మరణాలలో ఒక మరణం ధూమపానం వల్లే సంభవిస్తోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ తెలుపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 90 కోట్ల మంది పురుషులు, 20 కోట్ల మంది స్త్రీలు, మొత్తం 110 కోట్ల మంది ధూమపాన ప్రియులని ఒక అంచనా. వీరిలో అభివృద్ధి చెందిన దేశాల పురుషులు 20 కోట్లు, స్త్రీలు 10 కోట్లు. అయితే వీరిలో వర్ధమాన దేశాలకు చెందిన పురుషులు 70 కోట్లు, స్త్రీలు 10 కోట్లు అని ఆరోగ్య సంస్థ గణాంకాలు వివరిస్తున్నాయి. ఎవరికి వారు వ్యక్తిగతంగా ఈ సమస్యను చూసినప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. కానీ ప్రజారోగ్య పరిరక్షణపరంగా సామాజిక దృక్పథంతో చూసినప్పుడు ఈ సంఖ్యలు ఎవరికైనా ఆందోళన కలిగించక మానవు. నేడు భారతదేశానికి పొంచి ఉన్న అణ్వాయుధాల ముప్పు కన్నా దేశంలో నిల్వ ఉన్న పొగాకు, వాటి ఉత్పత్తుల వల్ల సంభవించే ముప్పు అధికమని జాతీయ పొగాకు నిర్మూలన సంస్థ అంటే నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ టొబాకో ఇరాడికేషన్, సంస్థ హెచ్చరిస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడి, సిగరెట్, ఖైనీ వాడటం వలన అవి ఆరోగ్యంపై పలు రకాలుగా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రాసయనాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం అభివృద్ధి చెందిన దేశాలలో ప్రభుత్వ చర్యలు, ప్రజా ఉద్యమాల వల్ల పొగాకు వినియోగం బాగా తగ్గిపోయింది.



అందువలన అంతర్జాతీయ పొగాకు వ్యాపారం అంత ఆశాజనకంగా లేదు. ఈ వాస్తవ పరిస్థితులను రైతులు కూడా గుర్తించాలి. పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన మిర్చి, పత్తి వంటి ప్రపంచవ్యాప్త వ్యాపార పంటలవైపు రైతులు దృష్టి మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫలితంగా మనల్ని మనమే రక్షించుకున్నట్టు అవుతుంది. ధూమపానం చేసే వారికే కాక పక్కన ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు కూడా ధూమపానం ప్రమాదకారి అవుతుంది. దీనినే శాస్త్రీయ వారి భాషలో పాసివ్‌స్మోకింగ్‌గా పేర్కొంటారు. ఈ పాసివ్ స్మోకింగ్ వల్లనే ధూమపాన ప్రియులున్న కుటుంబంలోని వారు, ఆఫీస్‌లలోని వారు పొగాకు ఉత్పత్తుల వ్యాధులకు గురి అవ్వడం జరుగుతోంది. వీటిలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, లంగ్‌కేన్సర్, పొగాకు పొగలోని విష పదార్థాలు పక్కన ఉన్న వారినే కాకుండా పర్యావరణాన్ని కూడా కలుషితం చేస్తున్నాయి. పొగాకు పొగలో 85 శాతం నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్ డైయాక్సైడ్ కాగా మిగిలిన 15 శాతం అత్యంత విషరసాయన పదార్థాలు ఉంటున్నాయి. ఈ రసాయనాలు పొగ నుండి వెలువడి వాతావరణంలో కలిసి రసాయన చర్యలు జరిగి మరికొన్ని కొత్త రసాయనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ప్రక్రియనే ఫైరో సింథసిస్ అంటారు. ఈ రసాయనాలన్నీ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫలితంగా పొగతాగని వారు కూడా పొగాకు పొగకు గురి కావడం తర్వాత కొంత కాలానికి ఆరోగ్యం బలికావడం జరుగుతోంది. పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉన్నాయి. పొగాకు వాడకానికి అలవాటు పడినవారిలో రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం, టిబి వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటి అంటే మహిళలు ధూమపానానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి వంటి కొన్ని పూర్వ జిల్లాల్లో మహిళలు చుట్టతాగడం, అది కూడా అడ్డపొగ అంటే చుట్టకాలే వైపు నోట్లో పెట్టుకొని పీల్చడం చాలా మందికి తెలియని విషయమే. ఈ వ్యసనాన్ని మాన్పించే కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ఈ దుర్వ్యసన నిర్మూలనకు కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి. ప్రభుత్వం, రైతులు, ప్రజలు సంయుక్తంగా పొగాకు వ్యతిరేక ఉద్యమంలో చిత్తశుద్ధితో భాగస్వాములైన నాడు ధూమపాన దుర్వ్యసనం, పొగాకు ఉత్పత్తులు సమాజం నుండి అంతర్థానమవుతాయి. ఆ రోజు ఎంత త్వరగా వస్తే అంత మంచిది. ప్రజారోగ్యం మెరుగవుతుంది. ●

# ఆచరణలో కానరాని ఫీజుల నియంత్రణ!

సభావట్ కళ్యాణ్

ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత మోగుతోంది. ఇది యేటా విద్యార్థుల తల్లిదండ్రులకు భారమవుతోంది. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరుతో నడిపిస్తున్న స్కూల్స్ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇటు విద్యాశాఖాధికారులు కానీ, అటు ప్రభుత్వం కానీ ఆ స్కూల్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలు ఈ స్కూల్స్‌లో క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం దారుణం. ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిది సంవత్సరాల నుంచి చెబుతున్న మాటలను ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. ప్రొ.తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వ పెద్దలు కాలయాపన చేశారు.చివరికి ఈ రెండు కమిటీలు ఇచ్చిన సిఫారసులను పక్కన పెట్టేశారు. దీంతో ఫీజులు మళ్లీ ఎంత పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపుగా 32లక్షల మంది చదువుతున్నారు. ఫలితంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతుంది. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలకు పర్మిషన్ లేకపోయినా అద్దె భవనాలు చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అడ్మిషన్ల పేరుతో డబ్బులు దండుకుంటున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచుతున్నాయి. స్కూల్స్ స్థాయిని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంపకం నడుస్తుంది. కార్పొరేట్ స్కూల్స్ బ్రాంచీల పేరుతో రాష్ట్రంలో నిర్మానుషంగా ఉండేప్రాంతాల్లో స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అడిగే నాథుడే లేడనే ఉద్దేశాలతో విద్యాలయాలు నడిపిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను పరోక్షంగా భయాందోళనకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ విద్యావ్యాపారం చేస్తున్నాయి. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెట్టి అమ్ముతున్నారు. నిజా



నికి ప్రభుత్వ సూచనలమేరకు స్కూల్ పరిధిలో ఇవి అమ్మరాదు అని నిబంధన ఉన్నా పట్టించుకోకుండా వీటిని అమ్ముతున్నారు. పూర్తిస్థాయిలో భవనాలు ఉండవు. క్రీడా స్థలాలు ఉండవు. ఇరుకైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ఉండవు. ఫైర్ సేఫ్టీ ఉండవు. అయినప్పటికీ ఈ స్కూలుకు రెన్యువల్‌కు దరఖాస్తు పెట్టుకుంటే విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చి నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి 52 పేజీల నివేదికను అందించింది. అయితే ఆ ప్రతిపాదనలో ప్రతియేటా దాదాపుగా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చనే ప్రతిపాదన చేసింది. అయితే ఫీజు వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉండాలని సూచించింది. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11మంది మంత్రులతో ఫీజునియంత్రణకు విధి విధానాలు ఏర్పాటు చేసేందుకు ఉపసంఘాన్ని నియమించారు. ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో 10 శాతానికి మించి పెంచడానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసింది. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి. కానీ ఇప్పటివరకు ఆ ప్రయత్నం జరగలేదు. అటువైపు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అడుగులు కూడా పడకపోవడం గమనార్హం. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్,అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా గాని ప్రభుత్వ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి ఏ విద్యాసంస్థనైనా ట్రస్ట్‌పేరిట నడపాలి. దానికి ఒక గవర్నమెంట్ బాడీ ఏర్పాటుచేయాలి. అయితే కార్పొరేట్ పాఠశాలలలో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్న అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో పెట్టుకుంటుంది.కొన్ని స్కూల్స్ ఒకేసారి మొత్తం ఫీజుకట్టాలని నిబంధనలను అమలు చేస్తున్నాయి. లేదంటే అడ్మిషన్లు ఇవ్వడం లేదు.అందుకే వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ●

# వృద్ధాశ్రమాలు లేని సమాజానికై పాటుపడాలి!



మెకిరి దామోదర్

మానవ జన్మ ఒక వరం. ఆ జన్మనిచ్చిన తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవడం కనీస బాధ్యత. అప్పుడే ఆ జన్మకు సార్థకత. ఇలా కుటుంబపరంగా, వృత్తిపరంగా, సమాజపరంగా ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహిస్తే సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి.జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు సంఘజీవియైన మనం సమాజం కోసం సామాజిక బాధ్యతలను విస్మరించరాదనే ఇంగితజ్ఞానం కలిగి ఉండాలి. కాదు కూడదంటే రేపటి సమాజం ఏమైపోవాలి? తల్లిదండ్రులు తమ కన్న బిడ్డల కోసం చిన్నప్పుడు గోరుముద్దలు పెట్టి పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేయడానికి ఎంతోకష్టపడతారు. అలాంటి వారికి ప్రేమను పంచాల్సిన వారే నిరాదరణకు గురిచేస్తూ ఒంటరిగా వదిలేస్తున్నారు. ఆస్తులు పంచుకొని కొందరు, బతుకుతెరువు కోసమని ఇంకొందరు రెక్కలు వచ్చాక వృద్ధ తల్లిదండ్రులను, కుటుంబ పెద్దలను గాలికి వదిలేస్తుండడంతో ఆ పెద్ద మనస్సులు కక్కలేక మింగలేక వెక్కివెక్కి ఏడుస్తూ కళ్ల చెమ్మగిల్లి చిన్నబోతున్నారు. గుండెల్లో పెట్టుకొని చూడాల్సిన వారసులు నిర్లక్ష్యంగా, అమానవీయంగా వదిలేస్తుంటే కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందని భరించలేని మనోవేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తుల కోసం గొడవ పడుతున్నారు. కానీ వారికి పట్టెడన్నం పెట్టుటకు వంతుల పేరిట వేధిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి కనీసం మందులు కూడా ఇవ్వని వారు కొందరైతే, సూటిపోటి మాటలతో వేధిస్తున్నవారు ఇంకొందరు. కొన్ని సందర్భాల్లో చేయి చేసుకుంటున్న వారూ ఉన్నారు. ఇంకొందరు అమానవీయంగా అవసరమైతే కర్కశంగా చంపేసేందుకు కూడా వెనుకాడడం లేదు. వృద్ధ తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు చనిపోయి ఒంటరిగా ఉన్న వృద్ధులు ఏ కవికి,రవికి అందనంత స్థాయిలో జీవితాలను మరీఘోరంగా,దారుణంగా నెట్టుకొస్తున్నారు. ఇలాంటి బాధలను బయటకు చెప్పుకోలేని వారు కొందరైతే, మరికొందరు సహాయం కోసం పోలీసు స్టేషన్లు,వృద్ధుల సహాయ కేంద్రాన్ని సంప్రదిస్తున్నారు. ప్రధానంగా ఆస్తుల పంపకాల్లో అసంతృప్తులే తల్లిదండ్రులపై వేధింపులకు కారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులసహాయ కేంద్రానికి వస్తున్న ఫోన్‌కాల్స్‌లో 80శాతం వరకు ఇలాంటివేనని తెలుస్తుంది. నిరాదరణ కారణంగా ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడుతున్న వృద్ధుల సంఖ్య పెరిగిపోతుండడం బాధాకరం. దీనికి నివారణ మార్గాలను కుటుంబం, సమాజం, పాలకులు ఉంది. కుటుంబ వ్యవస్థ విలువల్ని పలువురు పట్టించుకోవడం లేదు. స్వతంత్ర జీవనశైలికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరం పెడుతున్నారు. వృద్ధుల జీవితం చివరి దశలో చీత్కారాల



కు తోడుగా వంతుల వారి బాగోగుల పేరిట వేధింపులేనా? ఆస్తులు కావాలి తల్లిదండ్రులు వద్దు అనే ఇలాంటి వేధింపుల నిరోధానికి అత్యవసర పరిస్థితుల్లో సత్వర సహాయం కోసం 2020 అక్టోబరులో ప్రభుత్వం వృద్ధుల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రానికి యేటా 35వేలకుపైగా ఫోన్‌కాల్స్ వస్తున్నాయని తెలుస్తుంది. ఫిర్యాదును నమోదు చేస్తున్న వృద్ధులకు సంక్షేమ శాఖ క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేసి సహాయం అందిస్తుంది. ఆపదలో ఉన్న వారికి రక్షణతోపాటు న్యాయసహాయం చేస్తుంది. తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుంటే వారి సంతానం నుండి మెయింటెనెన్స్ డబ్బులు వచ్చేలా చేయవచ్చు. అంతేకాదు ఇచ్చిన ఆస్తులను వెనక్కి తీసుకునే హక్కులు కూడా ఉన్నాయని తెలుసుకోవాల్సి ఉంది. వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవలసిన కనీస బాధ్యతను నిర్వహించాల్సిన కుటుంబ వ్యవస్థ, విలువల్ని ఇటు ఇళ్లల్లోనూ, విద్యాలయాల్లోనూ విధిగా పాఠ్యాంశంగా బోధించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎల్డర్లీ లైన్‌కాల్ సెంటర్‌కు రోజుకు 20నుంచి 40 కాల్స్ వస్తున్నాయంటేనే పరిస్థితి ఎంత అమానవీయంగా ఉందో అర్థమవుతుంది. దీనిలో మాట్లాడి బాధలు పంచుకుంటున్నారు. అలాంటి వారితో మాట్లాడి మానసికంగా ఉపశమనం పొందుతుంటారు. కేసుల తీవ్రతను బట్టి వెంటనే అప్రమత్తమై ఎఫ్ఆర్ఓ పోలీసు సహకారంతో ఆయా కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి చట్టంలోని సెక్షన్లు, శిక్షలు వివరిస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆశ్రమానికి చేర్చాలంటే అక్కడికి తరలిస్తారు. ఇలా నెలకు దాదాపు 15 నుంచి 20 మంది వరకు వృద్ధులను ఆశ్రమాలకు పంపిస్తున్నారని తెలుస్తుంది. మరి కొందరు మానసికంగా, భౌతికంగా, అనారోగ్యం, వయోభారంతో తమ పనులు తాము చేసుకోలేని దీనస్థితిలో ఉండి ఒక మనిషిపై ఆధారపడి కాలం వెళ్లదీసేవారు అభద్రతతో, తీవ్రఒత్తిడికి లోనవుతున్నారు. ఆత్మీయ స్పర్శతో కాసేపు గడపాలని వీరు ఆశించడం నేరమా?అవకాశం ఇవ్వకూడదా. ఇది కనీస బాధ్యత కాదా! సమాజమా నిలదీయలేని వారి స్థితి గమనించి మానవీయతను చాటండి అని ప్రాధేయపడుతున్నారు. మనిషిగా పుట్టినందుకు ఆస్తిపాస్తులు సంపాదించడమే గొప్పతనం కాదు? మనిషి నడవడికతోనే అంటే సామాజిక స్పృహ మానవీయ కోణంపైనే తనగొప్పతనం ఆధారపడి ఉంటుంది.కనిష్టవస్తువైన చీపురుకు ఇంట్లో ఓ మూలన చోటిస్తున్నారు. అంతేకాదు ఇంటికి కాపలా కాసే కుక్కకు బుక్కెడు అన్నం పెడుతూ, ధనవంతులైతే ఖరీదైన పెడిగ్రీ ఆహారంతో పాటు స్నానాలు చేయిస్తూ దాన్ని డాక్టర్లకు చూపిస్తున్నారు. ఆ కుక్కను ఒళ్లో కూర్చోబెట్టుకుంటున్నారు. మీ కోసం పంచప్రాణాలు పణంగా పెట్టి జీవితాంతం విలువైన కాలాన్ని సంతానం కోసం ధారపోసిన వృద్ధ తల్లిదండ్రులకు ఇంట్లో చోటు లేకుండా చేసి వృద్ధాశ్రమాలకు తరలించడం అమానవీయం కాదా? పండుటాకులనే నిర్లక్ష్యం వీడండి. ఏదో ఒకరోజు మనం ఆ దశకు చేరుకోవాల్సిందే. మనకూ అనారోగ్యం వస్తుంది. అనారోగ్యం రాకుండా ఎవ్వరూ తప్పించుకోలేరు. వెనకో, ముందో ప్రతి ఒక్కరిని మృత్యువు కబళిస్తుంది. దాన్ని తప్పించుకోలేం. మరి ఎందుకు ఆ మిడిసిపాటు. అహంకారాన్ని, సంపాదన మీదున్న దురాశను వీడండి. వృద్ధులను, వృద్ధాప్యాన్ని ప్రేమతో పలకరిస్తూ సేవ చేసి మీ బాధ్యతలను నెరవేర్చండి. సమాజం, పాలకులు వృద్ధాశ్రమాలు లేని సమాజం ఏర్పడేలా చూడాలి. ●



మార్గమధ్యంలో వైఎస్ఆర్, సోమేపల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రసంగిస్తున్న మంత్రి విడదల రజిని

గుంటూరు వార్త

# చంద్రబాబునాయుడుకు పేదలంటే కోపం

**చిలకలూరిపేట,మే29,ప్రభాతవార్త:** ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుకు పేదలంటే కోపమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. పేదలకు పంపిణీచేసే ఇళ్లస్థలాలను చంద్రబాబునాయుడు సమాధులతో పోల్చడాన్ని నిరసిస్తూ చిలకలూరిపేటలో సోమవారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన నరసరావుపేట సెంటర్‌నుంచి అడ్డరోడ్డు సెంటర్, కళామందిర్ సెంటర్‌మీదుగా వైఎస్ఆర్‌సిపి కార్యాలయం వరకు జరిగింది. మార్గమధ్యంలో భాస్కర్ సెంటర్‌వద్ద వైఎస్ఆర్, సోమేపల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి విడదల రజిని నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేదలంతా జగనన్న వెంటనే ఉన్నారని చంద్రబాబు రగిలిపోతున్నారని తెలిపారు. అవకాశం వచ్చిన ప్రతిసారి పేదలపై పగతీర్చుకునేం దుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని పోల్చడం అత్యంత దారుణమైన విషయం అని మంత్రి దుయ్యబట్టారు. పేదలకు ఆత్మగౌరవాన్ని పెంచుతూ వారికి ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని అలాంటి వాటిని సమాధులతో విమర్శించారు. చంద్రబాబు వ్యాఖ్యలు ఆయన పెత్తందారి మనస్తత్వానికి నిదర్శనం అని మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి కమిటీలను నియమించి ఆ కమిటీలతో పేదలపై పెత్తనం చేయించారని దుయ్యబట్టారు. జగనన్న వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి పేదల ఇళ్లవద్దకే ప్రభుత్వసేవలు అందేలా చేస్తున్నారని వివరించారు. పేదలపై పెత్తనం చేసే పార్టీ టిడిపి అన్నారు. పేదలకోసం పనిచేసే పార్టీ వైసిపి అని తెలిపారు. ప్రజలందరికి ఈవిషయం తెలుసునని, ఇప్పుడు చంద్రబాబునాయుడు హడావుడిగా మహానాడు పెట్టి ఆ సభలలో పేదలపై లేని ప్రేమను నటిస్తున్నారని మంత్రి విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, వైసిపి కౌని ్సలర్లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ప్రదర్శనలో అగ్రభాగాన స్కూటర్ నడుపుతూ పాల్గొన్న మంత్రి విడదల రజిని

# స్పందన అర్జీలను నిర్ణిత సమయంలోపు పరిష్కరించాలి

**బాపట్ల.మే29,ప్రభాతవార్త :** స్పందన రీ ఓపెన్ అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను అదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమవేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన,జగనన్న కుచెబుదాం కార్యక్రమాలనకు అత్యాదిక ప్రాధాన్యాన ఇస్తుందన్నారు. స్పందన,జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీలను గడువు దాటకుండా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స ్పందన రీ ఓపెన్ అర్జీలు రెవిన్యూ,పంచాయితీ శాఖల్లో ఏక్కువగా ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సోమవారం నాటికి ,రీఓపెన్ కేసుల అర్జీలను పరిష్కరించాలన్నారు. ఒక్క పంచాయితి శాఖలో 15 అర్జీలు పెండ్డింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితి శాఖ అధికారిని అదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మిశివజ్యోతి,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధకశాఖ ఎడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,గృహనిర్మాణశాఖ జెడి ప్రసాద్,జిల్లా విద్యాశాఖా అదికారి రామారావు,ఫౌరసరఫరా శాఖ డిఎస్‌వో విలిమ్స్,డిఎం శ్రీలక్ష్మితదితరులు పాల్గొన్నారు.



అర్జీలను స్వీకరిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

# మహానాడులో పార్టీ అభివృద్ధికి రూ20లక్షలు విరాళం అందజేత

**చిలకలూరిపేట,మే29,ప్రభాతవార్త:** మహానాడు సందర్భంగా పార్టీ అభివృద్ధికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు రూ20లక్షల చెక్కును చంద్రబాబు నాయుడుకు అందచేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మహానాడు కార్యక్రమంలో వేదిక నిర్వహన కమిటికి నేతృత్వం వహించి, లక్షలాది మంది హాజరైనప్పటికి వేదిక నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించిన ఉభయగోదావరి జిల్లాల టిడిపి ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావును సత్కరించి, ఎన్టీఆర్ ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. అదేవిధంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కూడా ప్రత్తిపాటిని అభినందించారు. మహానాడుకు చిలకలూరిపేట నియోజకవర్గంనుంచి తరలివచ్చిన నేతలకు ప్రత్తిపాటి సోమవారం ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం నుంచి 20 బస్సులు, 100 కార్లలో కార్యకర్తలు మహానాడుకు మండుటెండను సైతం లెక్కచేయక హాజరుకావడం పట్ల ప్రత్తిపాటి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# స్పందన ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలి

### -ఎస్పీ ఆరీఫ్ హఫీజ్

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, మే 29, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో స్పందన కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యాలయంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు.జిల్లా నలుమూలల ప్రాంతాల నుండి జిల్లా పోలీసు కార్యాలయంకు



విచ్చేసిన ప్రజల సమస్యలను ఎస్పీ క్షుణ్ణంగా విని ప్రతి పిటీషనర్‌తో స్వయంగా మాట్లాడి,వారి సమస్యను అడిగి తెలుసుకొని వారిముందే సంబంధిత స్టేషన్ అధికారికి ఫోన్‌చేసి జూమ్ విడియో కాన ్ఫరెన్స్ ద్వారా సమస్య త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.అదేవిధంగా స్పందన కార్యక్రమంలో ఎక్కువగా ఆస్తి వివాదాలు,కుటుంబ సలహాలు,అదనపు కట్నం కోసం భర్త, అత్తారింటి వేధింపులు,ఉద్యోగ మోసాలు,భూవివాదాలు,ఆర్థిక మోసాలు,సైబర్ నేరాలు,సంబంధిత సమస్యలతో ఫిర్యాదుదారులు ఎస్పి కార్యాలయానికి వచ్చారు.అలాంటి కేసుల పరిష్కారం చేయడానికి ఆయా పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష ్యంగా వ్యవహరించరాదని ఎస్పీ సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,క్రైమ్ అదనపు ఎసీ ్ప శ్రీనివాసరావు,డిఎసీ ్ప శ్రీనివాసరావు,దిశ డిఎస్పీ,సిఐ బాలసుబ్రహ్మణ్యం,స్పెషల్ బ్రాంచ్ సిఐ నరసింహారావు,సిసిఎస్ సిఐ వెంకన్న చౌదరి పాల్గొన్నారు.

## నేడు ఒంగోలులో మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో

# టెన్త్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**గుంటూరు విద్య, మే 29, ప్రభాతవార్త :** ఒంగోలు నగర పరిధిలో 2023మార్చి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 10వ తరగతి విద్యార్థులకు మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించనున్నట్లు సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు.ఏపి స్టేట్ సిలబస్‌లో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు,సిబిఎస్ఈ సిలబస్‌లో 450కి పైగా మారు ్కలు సాధించిన విద్యార్థులు,ఐసిఎస్ఈ




ప్రతిభా పురస్కారాల గురించి వివరాలు వెల్లడిస్తున్న మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్

సిలబస్‌లో 550మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలు పొందడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.ఆయా విద్యార్థులకు జ్ఞాపికతోపాటు నగదు పురస్కారం ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.విద్యార్థులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు టెన్త్ మార్కులు మెమో ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్నది తీసుకురావాలని అలాగే ఆధార్‌కార్డు కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు.కేవలం ఒంగోలు పట్టణానికి సంబంధించిన విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం అనేది తెలిపారు.ఈనెల 30వ తేది మంగళవారం సాయంత్రం 5గంటలకు ఒంగోలు కాపు కళ్యాణ మండపంలో ప్రతిభా పురస్కారాలు జరుగుతాయన్నారు.మరిన్ని వివరాలకు 8978180847, 9347626288 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.ప్రతిభావంతులైన ఒంగోలు పట్టణానికి చెందిన ప్రతి 10వ తరగతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మట్టుపల్లి మోహన్ కోరారు.

# ప్రసూతి వైద్య సేవలు గవర్నమెంట్ హాస్పటల్లో మెరుగుపడాలి

- క్లిష్టమైన కాన్పులు కూడా సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి- నేత్ర శస్త్ర చికిత్సలకు ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి
- అభివృద్ధి కమిటీ సేవలను సద్వినియోగం చేసుకోండి- ఏరియా వైద్యశాల సేవలు, అభివృద్ధి పనుల సమీక్షలో మంత్రి అంబటి

**సత్తెనపల్లి, మే 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం, వనరుల వసతుల కల్పన జరిగిందని, క్లిష్టమైన కాన్పులు కూడా ఏరియా వైద్యశాలలోనే జరిగేలా, ప్రసూతి వైద్య సేవలు మెరుగుపడేలా వైద్యులు బాధ్యతాయుతంగా పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఆదేశించారు. సోమవారం ఏరియా వైద్యశాలలో జరిగిన అభివృద్ధి, వైద్యసేవల సమీక్షలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నేత్ర శస్త్ర చికిత్స లకు సంబంధించిన ఆపరేషన్ థియేటర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక్కడే ఆపరేషన్ జరిగేలా కృషి చేయాలని సూచించారు.



అభివృద్ధి కమిటీ సభ్యులు సేవా దృక్పథంతో పని చేస్తున్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందానికి సూచించారు. గతంలో కంటే ప్రస్తుతం పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది నియామకం జరిగిందని, సేవా భావంతో సహృదయంతో పని చేసి వైద్యశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా వైద్యశాల సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణరావు, గైనకాలజిస్ట్‌గా విధుల్లో చేరిన సుజాతలు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంత్రి అంబటిని సత్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ, ఆర్ఎంఓ శోభారాణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న సిఎం గుంటూరు రాక

-ఏర్పాట్లు కట్టుదిట్టం: అధికారుల సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జూన్ 2 వతేదీన గుంటూరు సిటీలోని చుట్టుగుంట వద్ద వైఎస్సార్ యంత్ర సేవా పథకం కార్యక్రమం రెండో మెగామేళాలో పాల్గొంటున్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మినీ ఎస్ఆర్ శంకర్ హాలులో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి సిఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కింద 2వ దఫా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు రైతులకు జూన్ 2న సిఎం పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.. ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, పశ్చిమ గోదావరి,ఏలూరు, కృష్ణా , ప్రకాశం జిల్లాలకు చెందిన 793 ట్రాక్టర్లు, 38 హార్వెస్టర్లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.. గుంటూరు సిటీలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటున్నందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్యం, మంచినీరు, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లు చక్కగా చేయాలన్నారు. గత ఏడాది ఇక్కడేయంత్ర సేవా మెగామేళా కార్యక్రమం నిర్వహించిన అనుభవం ఉన్నందున మరింత పకడ్బందీగా కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ సుప్రజ, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, డిఆర్ ్డఏ పీడీ హరిహరనాథ్, హార్టికల్చర్ డీడీ సుజాత, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూధనరావు, డిపిఓ కేశవరెడ్డి, మిర్చి యార్డు సెక్రటరీ వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా, తదితరులు పాల్గొన్నారు



జూన్ 2న గుంటూరు సిటీలో సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# ఏపి జిఎల్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గుంటూరు విద్య, మే 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా (ఏపి జిఎల్ఐ) గుంటూరు జిల్లా సంయుక్త సంచాలకులు (ఇన్‌చార్జ్ జేడి) టి.భాస్కర్‌ను సోమవారం ఎస్టీయు గుంటూరు జిల్లా శాఖ పక్షాన కలసి ప్రభుత్వ జీవిత బీమా సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.పాలసీలకు సంబంధించి నూతన బాండ్లను వెంటనే మంజూరు చేయాలని,జీవితబీమా ఖాతాల్లోని ఎంట్రీలను అప్‌డేట్‌గా ఉంచాలని,జీవిత బీమా రుణాలు,క్లోజర్ ్ల ను వెంటనే పరిష్కరించాలని,అదనపు బాండ్లు మంజూరులో జాప్యాన్ని నివారించాలని ఉద్యోగ విరమణ,మరణించిన ఉపాధ్యాయుల తుది చెల్లింపులు వెంటనే జరిగేలా చూడాలని,మిస్సింగ్ క్రెడిట్స్ సరిచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సానుకూలంగ స ్పందించిన ఏపిజిఎల్ఐ ఇన్‌చార్జ్ జెడి భాస్కర్ మాట్లాడుతూ ఎస్టీయు జిల్లా శాఖ తెలియజేసిన సమస్యలన్నింటిని అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు,ప్రధాన కార్యదర్శి చంఆ నరసింహారావు,గుంటూరు జిల్లా ఆర్థిక కార్యదర్శి చెక్కా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి కో-కన్వీనర్ కాల్వగడ్డ వెంకటరమణ పాల్గొన్నారు.



# అనుమతుల్లేని అనధికార బిల్డింగ్‌లు

## మేజర్ గ్రామ పంచాయతీకి తగ్గుతున్న ఆదాయం

**కారంపూడి, మే 29 ప్రభాతవార్త:** అధికార పార్టీ నేతల పేరు చెప్పుకొని కొందరు వ్యక్తులు అనుమతుల్లేకుండా అనధికారి బిల్డింగ్‌లను విచ్చలవిడిగా కట్టుబడులు చేస్తున్నారు. లక్షల రూపాయలతో తమ బిల్డింగ్‌ల నిర్మాణం చేపడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారుల ఆదేశాల మేరకు ఏ బిల్డింగ్‌ను నిర్మించడం లేదని గ్రామ పంచాయతీ అధికారులే తెలుపుతున్నారు. ఇటీవల కాలంలోనే సుమారు 100 బిల్డింగ్‌ల వరకు అనధికారికంగా కట్టుబడి చేసినట్లు తెలుస్తోంది. గ్రామ పంచాయతీకి కట్టాల్సి న పన్ను ఎగవేత వేసి అధికార పార్టీ నేతల పేరు చెప్పుకుంటున్నట్లు తెలుస్తోంది.



జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్‌రెడ్డి ఇటీవల కారంపూడి వచ్చిన సందర్భంలో బిల్డింగ్‌ల నిర్మాణం టౌన్ ప్లానింగ్ మేరకే నిర్మించుకోవాలని తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీలో రెండు స్టేర్ల వరకే బిల్డింగ్ నిర్మించుకోవడానికి అనుమతి ఉంది. అలాంటిది మూడు, ఆపైన ఎక్కువ స్టేర్లు నిర్మించుకునే బిల్డింగ్ యజమానులు అనుమతులు తీసుకొని గ్రామ పంచాయతీకి నగదు చెల్లించి ఆ తరువాతనే నిర్మాణ పనులు చేపట్టాలి. కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదు. దీంతో మేజర్ గ్రామ పంచాయతీ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. పంచాయతీ పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలు తదితర వాటికి గ్రామ పంచాయతీ ఆదాయం నుంచే ఖర్చు పెట్టాలి. కొందరు వ్యాపారులు పన్నుకు ఎగనామం పెడుతున్నారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు పట్టణంలో సర్వే చేయనున్నారు. జూన్ మొదటి వారంలో కారంపూడి మేజర్ గ్రామ పంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పంచాయతీ అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఉక్కుపాదం మోపనున్నట్లు సమాచారం.

**పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్**

పంచాయతీ అనుమతి లేకుండా అనధికారికంగా కడుతున్న బిల్డింగ్‌ల విషయంపై జిల్లా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ తెలిపారు. మూడు స్టేర్ల బిల్డింగ్ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తీసుకొని గ్రామ పంచాయతీకి పన్ను చెల్లించిన తరువాతనే కట్టుబడి చేసుకోవాలని, త్వరలో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా డొక్కా జార్జి

**గుంటూరు, మే 29, ప్రభాతవార్త :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర కో-కన్వీనర్‌గా గుంటూరు నగరానికి చెందిన డొక్కా జార్జి మాదిగను నియమించినట్లు సీనియర్ ఎమ్మార్పిఎస్ నేత,రాష్ట్ర కో-కన్వీనర్ ఏటుకూరి విజయకుమార్ మాదిగ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా జార్జి మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కో-కన్వీనర్‌గా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు.జాతి అభివృద్ధికోసం, షెడ్యూల్ కులాల రిజర్వేషన్ వర్గీకరణ లక్ష్యసాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు.నూతనంగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కో-కన్వీనర్‌గా నియమించబడిన జార్జికి గుండాల ఆనంద్ మాదిగ,కొల్లిపర అరుణ్‌కుమార్ మాదిగ,తదితర మాదిగ సోదరులు అభినందనలు తెలిపారు.



# మరో గ్రంథాలయ ఉద్యమం నిర్మిద్దాం రండి

**గుంటూరు కలెక్టరేట్, మే 29, ప్రభాతవార్త :** మరో గ్రంథాలయ ఉద్యమం నిర్మిద్దాం రండి...సమాజానికి శస్త్ర చికిత్స చేద్దాం రండి...అనే అంశంపై చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దేవానంద్ మాట్లాడుతూ స్టూడెంట్స్,పాఠకులకు కావలసిన సౌకర్యాలు అన్ని ఏర్పాటు చేయడమైంది.అలాగే గ్రూప్-2 కు కావలసిన మెటీరియల్ కూడా తొందరలో స్టూడెంట్స్‌కి అందుబాటులో ఉంచగలమని తెలియజేశారు.కార్యక్రమంలో అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్,అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ,లైబ్రేరియన్స్ ఎన్.నాగిరెడ్డి,ఐవి దుర్గారెడ్డి పాల్గొన్నారు.



# స్పందన...కు తొమ్మిది అర్జీలు



**పొన్నూరు,మే 29,ప్రభాతవార్త:** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో తొమ్మిది అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖకు సంబందించి ఆరు అర్జీలు, సర్వేకు సంబంధించి ఒక అర్జీ, మండల పరిషత్ కార్యాలయానికి సంబందించి ఒక అర్జీ, పంచాయితీరాజ్ శాఖకు సంబందించి ఒక అర్జీ వచ్చినట్లు చెప్పారు. వీటిని ఆయా శాఖలకు పంపించి పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఈఓపిఆర్డీ పూషడపు శివసుబ్రహ్మణ్యం, సీడీపిఓ ఎస్.వెంకటరమణ, మండల విద్యాశాఖాదికారి రుద్రపాటి శోభాచంద్, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, ఎపిఎం అత్తలూరి గోపి పాల్గొన్నారు.

# ఇరువురికి పదోన్నతులు

**పొన్నూరు,మే 29,ప్రభాతవార్త:**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భవనం మారుతీ శేషమాంబకు, ఈఓపిఆర్డీగా విధులు నిర్వహిస్తున్న పూషడపు శివ సుబ్రహ్మణ్యంకు ఎంపిడిఓలుగా పదోన్నతి కల్పించారు. శేషమాంబను బాపట్ల జిల్లాకు కేటాయించారు. శివ సుబ్రహ్మణ్యంను పల్నాడు జిల్లాకు ఎలాట్ చేశారు. త్వరలో వీరికి స్టేషన్‌లను కేటాయిస్తారు.

# మరోసారి మోసం చేసేందుకే బాబు మ్యానిపెస్టో

**పొన్నూరు,మే 29,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు మహానడులో తమ మ్యానిపెస్టోను విడుదల చేశారని, అయితే ప్రజలెవరు నమ్మే పరిస్థితుల్లో లేరని మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ సుఫియా సుల్తానా అన్నారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2014లో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్న విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం ఇంకా మరిచిపోలేదన్నారు. రైతులకు సంబంధించిన రుణమాఫీ కావచ్చు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు రుణమాఫీ కానీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కానీ, ఇంటికో ఉద్యోగం ఇలా...అనేక హామీలు ఇచ్చారని, వాటిని నెరవేర్చని బాబు మళ్ళీ కొత్త మ్యానిపెస్టో అమలు చేస్తారని రాష్ట్ర ప్రజలు ఎవరూ అనుకోవడం లేదన్నారు.



చంద్రబాబునాయుడు ప్రకటించిన హామీలన్నీ అమలు చేయాలంటే బడ్జెట్ సరిపోదన్నారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని బాబు ఎద్దేవా చేశారని, జగన్మోహనరెడ్డి పథకాల వల్ల ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేదని, చంద్రబాబునాయుడు పథకాలు అమలు చేస్తే రాష్ట్రం తప్పకుండా మరో శ్రీలంక కావడం తథ్యమన్నారు. రాష్ట్ర రాజధానిలో పేద ప్రజలు ఉండకూడదనే ఉద్దేశంతోనే జగన్మోహనరెడ్డి పేదలకు రాజధాని ప్రాంతంలో ఇళ్ళ పట్టాలు ఇస్తుంటే అనేకసార్లు కోర్టులకు వెళ్ళారని, అయితే కోర్టులు కూడా పేదలకు అండగా ఉండడంతో రాజధాని ప్రాంతంలో పెద్ద ఎత్తున 51వేల మందికి ఇంటి నివేశన స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. 2019ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలలో 98శాతంపైగా జగన్మోహనరెడ్డి అమలు చేశారన్నారు. రాష్ట్ర ప్రజానీకం అంతా ఒక నిర్ణయానికి వచ్చారని, 2024లో కూడా జగన్మోహనరెడ్డికి అధికారాన్ని అప్పగించేందుకు ప్రజానీకం సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబునాయుడు మాయలో ప్రజలు పడే స్థితిలో లేరన్నారు.

# మంగళగిరిలో రెండేళ్ళ పాపను నేలకేసి కొట్టిన తండ్రి



**మంగళగిరి, మే 29, ప్రభాతవార్త :** మంగళగిరి పరిధి నవులూరులో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నవులూరు పరిధి ఎమ్ఎస్ఎస్ కాలనీకి చెందిన ఓ వ్యక్తి సోమవారం తన రెండేళ్ళ వయసు ్ర కలిగిన చిన్నారిని నేలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారిని ఆస్పత్రికి తరలించే క్రమంలో చిన్నారి లక్ష్మీపద్మ మృతి చెందింది.కుటుంబ కలహాల నేపథ్యంలో ఘటన జరిగినట్లు తెలుస్తుంది.నిందితుడ్ని మంగళగిరి రూరల్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు.

# నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**మంగళగిరి, మే 29, ప్రభాతవార్త :** మహానాడులో మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో పై మంగళగిరి నియోజకవర్గ మహిళలు చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో మంగళగిరి ఎమ్ఎస్ఎస్ భవన్‌లో సోమవారం నియోజకవర్గ టిడిపి బిసి మహిళలతో కలసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు."మహాశక్తి పథకం" పేరుతో మహిళలకు వరాల జల్లు కురిపించిన చంద్రన్న థ్యాంక్యూ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ మహిళల కోసం మహాశక్తి పేరుతో 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు నేరుగా వారి జమ అవుతాయన్నారు.తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తారన్నారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికి టిక్కెట్టు లేని సౌకర్యం కల్పిస్తారని ఆరుద్ర భూలక్ష్మీ చెప్పారు.బీసీలను ఆదుకుని,అండగా నిలిచి అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రన్నను అందరం కలసి గెలిపించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.బీసీలను దగా చేసిన జగన్‌రెడ్డికి బీసీల సత్తా ఏంటో చాటి చెబుతాం అన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,మంచికలపూడి వైష్ణవి,కేశంనేని శ్రీఅనిత,బొర్రా కృష్ణవందన,నియోజకవర్గ,మండల,గ్రామ స్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.



# అధికార వైకాపానుంచి తెదేపాలోకి వలసల వెల్లువ

**తాడేపల్లి, మే 29, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ కాపు నాయకులు,పలువురు వైసీపీ కార్యకర ్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ మేరకు సోమవారం ఉండవల్లిలోని నివాసంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో పెద్దసంఖ్యలో టిడిపిలో చేరారు.తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన తోట సాంబశివరావుతోపాటు ఆయన అనుచరులు 60మంది, మంగళగిరి టౌన్‌కు చెందిన విన్నకోట శ్రీనివాసరావు,కౌతారపు నాగమల్లేశ్వరరావు,దామర దుర్గారావు,ఒగ్గు నరసింహారావు,వల్ల శంకర్,వానపల్లి దుర్గారావు,ఒగ్గు సాయి సిద్ధార్థ,నాయిని పిచ్చయ్య,పి.హరికృష్ణ,తాడేపల్లి పట్టణానికి చెందిన చుంచు లక్ష్మీనారాయణ,గోనే బాలయ్య,గోనే వెంకటేశ్వరరావు,గోనే లింగయ్యలకు లోకేష్ పసుపు కండువాలు వేసి టిడిపిలోనికి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అవినీతి-విధ్వంస పాలనని అంతం చేయడానికి అంతా కలసి పనిచేద్వామని ఏపి భవిష్యత్తుకి భరోసాగా నిలిచే చంద్రన్న పాలన తీసుకొచ్చేందుకు ఐకమత్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో సమన్వయకర్త నందం అబద్దయ్య,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,తాడేపల్లి పట్టణ,మండల అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు,అమరా సుబ్బారావు,నాయకులు షేక్ రియాజ్,కొల్లి శేషు,యర్రగుంట్ల భాగ్యారావు,మునగపాటి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.



# పెనుమాకలో నిరుపేదలకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

**తాడేపల్లి, మే 29, ప్రభాతవార్త :**

విజయ హెల్త్ కేర్ ట్రస్టు,బిసి సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యంలో సమతా మల్టీ స్పెషాలిటి హాస్పటల్ వారి సహకారంతో పెనుమాక గ్రామంలో నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేశారు.ఈ వైద్య శిబిరాన్ని మంగళగిరి ఎమ్మార్వో రామ్‌ప్రసాద్,రెడ్‌క్రాస్ చైర్మన్ అనిల్ చక్రవర్తి,బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్‌లు ప్రారంభించారు.పెనుమాక గ్రామంలో విజయ హెల్త్‌కేర్ ట్రస్టు వారు ఏర్పాటుచేసిన మెగా వైద్యశిబిరంలో సమతా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యబృందం పాల్గొని పేద ప్రజలకు ఉచితంగా షుగర్ బిపి,ఈసీజీ ఏకో వంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విజయహెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర అండ్ సీఇవో కాగితాల స్వాతిగౌడ్ బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆలా శివాజీ యాదవ్,బిసి సంక్షేమ సంఘం నాయకులు కిరణ్,ఉడత శ్రీనివాస్,ఎనుముల నరసింహారావు,విజయ హెల్త్‌కేర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

### నిజాయితి తో కూడి పరిపాలన అందిస్తున్న

# ఘనత వైకాపాదే

### -టిడిపి మ్యానిఫెస్టోలో చేసిన పధకాలు ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నవే



సమావేశంలో మాట్లాడుతున్న మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి

**బాపట్ల.మే29,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో నిజాయితితో కూడిన పాలన అందిస్తున్న ఘనత రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని మాజి డిపూ ్యటీ స్పీకర్ ,శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం విలేకరుల సమావేశాని ్న నిర్వహించారు. తొలుత నియోజవకర్గ పార్టీనాయకులు,కార్యకర్తలతో పట్టణంలో ద్విచక్రవాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ ఆయన స్వగృహంనంచి ప్రారంబమై చీల్‌రోడ్డు,పాత బస్టాండ్ ,గడియారస్థబం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది అక్కడి నుంచి భవన్నారాయస్వామి దేవాలయం మీదుగా రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు చేసి అక్కడ ఆయన విమ్రహానాడులో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమరావతిలో నేరుగా రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా పేదలైన 54 వేల మందికి నివేశన స్థలాల పట్టాలను అందిస్తే తట్టుకోలేని చంద్రబాబు వాటిని సమాదులతో పోల్చడం పేదవారి పట్ల ఆయనకు ఉన్న ఉద్ధేశ్యాని ్న తెలియచేస్తుందన్నారు. తెలుగుదేశం పాలనలో పేదలకు నివేశన స్థలాలు ఇవ్వక పోగా రైతులు వద్ద నుంచి 54 వేల ఎకరాలను బలవంతంగా లాకున్న చరిత్ర నీదన్నారు. అమరావతి రాజధానిలో 25 లే అవుట్లలో 54 వేల మందికి నివేసన స్థలాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ మహానాడులో తన మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నవేనన్నారు. ప్రజలు అమాయకులు కాదని వారిని మోసం చేయడం కుదరన్నారు.పేదలను ధనవంతుల్ని చేస్తానని హామీలు ఇవ్వడం ఎంత వరకు సమజసం అన్నారు. గతంలో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉన్నా అ సమయంలో ఆయన ఏవిధమైన నిర్ణయాలు తీసుకున్నారు. అ సమయంలో పేదలకు,మహిళలకు ఏమైనా సహాయం చేయగలిగారా, ,బీసిలకు ఏవిదమైన న్యాయం చేసారన్నారు. వారిని వాడుకుని వదిలేసారన్నారు. అనాడు డ్వాక్రా రుణమాఫి చేస్తానని చెప్పి చేయలేక చెతులేత్తేసిన పెద్ద మనిషి,నేడు మహిళల ముందుకు మహాశక్తి అని పదాన్ని తీసుకువచ్చాడన్నారు. ఎన్నికల ముందన మూడు నెలల ముందు పసుపు కుంకుమ అని మహిళలను మభ్యపెట్టాలని ప్రయత్నించాడని కాని మహిళలు ఎవ్వరూ ఆయన మాటలను నమ్మలేకనే వైసిపికి పట్టం కట్టారన్నారు.

జగన్ వచ్చిన తరువాత మ్యానిపెస్టోకు విలువను పెంచారు. మ్యానిఫెస్టో అంటే ఒక బైబిల్,ఖురాన్,అనే విధంగా ఒక బావనను కలి ్పంచారన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చి నాల్గు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిఎంకు,బాపట్ల నియోజవకర్గ ప్రజల తరుపున ధన్యవాధాలు తెలియజేసారు.

**కరోనా సమయంలో సిఎం జగన్ చేసిన పాలనను దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు.**

ఆయన మానస పుత్రిక ఆయిన సచివాలయ వ్యవస్థల ద్వారా తాను అనుకున్న,తాను స్వయంగా చూసిన పలు వర్గాల ప్రజల సమస్యలను నవరత్నాల పేరుతో అన్నింటికి పరిష్కారాన్ని చూపారన్నారు. ఈ కార్యక్రమంలో మారె ్కట్‌యార్డు కమిటి చైర్మన్ దొంతిబొయిన సీతారామిరెడ్డి,మాజి కౌన్సిలర్ కాగితసుధీర్‌బాబు,మండల పార్టీ అధ్యక్షులు కొకి రాఘవరెడ్డి,వడ్డిముక్కల దేవిడ్,తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన...లో ఎన్టీఆర్ శతజయంతి వేడుక

**గుంటూరు కల్చరల్, మే 29, ప్రభాతవార్త :** రాజకీయాల్లోకి వచ్చేందుకు ధనబలం,సామాజిక హోదా ప్రాతిపదిక కాదని,డబ్బుతో సంబంధం లేకుండా రాజకీయం సాధ్యమేనని నిరూపించిన ఉదాత్త నాయకుడు,ప్రజాపాలకుడు ఎన్టీ రామారావు అని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో పాల్గొన్న వివిధ రంగాల ప్రముఖులు,సంస్థ సభ్యులు నివాళులర్పించారు.వేడుకలను సీనియర్ వైద్యులు డాక్టర్ కె.రవి ప్రారంభిస్తూ ఎన్టీఆర్ మనల్నివీడి 27ఏళ్ళయినా ఆయన కీర్తి పతాకం ఇంకా ఎగురుతూనే ఉందని ఆయన ఘనకీర్తి పసివాడక వెలుగుతూనే ఉండడం విశేషమని అన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి రెండింటినీ ఏకకాలంలో సాధించవచ్చని నిరూపించిన ఎన్టీఆర్ అని ఆయన ఆకలిబాధ తెలిసినవాడు ఆర్థిక కష్టాలు అనుభవించి అర్థం చేసుకున్నవాడు,శ్రమ విలువ,క్రమశిక్షణతో కూడిన జీవితం విలువ ఎన్టీఆర్ కి బాల్యం నుంచి తెలుసన్నారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో తెలుగు పండితులు రాజన్న మాస్టారు,ఉపాధ్యాయ నాయకుడు ఎ.వి. రామారావు,రాడికల్ హ్యూమనిస్టు నాయకుడు చంద్రశేఖర్‌లు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైకాపాదే

### -మైనింగ్,ఇసుక,లిక్కర్,జగనన్న కాలనీల మాఫియా



**బాపట్ల.మే29,ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షులు,మాజి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుని విమర్శించే స్థాయి బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతికి లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేగేశన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముసలోడు మైండ్ సరిగా పనిచేయడం లేదనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిచన నీచ చరిత్ర వైసిపిదన్నారు. మహానాడులో టిడిపి మా ్యనిఫెస్టో చూసి మీకు ఎందుకు వెన్నులో వణుకు మొదలైందన్నారు. రేపు దసరా నాడు విడుదల చేసే మ్యానిఫెస్టో కి మీ పంచలు తడవటం ఖాయమన్నారు. బాపట్ల ప్రజలు నిన్ను నమ్మి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడ ఉన్న సహాజవనరులను దోచుకుని సొంత అస్తులు పెంచుకోవడం తప్ప నియోజకవర్గ ప్రజలకు ఎమైనా చేసావా అని ప్రశ్నించారు.ఇసుక మాఫియా,భూధందాలను ప్రోత ్సహిస్తూ మోనార్కులా వ్యవహరిస్తున్న కోనా రఘుపతి చేష్టలు మీ పార్టీ నాయకులే భయపడి పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. రెండు సార్లు శాసన సభ్యునిగా చేసిన బాపట్ల నియోజకవర్గ ప్రజలకు తాగునీరు,పారిశుధ్యం ముఖ్యంగా దోమలు బెడద లేకుండా చూడటం నీ బాద్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రి రాష్ట్రంలో కరువు కాటకాలు,విపత్తులు వచ్చినా బయటకు రాలేదన్నారు.కనీసం కొబ్బరికాయ కొట్టడం కోసం నడుం వంచలేదన్నారు. మా నాయకుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సేవకై రోజులో సుమారు 18 గంటలు ప్రజా శేయస్సు కోసం కృషి చేస్తున్నాడన్నారు. చంద్రబాబు వయోభారంతో ఏమి మాట్లాడుతున్నారో అని వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదన్నారు. విడల వారిగా మద్యనిషేదం చేస్తానన్న మీ నాయకుడు నాలుగేళ్ల పూర్తవుతున్నా ఇంత వరకు దాని ఊసే లేదన్నారు. అప్పుల కోసం ప్రజలను మద్యానికి బానిసను చేస్తున్నారన్నారు.అటువంటి ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యాన్ని గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.వైసిపి పాలనలో మైనింగ్,లిక్కర్,ఇసుక,జగనన్న కాలనీల మాఫియా తప్పా మరేది లేదన్నారు. ప్రజలు,బిసి,మహిళలకు మంచి చేయడం తప్పా అని అన్నారు. నాలుగేళ్ళ పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసిపిదేనన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల వద్ద అడ్డదిడ్డంగా దోచుకున్న వ్యక్తి కో నా అని అన్నారు. ఇంత అ ప్రదిష్టపాలైన ప్రభుత్వాన్ని ఇప ్పటి వరకు ఎప్పుడూ చూడలేదన్నారు. వైసిపి అరాచకాలను అరికట్టెవిదంగా వెంటాడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జి.శ్రీనివాసరావు,తానికొండ దయాబాబు,ఏపూరి భూపతిరావు,విన్నకోట వీరయ్యానాయుడు,ఇనగంటి గాంధీ,కొల్లూరి వెంకటరావు,మోదుగుల శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషల్ అధ్యక్షులు గాయత్రి నుండి జ్ఞాపికను అందుకుంటున్న ఉమాశంకర్

**భట్టిప్రోలు,మే 29, ప్రభాత వార్త :** మనిషి మేధాశక్తిని పెంపొందించే క్రీడల్లో చదరంగం ప్రధమ స్థాయిలో ఉంటుందని అటువంటి చదరంగంలో చాణుక్యుడి వంటి వాడు మాటూరు ఉమా శంకర్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు తూనుగుంట్ల శ్రీధర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే నెల మొదటి వారంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం తెనాలిలో జరిగిన చదరంగం పోటీల్లో ఉమా శంకర్ ద్వితీయ బహుమతి సాధించారన్నారు. తద్వారా రాష్ట్రస్థాయి పోటీలకు ప్రధమ, ద్వితీయ బహుమతి పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు సిఫారుసు చేయడం జరిగిందని, అక్కడ కూడా ఉమాశంకర్ అద్భుతమైన ప్రదర్శన ఆటతీరుతో ప్రత్యర్థులను కట్టడి చేసి రాష్ట్రస్థాయిలో 6వ బహుమతి గెలుచుకున్నారన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పాలకుర్తి గాయత్రి నుండి జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమా శంకర్‌కు గ్రామంలో వాసవి క్లబ్ మెండర్స్ కురాళ్ళ రవి, బూర్లె సుబ్బారావు, నందిపాటి మనోజ్, మాటూరు మురళి, చెన్నా ఉమామహేశ్వరరావు, మెంటా సాంబశివరావు, బూర్లె విజయ్‌కుమార్, బూర్లె శేఖర్, కొత్త రవితేజ, బూరెల రూపేష్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.



# వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి మంచి పేరుతీసుకురావాలి

**కొల్లివర,మే 29 ప్రభాతవార్త:** వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి..తనకు మంచి పేరుతీసుకురావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లివర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో మున్నంగి,వల్లభాపురం,కొల్లివర,పిడవర్రు గ్రామాల సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు సేవామిత్ర,సేవారత్న, సేవావజ్ర పురస్కారాల ప్రధానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఎంపిడిఓ శ్రీనివాసులు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ కులం..మతం..పార్టీ జెండా చూడకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎక్కడా అవినీతి లేకుండా ప్రజల ఖాతాల్లో నగదు జమ చేయటంతో ప్రభుత్వం పట్ల ప్రతి ఇంటిలో మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.ముఖ్యమంత్రి ప్రతి పేదవాడికి సంక్షేమాన్ని అందించాలన్న సంకల్పంతో సచివాలయం వ్యవస్థను తీసుకు రావటంతో దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు.అనంతరం మున్నంగి,వల్లభాపురం,కొల్లిపర,పిడవర్రు గ్రామాల సచివాలయాల్లో పని చేస్తున్న వలంటీర్లకు ఎమ్మెల్యే శివకుమార్,ఎంపిపి పద్మావతి,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్‌ల చేతుల మీదుగా పురస్కారాలను అందజేసారు.తొలుత అద్దరోడ్డు నుండి కొల్లిపర వరకు ర్యాలీ కొనసాగింది.కార్యక్రమంలో ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,తెనాలి మార్కెటింగ్ చైర్మన్ అవుతు సీత,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,జొన్నల శివారెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,అవుతు శేఖర్‌రెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,పిల్లి గంగాధరరావు,మండ్రు రాజు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

### ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్

**తెనాలి,మే 29, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల వివిధ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎపి వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర న్యాయకత్వం పిలుపు మేరకు సోమవారం తెనాలిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కనపర్తి రత్నాకర్ న్యాయకత్వంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కోర్కెల దినోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ లోని పలువురు విలేఖర్లు పాల్గొని తమ డిమాండ్స్‌ను ఎకరువుపెట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ వాణికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సంఘ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. తెనాలిలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చొరవ తీసుకోవాలని జర్నలిస్టుల చిరకాల స్వప్నం ప్రెస్‌క్లబ్ కార్యచరణ సహకారమయ్యేలా సహకరించాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు ఎం.రవికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కార్మిక భీమా, హెల్త్ కార్డులు అందించాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ నిర్మాణం చేపట్టాలన్నారు. మీడియా ఐ పవర్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ కమిటీలో ఫెడరేషన్‌కు స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి కోటేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్‌సాగర్, కార్యదర్శి పుట్ల పున్నయ్య, నాయకులు జి.ప్రభాకరరావు, ఎస్.ఎస్.జహీర్, ప్రేమ్‌కుమార్, సాంబశివరావు, సుబ్బారావు, ఎం.శ్రీకాంత్, సభ్యులు రవికిరణ్, మల్లవరపు ప్రసాద్, ఉన్నం భూషణం, వెంకటేశ్వరరావు, బి.చంద్రమోహన్, భాస్కర్ పాల్గొన్నారు.



# జగనన్న కాలనీ లే ఔట్లు త్వరితగతిన గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే శివకుమార్

**తెనాలి,మే 29, ప్రభాత వార్త :** జగనన్న కాలనీల్లో ఏర్పరచిన లే ఔట్లలో గృహనిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధికారలుకు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఎమ్మెల్యే శివకుమార్ జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాల పనితీరుపై అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. వాస్తవ పరిస్థితులను కాంట్రాక్టర్లు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ పేదవాడికి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వడం అనేది జగనన్న కాలనీలో కార్యచరణలో ప్రతిష్టాత్మకమని అధికారులు కాంట్రాక్టు సమన్వయంతో త్వరితగతిన గృహనిర్మాణాలు పూర్తి చేసేందుకు తగు కార్యచరణతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, హౌసింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# హిందూ సామ్రాజ్యవాద దినోత్సవ బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**తెనాలి,మే 29, ప్రభాత వార్త :** తెనాలి ప్రాంతంలో చత్రపతి శివాజీ స్మారక సమితి ఆధ్వర్యంలో ఎంతో కాలంగా హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని జూన్ 2న నిర్వహించ తలపెట్టిన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక ప్రకాశం రోడ్డులోని ఎస్ఎన్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో చత్రపతి శివాజీ స్మారక సమితి బైక్ ర్యాలీ కోసం రూపొందించిన గోడపత్రికలను ఎమ్మెల్యే శివకుమార్ లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ స్మారక సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు మైలా హరికృష్ణ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆశయాలను ప్రతి హిందువు కొనసాగించడం ద్వారా సమాజంలో శాంతి, సౌభాగ్యాలు పరిడవిల్లుతాయని హిందూ సామ్రాజ్య దినోత్సవ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ స్మారక సమితి నాయకులు మంచాల రత్నరాజు, దుర్గారావు, లక్ష్మీనారాయణ, రామిశెట్టి గోపి, మణికంఠ, తరుణ్‌గోపి, బసవయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంగలకుదురులో 4వ రోజు కొనసాగిన గడప గడపకు కార్యక్రమం

**తెనాలి,మే 29, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అంగలకుదురు గ్రామం ఉత్తర పల్లె నుండి 4వరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ఆయన ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపిటిసి 1 ముప్పవరపు సంధ్యారాణి, ఎంపిటిసి 2 పేరం అరుణ, పలువురు వైసిపి నాయకులు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు వెంట రాగా ప్రతి గడపకు వెళ్ళి గడచిన మూడున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం ద్వారా లభించిన సంక్షేమ పథకాలు ఆ కుటుంబాల్లో చోటు చేసుకున్న ఆర్థిక ప్రగతి అంశాలను ఎమ్మెల్యే శివకుమార్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతి కుటుంబానికి ఏదో విధంగా ఎంతో కొంత సంక్షేమం చేరువ చేసే విధంగా సంక్షేమ కార్యక్రమాలు రూపొందించారని ఆ దిశగా వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపుదల చేశారని, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ భరోసా, అమ్మఒడి, చేదోడు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయంబర్స్‌మెంట్, సున్నా వడ్డీ రుణాలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, రైతు భరోసా, ఆరోగ్యశ్రీ అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమం చేరువ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డే నని కార్యక్రమానుద్దేశించి ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి వివరించారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రత్తిపాటి జన్మదిన వేడుకలు

**ప్రత్తిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు**

**చిలకలూరిపేట, మే29, ప్రభాతవార్త:** రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు సోమవారం ప్రత్తిపాటి నివాసంలో పెద్ద ఎత్తున వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటికి సోమవారం ఉదయం ఫోనులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.







ప్రత్తిపాటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని మూడు మండలాలు, పట్టణానికి చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు వేలాదిగా పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటికి సర్వమత ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు వేదపండితులు, క్రైస్తవ పెద్దలు, ముస్లిం పెద్దలు అందించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డాక్టర్ ప్రత్తిపాటి ప్రపుల్లాదేవి, కాకతీయ సేవాసమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దండా గోపి, శ్రీశైలం కాకతీయ కమ్మసత్రం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ పరిధిలోని వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, తదితరులు ప్రత్తిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జిసి యూత్ మరియు కరిముల్లా ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేశారు. అదేవిధంగా టిఎన్‌టియుసి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు ఎర్పాటుచేసిన 64కేజిల భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేశారు. ఐటిడిపి, గట్టినేని యువత, తెలుగుమహిళ విభాగం, 17వ వార్డు టిడిపి ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన భారీ కేక్‌లను కూడా ప్రత్తిపాటి కట్‌చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందించారు. మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఎస్‌ఎస్‌సుభాని ఆధ్వర్యంలో రెండు వేలమందికి స్వీట్లుపంపిణీ చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలియచేయడానికి వచ్చిన పార్టీ కార్యకర్తలు ఎనిమిది వేలమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సలిసం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తన పుట్టినరోజును ఇంత ఘనంగా, వైభవంగా నిర్వహించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. మహనాడులో భవిష్యత్తుకు బాబు భరోసా పేరుతో విడుదల చేసిన పాక్షిక మేనిఫెస్టోను చూపి వైసిపి నేతలకు రాత్రినుంచి నిద్ర పట్టటంలేదని తెలిపారు. యువత, మహిళ, రైతుల అభ్యున్నతే ప్రధాన ఎజెండాగా మహనాడులో బాబు పలు పధకాలను ప్రకటించడం జరిగిందన్నారు. 18నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ1500, తల్లికి వందనం పేరిట సంవత్సరానికి రూ15వేలు, నిరుద్యోగ యువతకు నెలకు రూ3వేలు, రైతులకు సంవత్సరానికి రూ20వేలు, ఆర్టీసి బస్సులలో ప్రయాణం చేసే మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత ప్రయాణం , సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందివ్వడం వంటి వినూత్న పధకాలను మహనాడులో చంద్రబాబు చెప్పటం జరిగిందన్నారు. రానున్న 5నెలల కాలంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ మేనిఫెస్టోను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ప్రత్తిపాటి కోరారు. గ్రామగ్రామాన ప్రతి ఇంటికి నేనుకూడా నీతోపాటు ఈ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ప్రతి ఇంటికి వస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాలలో పార్టీ రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, వార్డు, గ్రామ, అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో గడియారస్దంభం వద్ద మైబైల్ అన్న క్యాంటిన్ ప్రారంభం

**చిలకలూరిపేట, మే29, ప్రభాతవార్త:** పట్టణంలో నిరుపేదల కడుపునింపే ఉద్దేశ్యంతో ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మైబైల్ అన్న క్యాంటిన్‌ను ఎర్పాటు చేయడం జరిగింది. ప్రత్తిపాటి పుట్టినరోజు పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గడియారస్దంభం సెంటర్ వద్ద ఈ మైబైల్ అన్న క్యా ంటిన్‌ను మాజీ మంత్రి ప్రత్తిపాటి ప్రారంభించారు.



ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రోజుకు 300మందికి ఈ మైబైల్ క్యాంటిన్ ద్వారా భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతంలో పట్టణంలో మూడు ప్రాంతాలలో అన్న క్యాంటిన్‌ను ప్రారంభించి పేదలకు రూ5కే భోజనం అందించడం జరిగిందని ప్రత్తిపాటి తెలిపారు. ఈ దుర్మార్గపు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్యాయంగా అన్నా క్యాంటిన్లను రద్దుచేసి పేదల కడుపు కొట్టారని తెలిపారు. మరలా టిడిపి అధికారంలోకి వచ్చే వరకు ఈ మైబైల్ క్యాంటిన్ల ద్వారా ప్రజలకు రెండు రూపాయిలకే భోజనం అందిస్తామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఎవరైనా పాల్గొనదలుచుకుంటే ప్రత్తిపాటి చారిటబుల్ ట్రస్ట్‌వారి ఒక రోజుకు భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇస్తే విరాళం ఇచ్చిన వారి పేరున ఒక్కరోజు భోజన సదుపాయం పేదలకు కల్పించడం జరుగుతుందన్నారు. పేద వారి ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్లను శిధిలం చేసిన పాపం ఈ వైసిపి ప్రభుత్వానిక తప్పక తగులుతుందని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల, నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరా ఫౌండేషన్ అధినేత మస్తాన్ జన్మదిన వేడుకలు

**చిలకలూరిపేట, మే29, ప్రభాతవార్త:** ప్రముఖ సెఫాలజిస్ట్, ఆరా ఫౌండేషన్ అధినేత ఆరా మస్తాన్ జన్మదినం సందర్భంగా మద్దిరాలలో ఎర్పాటుచేసిన వేడుకలలో శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అదే విధంగా సొసైటి మాజీ అధ్యక్షులు, వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, చాపలమడుగు రవి, సుభాని, షేక్ మస్తాన్, మహబుల్లా తదితరులు పాల్గొని మస్తాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.



## జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను కించపరుస్తూ వేసిన ప్లెక్సీలను వెంటనే తొలగించాలి

**చిలకలూరిపేట, మే29, ప్రభాతవార్త:**

పట్టణంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, జనసైనికులను కించపరిచే విధంగా వైసిపి నాయకులు ఎర్పాటుచేసిన ప్లెక్సీలను వెంటనే తొలగించాలని కోరుతూ పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ నాయకత్వంలో పార్టీ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్, పట్టణ సిఐలకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో ఇదేవిధంగా అనభ్యకరమైనటువంటి కార్టూన్స్‌తో పవన్‌కళ్యాణ్‌ను చులకన చేస్తూ ప్లెక్సీలను వైసిపి వారు వేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఈ ప్లెక్సీలను మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని తీయించకపోతే తాముకూడా ముఖ్యమంత్రి జగన్‌మీద కార్టూన్స్‌వేసి అన్ని ప్రధాన సెంటర్లలో ఎర్పాటుచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, మూడు మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి : డిఎస్పీ మహేష్

**నరసరావుపేట, మే 29 ప్రభాతవార్త :** ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలని డిఎస్పీ కె.వి.మహేష్ అన్నారు. పట్టణంలోని మల్లమ్మసెంటర్‌తో పాటు మార్కెట్ సెంటర్, శివునిబొమ్మ సెంటర్, ఆర్‌యుబి, కోట సెంటర్‌లలో డిఎస్పీ పర్యటించారు. సి.ఐ.లు అశోక్‌కుమార్, వీరేంద్ర, భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ.లు ఈ కార్యక్రమంలో వారి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ కె.వి.మహేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పలు ప్రాంతాలలో సిగ్నల్స్ ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా శివునిబొమ్మ వద్ద నుండి కోట సెంటర్‌కు టూ వీలర్స్, ఆటోలు వెళ్ళేందుకు వన్ వే చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ సెంటర్‌లోనూ వ్యాపారులకు మార్కింగ్ ఇచ్చామని దానిని దాటివస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మోర్ సెంటర్‌లో ఇష్టానుసారంగా టూ వీలర్స్ పార్కింగ్ చేస్తే కేసులు నమోదవుతాయన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి సహకరించాలని డిఎస్పీ కె.వి.మహేష్ కోరారు.



## మహానాడు విజయవంతం టిడిపి మేనిఫెస్టోపై ప్రజలు హర్షం

**నకరికల్లు, మే 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం మహానాడు పూర్తిస్థాయిలో విజయవంతమైందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు అద్భుతంగా సూపర్ హిట్ కావడం సంతోషమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేస్తూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజల నుండి హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్ర భవిష్యత్తును కాపాడే నాయకుడు చంద్రబాబునాయుడు ఒక్కడేనని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు, ప్రతి నెల రూ.3 వేలు నిరుద్యోగ భృతి, 18 ఏళ్ళు నిండిన మహిళలకు ఎకౌంట్‌లో ప్రతి నెల రూ.1500లు జమ, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు, కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలియజేశారు.



## కలెక్టర్ కార్యాలయం ఎదుట పెట్రోల్ సీసాతో హంగామా

**నరసరావుపేట టౌన్, మే 29 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఓ వ్యక్తి పెట్రోల్ సీసాతో హంగామా చేశాడు. తనను చంపేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపించారు. పెట్రోల్‌తో హంగామా చేయడంతో పోలీసులు అతనిని అదుపులోకి స్టేషన్‌కు తరలించారు. గతంలోనూ ఇదే వ్యక్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట హంగామా చేశాడు.



## డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలి : ఎమ్మార్పీయస్

**నకరికల్లు, మే 29 ప్రభాతవార్త :**

డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆగిపోయిన పెన్షన్లు ఇప్పించాలన్నారు. పించన్‌కార్డులు లేవనే సాకుతో సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 490 పింఛన్లను తహశీల్దార్ ఇచ్చిన సర్టిఫికెట్ ద్వారా ఇవ్వాలని కోరారు. అదే విధంగా కండ్లకుంట గ్రామానికి చెందిన సామేలుకు నకరికల్లు తహశీల్దార్ ఇచ్చిన చర్మకారుల సర్టిఫికెట్‌ను సచివాలయ సిబ్బంది అంగీకరించకపోవడంపై ఫిర్యాదు చేశారు.

## టిడిపి లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు

**నరసరావుపేట, మే 29 ప్రభాతవార్త :** టిడ్కో గృహాల లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆరోపించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సమస్యలపై ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోర్టులో అవకతవకలపై కేసు వేశామన్నారు. దీంతో గృహాలను లబ్దిదారులకు ఇవ్వవద్దని కోర్టు స్టే ఇచ్చిందన్నారు. అయితే స్టేను లెక్క చేయకుండా టిడ్కో ఇళ్ళను పంపిణీ చేశారని ఆయన విమర్శించారు. రాజమండ్రిలో జరిగిన మహానాడుకు మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గరలో ఉందన్నారు. అన్నివర్గాల ప్రజలు చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోపై సంతోషంగా ఉన్నారని, 18-59 సంవత్సరాల మహిళలకు ప్రతి నెల రూ.1500లు బ్యాంక్ ఖాతాలో వేస్తామన్నారు. చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామన్నారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3వేలు ఖాతాలలో వేస్తామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్ ప్రయాణం ఉచితమన్నారు. అదే విధంగా అవినీతి ప్రభుత్వాన్ని ఓడించి సంక్షేమ సారధి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ స్థలాలపై పారిశ్రామికవేత్తలకు అవగాహన

**నరసరావుపేట టౌన్, మే 29 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ గ్యారేజీలో ఖాళీగా ఉన్న స్థలాలపై అవగాహన కార్యక్రమాన్ని ఈ నెల 30వతేదీ ఉదయం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు తెలియజేశారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ గ్యారేజీలో ఖాళీగా ఉన్న స్థలం అద్దె ప్రాతిపదికపై ఇవ్వడం జరుగుతుందన్నారు. 110 ఇన్‌టూ 80 చదరపు గజాల స్థలంపై 15 సంవత్సరాల పాటు అద్దెకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీనివాసరావు కోరారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీదారులకు అన్నదానం

**నరసరావుపేట, మే 29 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీదారులకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. వివరాలను కన్వీనర్ బత్తుల మురళి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం అర్జీదారులకు అన్నదానం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలను తెలిపేందుకు కలెక్టర్ కార్యాలయానికి వచ్చేవారికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి వారం అంతరాయం లేకుండా ఈ సేవా కార్యక్రమం జరుగుతుందని ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి తెలియజేశారు.

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ...**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బత్తుల మురళి, దేసు రజనీకుమార్, కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కె.కోటేశ్వరరావు, గాదంశెట్టి రాంబాబు, గౌరవాధ్యక్షులు విఎస్‌పి సాంబశివరావు, రామ్మోహన్‌రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 29వతేదీ నుండి జూన్ 3వతేదీ వరకు కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## మహిళాభివృద్ధి, సాధికారిత ఒక్క చంద్రబాబుతోనే సాధ్యం

**వినుకొండ, మే29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సాధికారత ఒక్క నారా చంద్రబాబునాయుడుతో సాధ్యమవుతుందని తెదేపా జిల్లా తెలుగు మహిళ నాయకులు ముప్పూరి చౌడమ్మ, మన్నెం ఆదిలక్ష్మి అన్నారు. మహానాడు వేదిక చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో మహిళల ఉన్నతి, ప్రగతి బంగారు బాట వేసేలా ఉందని హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తెదేపా కార్యాలయంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పట్టణ తెదేపా అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మాట్లాడుతూ తెదేపా మహిళా శక్తి పేరిట ప్రకటించిన పథకాలు మహిళాలోకాని న్న వెన్నుదన్నుగా నిలుస్తాయని అన్నారు. మహిళలు, యువత, రాష్ట్ర ప్రజల సమగ్రాభివృద్ధి తెదేపా మేనిఫెస్టో దోహదపడుతుందని ప్రజలందరూ ఆనందంగా ఆమోదిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బి. లక్ష్మి, ఈశ్వరమ్మ, వి లక్ష్మి, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ మీట్ నందు వినుకొండ వాసవిక్లబ్ యూత్ జట్టుకు బహుమతులు

**వినుకొండ, మే29, ప్రభాతవార్త:**

వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలో నిర్వహించిన 2023 స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నందు వినుకొండ పట్టణానికి చెందిన వాసవిక్లబ్ యూత్ సభ్యులు ఖజ్జాయం శ్రీహరి, ఇమ్మడిశెట్టి ఆంజనేయులు జట్టు షటల్ విభాగంలో సత్తా చాటి రన్నర్‌గా నిలిచారు. క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు గాయత్రి చేతుల మీదుగా రూ. 10 వేలు నగదు, వాసవి మెడల్, సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ వి 204ఏ గవర్నర్ ఖజ్జాయం విజయలక్ష్మి క్రీడాకారులను ప్రత్యేక అభినందించారు. స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతంగా నిర్వహించిన క్లబ్స్ సభ్యులు, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. క్లబ్స్ సభ్యులు మున్ముందు క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఆకాంక్షించారు.



## వివాహిత ఆత్మహత్య

**మాచర్ల క్రైం, మే 29 ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల మండలం చింతలతండాలో శనివారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన కేతావత్ సురేష్, నాగమణి (26) భార్యాభర్తలు. వీరు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సురేష్ కొంతకాలం క్రితం ఫైనాన్స్‌లో ట్రాక్టర్‌ను కొనుగోలు చేశాడు. నెలవారీ కిస్తీలు కట్టలేకపోవడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. కుటుంబసభ్యులు గమనించి మాచర్ల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందింది. మృతదేహాన్ని పోసుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.



## కృష్ణా జలాశయంలో ఇంటర్ విద్యార్థి మృతి

**మాచర్ల క్రైం, మే 29 ప్రభాతవార్త:** తోటి విద్యార్థులతో కలిసి ఈతకు వెళ్లిన ఇంటర్ విద్యార్థి కృష్ణా జలాశయంలో మునిగి తిరిగిరాని లోకాలకు చేరిన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్‌లో జరిగింది. విజయపురిసౌత్‌లోని ఏపీఆర్‌జేసీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థి రాఘవరెడ్డి (17) ఆదివారం తోటి విద్యార్థులు 15 మందితో కలిసి ఈత కొట్టేందుకు కృష్ణవేణి ఘాట్ వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తూ కాలు జారి నీటిలో మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న విజయపురిసౌత్ పోలీసులు అక్కడకు చేరుకొని మత్స్యకారుల సాయంతో రాఘవరెడ్డి మృతదేహాన్ని జలాశయం నుంచి వెలుపలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## లింగాపురంలో ఘర్షణ

**12 మందిపై కేసు నమోదు**

**మాచర్ల క్రైం, మే 29 ప్రభాతవార్త:** మాచర్ల మండలం లింగాపురంలో రెండు సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 12 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామంలోని బీసీ, ఎస్సీ సామాజిక వర్గాల మధ్య గత శనివారం ఘర్షణ జరగగా, ఇరు వర్గాలు మాచర్ల పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చుకున్నారు. కాగా ఆదివారం రాత్రి మరలా ఈ రెండు వర్గాలు బాహాబాహీకి దిగాయి. రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో చెన్నుబోయిన కృష్ణ తలకు తీవ్ర గాయాలు కావడంతో మాచర్ల పట్టణ ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరుకు రిఫర్ చేశారు. ఇరు వర్గాలకు చెందిన నాగభూషణం, నరసింహారావుల పరస్పర ఫిర్యాదుల మేరకు 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ప్లెక్సీలు తొలగించాలని జనసేన నేతల వినతి

**మాచర్ల, మే 29 ప్రభాతవార్త:** తమ అధినేత పవన్‌కల్యాణ్‌ను కించపరుస్తు వైసీపీ నేతలు పట్టణంలోని బస్టాండ్ సెంటర్, రాయవరం జంక్షన్, పార్కు సెంటర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగించాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులిహరి కోరారు. సోమవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం, పురపాలక సంఘం కార్యాలయాల్లో వినతిపత్రాలు అందించారు. పులి హరి మాట్లాడుతూ అభ్యంతరకరంగా ఉన్న ప్లెక్సీలను వెంటనే తొలగించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు అన్యాయమన్నారు. ఆయన వెంట జనసేన పార్టీ నేతలు ఉన్నారు.



## చంద్రబాబు మేనిఫేస్టోపై మహిళలు హర్షం

**మాచర్ల, మే 29 ప్రభాతవార్త:** మహానాడులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫేస్టోపై టీడీపీ మహిళా నేతలు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. చంద్రబాబునాయుడు మేనిఫేస్టోలో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేశారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మహిళలు చంద్రబాబునాయుడుకు అండగా ఉంటారన్నారు. టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం మేనిఫేస్టోలో మహిళలకు ఇచ్చిన హామీలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో బండారు కృష్ణవేణి, కండే పార్వతి, వీర్ల పాపమ్మ, రమణ, గౌరీ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాలకు వాలంటీర్లు గైర్హాజరైతే సహించం

**కారంపూడి, మే 29 ప్రభాతవార్త:**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా ఉన్న వాలంటీర్లు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గైర్హాజరైతే సహించేది లేదని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకుంటున్నా వాలంటీర్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన వాలంటీర్లు నిర్లక్ష్య దోరణిగా ఉన్నారని, ఇక నుంచి ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కాకుంటే తక్షణమే తొలగిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కుమారుడిని హత్య చేసిన ఘటనలో నిందితుని అరెస్ట్

**నకరికల్లు, మే 29 ప్రభాతవార్త :** కుమారుడిని హత్య చేసిన ఘటనలో నిందితుడైన తండ్రి బత్తుల వీరయ్యను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసినట్లు సి.ఐ. సి.హెచ్.కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సి.ఐ.కోటేశ్వరరావు, ఎస్.ఐ.సురేష్‌తో కలిసి వివరాలను తెలియజేశారు. ఈ నెల 25వతేదీన మండలంలోని



గుండ్లపల్లి గ్రామానికి చెందిన బత్తుల వీరయ్య తన కుమారుడు బత్తుల అశోక్ (26) ను కొడవలితో తలనరికి హత్య చేశాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నందున పలుకోణాల్లో దర్యాప్తు చేసి సోమవారం నకరికల్లులో ఉన్నట్లు సమాచారం అందడంతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**నరసరావుపేట, మే 29 ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక, ఆస్థి సమస్యలకు సంబంధించి 53 ఫిర్యాదులు అందాయి. తన భర్త చనిపోగా ఆయన ఎకౌంట్‌లో ఉన్న రూ.7.50 లక్షలను వరుసకు బాబాయి, మర్ది అయ్యే వ్యక్తులు తీసుకొని ఇవ్వడం లేదని మాచవరం మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. కుమారుడు, కుమార్తె రూ.25 లక్షలు ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్నారని ఇక్కుర్తి గ్రామానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. అదే



విధంగా ఆస్థి తగాదాలకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు అదనపు ఎస్పీలు చంద్రశేఖర్, డి.రామచంద్రరాజు, డిఎస్పీలు కె.వి.మహేష్, రవిచంద్ర, ఆదినారాయణ, రాజు, చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ సమస్యలను తెలియజేసేందుకు వచ్చిన ప్రజలకు సత్యకిషోర్ తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఆర్గనైజర్ ప్రవల్లిక సత్యం, ఊరా భాస్కరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోపిరెడ్డి సుబ్బాయమ్మకు నివాళి

**రొంపిచర్ల, మే 29 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి గోపిరెడ్డి సుబ్బాయమ్మకు వైకాపా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక స్టేషన్‌రోడ్డులో గోపిరెడ్డి యువసేన అధ్యక్షులు పంగులూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం జరిగింది. పాదాచారులకు మజ్జిగ ప్యాకెట్లను ఈ సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ తమ కుమారులను వైద్యునిగా, రాజకీయ నాయకునిగా, ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన సుబ్బాయమ్మ సమాజంలో మహిళలకు, అమ్మలకు ఆదర్శమని తెలిపారు. ఆమె వర్థంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమని ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌తో పాటు మల్లెల అశోక్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసగించేందుకు టిడిపి మేనిఫెస్టో డ్రామా

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట, మే 29 ప్రభాతవార్త :** ప్రజలను మోసగించేందుకు టిడిపి మేనిఫెస్టో డ్రామాలు ఆడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలోని కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం ఆసరా పేరుతో మహిళలకు ఇస్తున్న ఏడాదికి రూ.18,750ల పథకాన్ని ప్రతి నెల రూ.1500లు ఇస్తానని కాపీ కొట్టి సొంత మేనిఫెస్టో అని ఫోజులిస్తున్నారని ఎద్దేవ చేశారు. 40 ఏళ్ళ అనుభవం అంటూ చెప్పే బాబు ఆ పార్టీవి, ఈ పార్టీ పథకాలను కాపీ కొట్టి మోసగించే ప్రయత్నమే చేస్తున్నారన్నారు. బాబు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రైతు భరోసా కాపీ కొట్టి ఏడాదికి రూ.20 వేలు ఇస్తానని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను



మోసం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. గతంలో 640 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయని బాబు ఇప్పుడు అది చేస్తాం ఇది చేస్తామంటూ అమలుకాని హామీలను ఇస్తున్నారన్నారు. చివరి రెండు మూడు నెలల్లో నిరుద్యోగ భృతి, పసుపు కుంకుమ, అన్న క్యాంటీన్లు పెట్టి టిడిపి మేనిఫెస్టోను తమంతట తామే ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా భావించి 98 శాతం హామీలను అమలు చేసిన ఘనత సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఖచ్చితంగా వైఎస్సార్‌సీపీని గెలిపించుకొని సంక్షేమ పథకాలను ప్రజలు తిరిగి పొందాలని, పేదల పక్షాన నిలిచే పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నరమాలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం

**కారంపూడి, మే 29 ప్రభాతవార్త:** మండలంలోని మిర్యాల 33బై11కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో నరమాలపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న మిర్యాల, లక్ష్మీపురం గ్రామాల్లోని వ్యవసాయ బోర్లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్ కోటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్య

**విజయపురిసౌత్, మే 29 ప్రభాతవార్త :** కుటుంబ కలహాల నేపథ్యంలో మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతలతండా గ్రామానికి చెందిన కేతావత్ సురేష్ గత కొంతకాలం క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం ఫైనాన్స్ కంపెనీలో ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. ట్రాక్టర్కు నెల నెల ఫైనాన్స్ కట్టలేక అప్పులయ్యాయని, దీంతో తరచూ ఇంట్లో భార్య భర్తలకు గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సురేష్ భార్య నాగమణి పురుగుమందు త్రాగింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు మాచర్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి నాగమణిని తరలించగా అప్పటికే మృతిచెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలికి ఎనిమిది సంవత్సరాల కుమారుడు, నాలుగు సంవత్సరాల కుమార్తె ఉన్నారు. నాగమణి మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. విజయపురిసౌత్ ఎస్.ఐ. పి.అనీల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ వాలంటీర్ల సేవలు అమోఘం

**వట్టిచెరుకూరు, మే 29, ప్రభాతవార్త :** గ్రామ,వార్డు వాలంటీర్ల సేవల అమోఘం,అద్భుతం అంటూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అభివర్ణించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన వాలంటీర్లకు వందనం-2023కార్యక్రమం సోమవారం ఎంపిపి చిలకా రాజ్యం అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే హాజరై మాటా ్లడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నెలకొల్పిన గ్రామ వాలంటీర్,సచివాలయ వ్యవస్థ ద్వారా లంచాలకు తావు లేకుండా అర్హులందరికీ



పారదర్శకంగా సంక్షేమ పథకాలు,ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు.అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగనన్న ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.దళారుల ప్రమేయం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందడానికి కారణం వాలంటీర్లేనని వివరించారు.ప్రతినెల ఒకటో తేది వేకువజామున ఇంటివద్ద పించన్లు అందుతున్నాయి.అంటే అది వాలంటీర్ల చిత్తశుద్ధి కారణమన్నారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా మేమున్నాం అంటూ ముందుకు వచ్చి ధైర్యం ఇచ్చేది వాలంటీర్లే అన్నారు.ఎంపిపి రాజ్యం,ఎంపిడిఓ దీప్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారుల ఇంటికి చేరవేయడంతో పాటు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య అనుసంధాన కార్యకర్తలుగా వ్యవహరిస్తున్న వాలంటీర్ల సేవలు వెలకట్టలేవని కొనియాడారు.కేవలం తాత్కాలిక వేతనం తీసుకొని ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వాలంటీర్లు అందిస్తున్న సేవలను అటు ప్రజలు,ఇటు ప్రభుత్వం ఎప్పుడు మర్చిపోదన్నారు.మండల పరిధిలో 5గురు వాలంటీర్లు జే.శివరామకృష్ణ (వట్టిచెరుకూరు), వి.వెన్నెల (అనంతవరప్పాడు), టి.అరుణకుమారి (కొర్నేపాడు), ఎం.సతీష్(కూర్నూతల) వై.శ్రీలత (యామర్రు) లకు సేవా రత్నాలు,197మంది వాలంటీర్లకు సేవామిత్ర అవార్డులను అందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మన్నవ వీరనారాయణ,డిప్యూటీ ఎంపిపి శ్రీనివాసరెడ్డి,సేవాదళ్ నాయకులు నాదెండ్ల రామచంద్రయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటీసీలు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,జెడ్పిటీసీలు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో అక్రమ ప్రతిపాదనలను ఉపసంహరించాలి

**సత్తెనపల్లి, మే 29 ప్రభాతవార్త :** పురపాలక సంఘంలో అక్రమ ప్రతిపాదనలను ఉపసంహరించాలని, మంత్రి అంబటి రాంబాబు తక్షణమే దీనిపై స్పందించాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడాలని జనసేన నాయకులు



కె.వెంకట సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టి అత్యవసర సమావేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నాలుగు ఎకరాలను రూ.8.88 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ చల్లంచర్ల సాంబశివరావు బినామి సురేష్ ద్వారా 2 ఎకరాలు కొనిపించి ఈ ప్రతిపాదన చేశారని తెలిపారు. దీనిలో అవినీతి ఉందని ఉపసంహరించుకోవాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# కృష్ణానదిలో వ్యర్థాలు ...అంటువ్యాధుల భయం

**అమరావతి, మే 29 ప్రభాతవార్త :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో అత్యధికంగా చెత్తాచెదారాలు, వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో అమరలింగేశ్వర స్వామి ఘాట్‌ల వద్ద, సాయిబాబా గుడి వద్ద, ధరణికోట, ధ్యానబుద్ధ ఘాట్ ప్రాంతంలో వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయి. గ్రామంలో సైతం వ్యర్థాలను తీసుకెళ్ళి కాలువలో



వేస్తుండటంతో పరిస్థితి దారుణంగా ఉంది. పంచాయితీ సిబ్బంది కొంత వ్యర్థాలను కాల్చడం, మరికొన్నింటిని కాలువలో పడ వేస్తున్నారు. వరాహాలు స్వైర విహారం చేస్తున్నాయి. దైవ దర్శనానికి వచ్చేవారు, విహారయాత్రలకు వచ్చేవారు ఇక్కడ ఉన్న పరిస్థితితో భయాందోళనకు గురవుతున్నారు.

# లూధరన్ చర్చి పనుల పరిశీలన

**క్రోసూరు, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న లూధరన్ చర్చి పనులను సోమవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. చర్చి క్రైస్తవులకు ప్రార్థనలు చేసుకునేందుకు ఎంతో అణువుగా ఉంటుందన్నారు.



# ఏపీజిఈఏ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షా శిబిరం

**సత్తెనపల్లి, మే 29 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సత్తెనపల్లి తాలూకా యూనిట్ ఏపీజిఈఏ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రిలే నిరాహారదీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఏపీజీఈఏ అధ్యక్షులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్‌లు ప్రభుత్వ ఉద్యోగుల



డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు పరిచి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ప్రతి నెల 1వతేదీన జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలని, 12వ వేతన సవరణ గావించాలని, 11వ పిఆర్‌సి అమల్లో ఒప్పందాల్లో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను, డిఏ ఎరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకు జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ పథకాలకు భద్రత కల్పించాలని, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్‌మెంట్ రోజునే అన్ని ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పీటర్ డమియన్, సి.హెచ్.బసవకుమారి, బి.సంపత్‌కుమార్, ఎం.ఫ్లోరెన్స్, బి.రోశయ్య, బివిఎస్ ప్రసాద్, డి.నాగేశ్వరనాయక్, సి.హెచ్.కృష్ణప్రసాద్, ఎన్.కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో పుస్తక పఠనం, క్రీడల పోటీలు

**పెదకూరపాడు, మే 29 ప్రభాతవార్త :** పెదకూరపాడులో విద్యార్థులలో మేధాశక్తి పెరగాలంటే క్రీడలు, పుస్తక పఠనం ద్వారానే సాధ్యమని గ్రంథాలయ అధికారి వాణి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ పిల్లలను ఫోన్‌లకు దూరంగా ఉంచి పుస్తక పఠనం అలవాటు



చేయాలన్నారు. పిల్లల చేత పుస్తక పఠనం, క్యారం బోర్డు, కథలు చూచి చదివించడం, పిల్లలతో సొంతంగా కథలు చెప్పించడం జరుగుతుందన్నారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు రావటం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నారులకు కూడా అలవాటు చేయడం ద్వారా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించవచ్చున్నారు.

# బాలల సంరక్షణ కొరకు గ్రామస్థాయి కమిటీలు

**పెదకూరపాడు, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపాడు, కంభంపాడు గ్రామాలలో గుషపారా బాలల సంరక్షణ కొరకు కమిటీలను ఏర్పాటు చేశారు. బాలల కోసం పని చేస్తున్న వివిధశాఖలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. సచివాలయ సెక్రటరీలతో



పాటు గూషపా సిస్టర్ అందరూ బాలల కోసం కలిసికట్టుగా పని చేయాలని కోరారు. బాల స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సమీర్‌కుమార్, కృష్ణపాటు, పవన్‌కుమార్, బాబూరావు, కవిత, రేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నీలంపాటి లక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**క్రోసూరు, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని పీసపాడు గ్రామంలో కొలువైయున్న శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి 39వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు అమ్మవారి దీవెనలు అందించారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలు సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ట్రాక్టర్ బోల్తా... నలుగురికి తీవ్ర గాయాలు

**వట్టిచెరుకూరు, మే 29, ప్రభాతవార్త :** కూలీలతో ఇంటికి తిరిగి వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో దానిలోని నలుగురు కూలీలకు తీవ్ర గాయాల పాలైన సంఘటన వట్టిచెరుకూరు మండలంలోని అనంతవరప్పాడు గ్రామ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు...మండలంలోని కోవెలమూడి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మిర్చి కోత నిమిత్తం అనంతవరప్పాడు గ్రామానికి గత నాలుగు రోజుల నుండి ట్రాక్టర్‌పై వెళుతున్నారు.రోజు మాదిరిగానే ట్రాక్టర్‌పై మిర్చి కోతకు వెళ్ళి ఇంటికి తిరిగి పని ముగించుకొని వస్తుండగా అనంతవరప్పాడు గ్రామ పరిధిలోని గుండవరం రోడ్లో ట్రాక్టర్ అదుపుతపి ్ప బోల్తా కొట్టి ందన్నారు.ట్రాక్టర్‌లో సుమారు 20నుంచి 25మంది కూలీలున్నారని సమాచారం.వీరిలో కోవెలమూడి గ్రామానికి చెందిన ఆళ్ళ వెంకాయమ్మ,తోట ఎలమంద,తోట కామేశ్వరమ్మ,తోట పిచ్చమ్మ,అనేవారికి తీవ్రగాయాలు అయినట్లు సమాచారం.మెరుగైన వైద్య చికిత్సకోసం 108అంబులెన్స్ వాహనంలో గుంటూరు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ట్రాక్టర్ డ్రైవర్‌కు లైసెన్స్ ఉందా? లేదా? అనే విషయాన్ని పోలీసులు తేల్చాల్సి ఉంది.గ్రామానికి చెందిన కొందరు ట్రాక్టర్ నడిపిన డ్రైవర్‌కు లైసెన్ ్స లేదని సమాచారం చెబుతున్నారు.

# 2వ రోజుకు చేరిన అఖిల భారత నాటకోత్సవాలు

**ప్రేక్షకులను ఆలోచింపజేసిన నాటకాలు**

**భట్టిప్రోలు,మే 29, ప్రభాత వార్త :** మండలంలోని పల్లెకోన గ్రామంలో ఎన్టీఆర్ కళా ప్రాంగణంలో పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ డి.రామానాయుడు అఖిల భారత 31వ ఆహ్వాన నాటక పోటీలు సోమవారం నాటికి రెండవ రోజుకు చేరాయి. ట్రస్ట్ ఛైర్మన్ పరుచూరి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 28వ తేది నుండి ప్రారంభమైన నాటకోత్సవాలు 31వ తేది వరకు కొనసాగుతున్నాయి. వెంకటేశ్వరరావు కుమారుడు రఘుబాబు స్మారక నాటకోత్సవాలను 2009వ సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాలలో నిర్వహించి రఘుబాబు నడయాడిన ప్రాంతమైన పల్లెకోనలో 2010నుండి 19వరకు నిర్విఘ్నంగా కొనసాగించారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాలు



నిలిపివేసిన నాటకోత్సవాలు 2022లో హైదరాబాదులో నిర్వహించారు. పరిస్థితులు అనుకూలించటంతో ప్రస్తుతం పల్లెకోనలో తిరిగి ప్రారంభించారు. ముందుగా 7గంటలకు ప్రారంభమైన ది ఇన్‌పోస్టర్స్ నాటకం ప్రదర్శితమైంది. రచన జేబీ ప్రెస్లీ దర్శకత్వం ఎస్ఎం భాష నిర్వహించగా ఈ నాటకం ప్రేక్షకులకు ఆలోచింపజేసింది. అనంతరం రెండవ నాటకంగా సవారి ప్రదర్శితమైంది. కథా సారాంశం మనిషి తెలిసి తప్పుచేస్తే ఎల్లపుడూ పాపం వెంటాడుతూ ఉంటుంది. అతనిపై ఎక్కి సవారీ చేస్తుంది. బుల్లి రాజు అనే వ్యక్తి తప్పుడు సాక్షాలతో న్యాయస్థానాలలో దొంగ సాక్షాలు చెబుతూ ఒకరోజు చెప్పిన దొంగ సాక్ష్యం కారణంగా, ఒక నిండు ప్రాణం బలైంది. దీంతో ఎదుటివారు కక్షకట్టడంతో గ్రామన్నే వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతాడు. ఇలా ఉండగా బుల్లి రాజు మరియు భార్య సుందరమ్మలను ఆస్తి కోసం, కుమారుడు, కుతూరు, అల్లుడు కలసి వారిని అంతమొందించాలని చూస్తారు. ఇది గమనించిన బుల్లిరాజు ప్రాణ భయంతో ఆస్తిని అనాథ శరణాలయానికి వ్రాసి ఇచ్చి ఎక్కడైతే తప్పు చేశాడో అదే గ్రామానికి తిరిగి వస్తాడు. తప్పు తెలుసుకుని నీతిగా బ్రతకాలని ప్రయత్నం చేస్తాడు. అదే సవారి నాటకం ఇది ప్రేక్షకులను ఎంతగానో రంజింపచేసింది. ఈ కార్యక్రమాలను నాటకోత్సవాలను సమన్వయకర్త డి.రామకోటేశ్వరరావు, పివి రాజగోపాల్, పద్మావతి, వేజండ్ల బసవ పున్నారావులు పర్యవేక్షించారు. డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తొలుత రఘుబాబు చిత్రపటానికి పరుచూరి కుటుంబ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నేటి ప్రదర్శనలు మొదటి ప్రదర్శనగా సిరి మింగిన వెలగపండు, రెండవ ప్రదర్శనగా ఇంద్రప్రస్థం నాటకాలు ప్రదర్శించబడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆడపడుచుకులకు అండగా చంద్రన్న మహాశక్తి భరోసా

**-గుంటూరు 'తూర్పు' తెదేపా మహిళా నేతల ర్యాలీ**

**గుంటూరు, మే 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
తెదేపా మహానాడులోమహిళలకు ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబునాయుడు వరాల జల్లు కురిపించారని పేర్కొంటూ గుంటూరు తూర్పు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్ నాయకత్వంలో నియోజకవర్గ మహిళా నేతల ఆధ ్వర్యంలో ర్యాలీ జరిపారు. బిసి సామాజికవర్గానికి చెందిన మహిళలతో గుంటూరులో పెద్దఎత్తున ర్యాలీనిర్వహించారు.. అనంతరం




చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళా నేతలు పాలాభిషేకం చేశారు.. ఈమేరకు చంద్రబాబుకు కృతజ్ఞతలుతెలుపుతూ కన్యకాపరమేశ్వరి గుడి నుంచి పూలకొట్ల సెంటర్ల మీదుగా భారీ ర్యాలీ జరిపారు. అనంతరం హిమని సెంటర్‌లో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. కార్యక్రమలో మహిళా అధ్యక్షుదురాలు వజ్జ లక్ష్మి, మాట్లాడుతూ, నాడు మహిళల కోసం దివంగత ఎన్టీఆర్ ఏదైతే మహిళా ప్రతిష్టకు బాటవేశారో, దాన్ని పటిష్ట పరుస్తూ చంద్రబాబునాయుడు నేటి వరకు మహిళలకు అగ్రతాంబూలాన్ని కనబర్చినట్టు బహుశా రాష్ట్రంలో, దేశంలోనే ఏ నాయకుడు చేసి ఉండడు అని అన్నారు. మహిళల పక్షపాతిగా చంద్రబాబు గొప్పస్థానంలో ఎల్లపుడూ ఉంటారన్నారు.. నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటరుల ముప్పావరపు భారతి, పోతురాజు సమత, రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి వాణి, అంగన్వాడీ అధ్యక్షురాలు చిదర్ల మల్లికా, పద్మావతి, లోకేశ్వరి, రహమత్, రమాదేవి, సావిత్రి, చిన్ని, శ్రీలక్ష్మి,వెంపటి విజయలక్ష్మి, సుఫియా, మహాలక్ష్మి, హనుమాయమ్మ, మువ్వా శైలజ, చెరెడ్డి లక్ష్మి, ఉషారాణి, నాగమల్లిక, పెద్దసంఖ్యలోమహిళలు పాల్గొన్నారు.

# ఎలుకల మందు సేవించి మహిళ మృతి

**వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), మే 29, ప్రభాతవార్త :** భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తట్టుకోలేని భార్య మనసా ్థపం చెంది ఎలుకల మందు సేవించి మృతి చెందిన సంఘటన గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రంలో సోమవారం జరిగింది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు..ప్రత్తిపాడు గ్రామానికి చెందిన కుంచాల నాగమ్మ(62),భర్త సుబ్బారావు లకు గత కొంతకాలం నుండి మనస్పర్థలు రావడంతో వేర్వేరుగా జీవిస్తున్నారు.మృతురాలు తన చిన్న కుమార్డు కుంచాల యేసుబాబు ఇంట్లో ఉంటుంది.భర్త జీవితంలో మార్పు,స్పందన రాకపోవడంతో మనస్థాపం చెంది ఈనెల 26వ తేదిన ఎలుకల మందు సేవించిందన్నారు.ఇది గమనించిన కుటుంబ సభ్యులు నాగమ్మను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మరణించినట్లు వివరించారు.మృతురాలు కుమార్డు యేసుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మానాయుడు తెలియజేశారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాము

**గుంటూరు విద్య, మే 29, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని లేనిచో ఉద్యమబాట పట్టక తప్పదని గుంటూరు జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం.కళాధర్ హెచ్చరించారు.ఫ్యాప్ట్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధకారి కార్యాలయం వద్ద నిర్వహించిన గుంటూరు జిల్లా ఫ్యాప్టో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా ఫ్యాపో ్ట డిప్యూటీ సెక్రటరీ జనరల్ గేరా మోహనరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రధాన సమస్యలు ఉపాధ్యాయ బదిలీల జీవో 47లోని అసంబద్ధ అంశాలను తొలగించాలని పదోన్నతులను మ్యాను ్యవల్ పద్ధతిలో నిర్వహించాలని ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ చేయకుండా అన్ని ఖాళీలను ప్రదర్శించాలని డిమాండ్ చేశారు.గుంటూరు,పల్నాడు జిల్లాల ఫ్యాప్టో ఛైర్మన్లు ఎం.కళాధర్,బి.సంపత్‌బాబు మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో విద్యాశాఖ మంత్రి జరిపిన చర్యల సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని జరిపిన చర్యలకు వెలువడి జీవోకు సంబంధం లేదని,అలా కాక అసంబద్ధ నిర్ణయాలను తొలగించి అందరికి ఆమోదయోగ్యంగా ఉండేలా సవరించాలని కోరారు.పదోన్నతుల విషయంలో కూడా ఉపాధ్యాయులకు ఖాళీలను ప్రదర్శించకుండా విల్లింగ్,నాట్ విల్లింగ్ అడుగుతూ పదోన్నతులను కూడా ఎన్నడూలేని విధంగా భయాందోళనలకు గురిచేసేలా ఉన్నాయని విమర్శించారు.ప్రస్తుత విల్లింగ్, నాట్ విల్లింగ్ విధానాన్ని విరమించుకొని మ్యాన్యువల్ పద్ధతిలో ఖాళీలను ప్రదర్శించి పదోన్నతులను నిర్వహించాలని అలాగే బదిలీల సందర్భంగా ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టులను బ్లాక్ చేయకుండా అన్ని ఖాళీలను ప్రదర్శించాలని అలా చేయని పక్షంలో ఫ్యాప్టో రాష్ట్ర సంఘం సూచన మేరకు ఫ్యాపో ్ట నెల్లూరు ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ఉద్యమబాట పట్టాలి ్స వస్తుందని హెచ్చరించారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లా డీఈవో కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ నిర్మలారాణికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ ఫ్యాప్టో గుంటూరు జిల్లా నిరసన కార్యక్రమంలో ఫ్యాప్టో బాధ్యులు బసవలింగారావు,ఆదిలక్ష్మి,సిహెచ్ నరసింహారావు,ఖలిద్,సిహెచ్ వెంకటేశ్వరరావు,సిహెచ్ ఉమా,వినయ్‌కుమార్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు నో పర్మిషన్

**న్యూఢిల్లీ, మే 29:** జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టాన్ని ఉల్లంఘించారని పేర్కొంటూ నిరసనకారుల్ని బలవంతంగా అదుపులోకి తీసుకుని 12 మందిపై కేసులు నమోదు చేశారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో సోమవారం ఢిల్లీ పోలీసులు రెజ్లర్లకు షాక్ ఇచ్చారు. ఇక నుంచి జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అనుమతుల కోసం గనుక వాళ్లు దరఖాస్తు చేసుకుంటే, జంతర్ మంతర్ కాకుండా వేరే ఎక్కడైనా అనుమతులు ఇస్తామంటూ న్యూఢిల్లీ డిసిపి కార్యాలయం ట్విట్టర్ ద్వారా స్పష్టం చేసింది.' వాళ్లు పోలీసుల అభ్యర్థనను పట్టించుకోకుండా పార్లమెంట్ మార్చ్‌ను చేపట్టి, చట్టాన్ని ఉల్లంఘించారని తెలిపారు. అందుకే జంతర్ మంతర్ వద్ద వాళ్లు చేపట్టిన నిరసన దీక్ష ముగిసింది. రెజ్లర్లు గనుక భవిష్యత్తులో మళ్లీ నిరసనకు దరఖాస్తు చేస్తే, జంతర్ మంతర్ కాకుండా అనువైన ప్రదేశంలో వారి నిరసనకు అనుమతిస్తాం' అని డిసిపి ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియా భగ్గుమంది. అయితే రెజ్లర్లు అల్లర్లు, చట్టవిరుద్ధమైన సమావేశాల ద్వారా తమ విధులను చేయకుండా అడ్డుకున్నారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియాతో సహా నిరసనలో పాల్గొన్న రెజ్లర్లందరినీ ఈ కేసులో ప్రస్తావించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఈ నిరసనలు కొనసాగాయి. మొత్తం 38 రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన కొనసాగింది.

భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని, అతన్ని అరెస్ట్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. సుప్రీంకోర్టు జోక్యంతో ఇప్పటికే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లను ఢిల్లీ పోలీసులు నమోదు చేశారు. కానీ రెజ్లర్లు మాత్రం బ్రిజ్‌ను అరెస్ట్ చేసే దాకా నిరసనలు ఆపమని చెబుతున్నారు.

# కర్ణాటక మంత్రులకు పోర్టుఫోలియోలు

## సిఎంవద్దే ఆర్థికశాఖ, డికెకు జలవనరులు, నగరాభివృద్ధిశాఖలు



**బెంగళూరు, మే 29:** కర్ణాటకలో పూర్తిస్థాయి మంత్రి మండలిని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మంత్రులకు శాఖలను కేటాయించింది. ఊహాగానాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆర్థిక శాఖను తన వద్దే ఉంచుకున్నారు. ఇక పార్టీ ప్రయోజనాల కోసం సిఎం పదవిని త్యాగం చేసి ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టిన డికె శివకుమార్‌కు నీటిపారుదలతో పాటు, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను అప్పగించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ లకేటాయింపులపై కర్ణాటక సర్కార్ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. సిఎం సిద్ధరామయ్య ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహించి 13 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి కూడా ఆర్థికశాఖలను తానే తీసుకున్నారు. దీంతో పాటు కేబినెట్ వ్యవహారాలు, ఇంటెలిజెన్స్, సమాచార, ఐటి, మౌలికసదుపాయాల అభివృద్ధి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ వంటి శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను కేటాయించారు. త్వరలో జరగబోయే బృహత్ బెంగళూరు మహానగర పాలిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డికెకు ఆ శాఖను అప్పటించినట్లు తెలుస్తోంది. గతంలో హోంశాఖను నిర్వర్తించిన మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వరకు ఈసారి కూడా అదే శాఖ దక్కింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే కుమారుడు ప్రియాంక్‌కు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌శాఖలను కేటాయించారు. కేబినెట్‌లో చోటు దక్కించుకున్న ఏకైక మహిళా మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్‌కు మహిళా, శిశు సంక్షేమ శాఖ, వృద్ధులు, దివ్యాంగుల సాధికారిత శాఖలను అప్పగించారు. మాజీ సిఎం బంగారప్ప కుమారుడు మధు బంగారప్పకు ప్రాథమిక, ఉన్నత విద్య శాఖను కేటాయించాడు. రామలింగారెడ్డికి రవాణా శాఖను కేటాయించారు. ఈ శాఖపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయగా డికె శివకుమార్ నిన్న ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించడంతో ఆయన అంగీకరించినట్లు తెలిసింది. ఇక దినేశ్ గుండూరావుకు ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కృష్ణ బైరెగౌడకు రెవిన్యూ, సతీశ్ జర్ఖిహోళికి ప్రజావ్యవహారాలు, హెచ్‌సి మహదేవప్పకు సామాజిక సంక్షేమ శాఖలను అప్పగించారు. ఎ34 మందితో పూర్తిస్థాయి మంత్రి మండలి ఏర్పడింది. శాఖల కేటాయింపు సవాల్‌గా మారింది. కేటాయింపులపై పలువురు మంత్రులు అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పెద్దలు అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డారు.



# అంతరిక్షంలోకి నేడే పౌర వ్యోమగామి

**చైనా, మే 29:** అంతరిక్షంలోకి పౌర వ్యోమ గామిని పంపేందుకు చైనా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. టియాంగాంగ్ స్పేస్‌స్టేషన్ మిషన్ లో భాగంగా ఈ యాత్ర జరగనున్నట్లు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ పేర్కొంది. బీజింగ్ విశ్వవిద్యాలయంలో ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసే పేలోడ్ నిపుణుడు గుయ్ హైచావ్‌ను పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటి వరకు చైనా అంతరిక్షంలోకి పంపిన వారు మొత్తం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన వ్యోమగాములే. గుయ్ నాన్ ఆర్బిట్ స్పేస్ ఆపరేషన్స్‌కు బాధ్యత వహిస్తాడు. ఈ మిషన్ వాయువ్య చైనాలోని జ్యూకాన్ శాటిలైట్ లాంఛన సెంటర్ నుంచి మంగళవారం ఉదయం 9.31 గంటలకు ప్రారంభం కానుందని స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రణాళిక అయినో స్పేస్‌డ్రీమ్'ను మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఈ యాత్ర జరుగుతోంది.

# సిఎం గెహ్లాట్‌ను టెన్షన్ పెడుతున్న పైలట్ డెడ్‌లైన్!

**న్యూఢిల్లీ, మే 29:** ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలురాష్ట్రాల్లో త్వరలో జరగబోయే ఎన్నికలపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారించింది. కాగా రాజస్థాన్ రాజకీయాలపై కాంగ్రెస్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. రాజస్థాన్‌లో మరోసారి అధికారంలోకి రావాలంటే సిఎం గెహ్లాట్, పార్టీ సీనియర్ నేత సచిన్ పైలట్ మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే అశోక్‌గెహ్లాట్, సచిన్ పైలట్‌తో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమావేశం కానున్నారు. ఢిల్లీలో నేడు ఇరువురు నేతలతో ఖర్గే వేర్వేరుగా భేటీ కానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు, వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తున్నది. గత బిజెపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి 15 రోజుల్లో విచారణ జరిపించాలని ఈ నెలాఖరు వరకు ప్రభుత్వానికి సచిన్ గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఖర్గే రంగంలోకి దిగినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా రాజస్థాన్‌లో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో చోటుచేసుకున్న అవినీతి, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల పేపర్ల లీకేజీ తదితర అంశాలపై విచారణ చేపట్టాలని సచిన్ పైలట్ డిమాండ్ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా తాను, సిఎం గెహ్లాట్ పోరాడాం. కానీ ఇప్పుడు ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. బిజెపి నాయకురాలు, మాజీ సిఎం వసుంధరా రాజే హయంలో జరిగిన అవినీతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. పేపర్ లీకేజి కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి. 15 రోజుల్లోగా గెహ్లాట్ సర్కార్ ఈ డిమాండ్లపై స్పందించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదృతం చేస్తా అని పైలట్ హెచ్చరించారు. ఆ గడువు మరో రెండురోజుల్లో ముగియనుంది. మరోవైపు అశోక్‌గెహ్లాట్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఆయన జన సంఘర్షణ్ పేరుతో అజ్మీర్ నుంచి జైపూర్ వరకు అయిదు రోజుల పాదయాత్ర నిర్వహించారు.

# తొమ్మిది దేశాల్లో ఆహారకొరతతో ప్రజలకు ఆకలి మంటలు

**ఖర్టూమ్, మే 29:** సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం కారణంగా ఆహార కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ఆకలిచావులవైపు ఈ దేశం వేగంగా కదులుతున్నదని ఐక్యరాజ్యసమితి రెండు విభాగాలు హెచ్చరించాయి. సూడాన్‌తోపాటు హైతీ, బుర్కినాఫాసో, మాలి దేశాల్లోకూడా ఈపరిస్థితులు నెలకొన్నాయని, ఆహార ఉత్పత్తుల రవాణా, ప్రజల రాకపోకలపైనా ఆంక్షలు విధించడంతో ఈ దేశాల్లో ప్రజలు అల్లాడిపోతున్నట్లు తెలిపింది. ఈ నాలుగుదేశాలు ఇప్పటికే కొరతను ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్తాన్, నైజీరియా, సోమాలియా, దక్షిణసూడాన్, యెమెన్ దేశాల జాబితాలో చేరాయి. తీవ్రస్థాయిలో ఆహారకొరత ఎదురవుతోందని, ఆకలి చావులతో అలమటిస్తారనిఇకూడా ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగాలు హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి పరిధిలోని ప్రపంచ ఆహార పథకం, ఆహారం వ్యవసాయ విభాగాల సంస్థ ఈ దేశాల్లో ఉపాధి, ప్రజల జీవన స్థితులపైనా దృష్టిపెట్టాలని హెచ్చరించింది. తొమ్మిదిదేశాల్లో ఇపుడు తీవ్రస్థాయి పరిస్థితులు నెలకొన్నాయని, మరో 22 దేశాలుకూడా ఆహార కొరతను ఎదుర్కొనే జాబితాలోకి వస్తు న్నట్లు ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం హెచ్చ రించింది. ప్రపంచవ్యాప్తంగా ఆహారభద్రతను పరిరక్షించేదిశగా వెళ్లాలంటే ముందు ఈ తొమ్మిది దేశాల్లో ఆహారకొరత, ఉపాధి సమస్యనుపరిష్కరించాల్సి ఉంటుందని ఎఫ్ఎఐ డైరెక్టర్ జనరల్ క్యూడాంగ్యూ పేర్కొన్నారు. ఈ ఆకలిదప్పుల నుంచి ప్రజలను బయటపడేయాలంటే ముందు వ్యవ సాయ రంగంపై దృష్టి సారిం చాల్సి ఉంటుం దని డాంక్యూ అన్నారు. ఇందుకోసం దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వే షించాలని, ఆహారభద్రతకు మూలకారణాలను గుర్తించి ఆదిశగాపరిష్కరించాలనిసూచించింది. సూడాన్‌లోని అంతర్యుద్ధం కారణంగా ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోందని, పేద దేశాల్లో ఎల్‌నినో వాతావరణ సంక్షోభాలతో 2023 మధ్యస్తంలో వాతావరణం మరింతగా మార్పులు చెందితే ఈదేశాల్లో పరిస్థితులు మరింత హీనంగా మారతాయని హెచ్చరించారు. సుమారు పదిలక్షల మం దికిపైగా ప్రజలు సూడాన్‌నుంచి తరలివెళుతు న్నార న్నారు. రానున్న కాలంలో మరో 25 లక్షలమంది సూడాన్ ప్రజలు ఆకలి బాధలు ఎదుర్కొంటారని పోర్టుసూడాన్‌లో ఎదుం ఁవుతున్న రవాణా సమస్యలే కారణం అవుతాయని అన్నారు.

# కెనడాలో ఓ పెళ్లివేడుకలో పంజాబీ గ్యాంగ్‌స్టర్ హత్య!

**ఛండీగఢ్, మే 29:** పంజాబ్ మూలాలున్న ఓ గ్యాంగ్‌స్టర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. ఓ పెళ్లి వేడుకలో పాల్గొని డ్యాన్స్ చేసిన కొద్దిసేపటికే అతడిపై దాడి జరిగింది. కెనడాలో టాప్-10 గ్యాంగ్‌స్టర్లలో ఒకడైన అమర్‌ప్రీత్ సమ్రా అలియాస్ చిక్కీను అతడి ప్రత్యర్థి గ్యాంగ్ 'బ్రదర్స్ గ్రూప్' సభ్యులు పట్టపగలే హత్య చేశారు. ఈ ఘటన వాంకోవర్ నగరంలో చోటు చేసుకొంది. ఆ నగరంలోని 'ఫ్రేష్‌వ్యూ' హాల్లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో అమర్‌ప్రీత్ తన సోదరుడు రవీందర్‌తో కలిసి పాల్గొన్నాడు. అక్కడ వేదికపై కొద్దిసేపు డ్యాన్స్ చేశాడు. ఆ తర్వాత కొందరు సాయుధులు అక్కడికి చేరుకొని మ్యూజిక్‌ను ఆపాలని ఆదేశించారు. ఈ సమయంలో అక్కడ దాదాపు 60మంది అతిథులు ఉన్నారు. ఆ దుండగులు అమర్‌ప్రీత్‌పై కాల్పులు జరిపారు. అతడి వాహనానికి కూడా నిప్పు పెట్టారు.

# జనాభా లెక్కింపు మరింత ఆలస్యం లోక్‌సభ ఎన్నికల తర్వాతే !

**న్యూఢిల్లీ, మే 29:** రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కింపు ఈ యేడాది కూడా జరిగేలా కనిపించడంలేదు. మనదేశంలో 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల తర్వాతే జనాభా లెక్కింపు ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు తెలిపాయి. పదేళ్లకోసారి నిర్వహించే ఈ జనగణనను 2020లో నిర్వహించాల్సి ఉన్నా కరోనా కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత కేంద్రం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో జనాభా లెక్కింపు ఆలస్యమవుతూ వచ్చింది. చివరి సారి మనదేశంలో 2011లో జనగణన చేపట్టారు. అయితే వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభతో పాటు మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆ లోపు జనాభా లెక్కింపు సాధ్యం కాదని కేంద్ర వర్గాలు వెల్లడించాయి. 2024 ఏప్రిల్ నెల నుంచి మే నెల మధ్య దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం సంబంధిత కార్యక్రమాలు, ప్రక్రియలను చేపట్టాల్సి ఉంది. అయితే జనగణనకు ఎన్నికల సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనేది ఒకే సిబ్బంది కావడం ప్రస్తుత ఆలస్యానికి కారణమని అధికారులు వెల్లడించారు. పాలనాపరమైన పరిధులు, కొత్త జిల్లాల లెక్కలవంటి వాటిపై తుది నిర్ణయానికి వచ్చే తేదీని ఈ యేడాది జూన్ 30గా రిజిస్ట్రార్ జనరల్ , సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా కార్యాలయం జనవరిలో స్పష్టం చేసింది. అయితే ఈ తేదీని ప్రకటించిన మూడు నెలల తర్వాత జనగణను ప్రారంభించాల్సి ఉంటుంది. అంటే అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది సెప్టెంబరు 30 వరకు జనాభా లెక్కింపు సాధ్యం కాదు. అప్పటికీ జనగణన నిర్వహించే 30 లక్షల మంది ఉద్యోగుల శిక్షణకు కనీసం మరో రెండు, మూడు నెలలు పడుతుంది. ఆ సమయంలో వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపు జనాభా లెక్కలు సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా 2011 జనగణన తర్వాత 2021లో జనాభా లెక్కింపు చేపట్టాల్సి ఉంటుంది. దానికి సంబంధించిన ప్రక్రియను 2020 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య చేపట్టాల్సి ఉంటుంది. అయితే కరోనా వైరస్ కారణంగా 2020లో ఆ కార్యక్రమం వాయిదా పడింది. అయితే ఆ తర్వాత కొవిడ్ మహమ్మారి తగ్గిపోయినా అందుకు సంబంధించిన ప్రక్రియను, షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదు. ఈసారి చేపట్టే కార్యక్రమం తొలి డిజిటల్ జనాభా గణనగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రజలు సొంతంగా తమ వివరాలను సమర్పించే అవకాశాన్ని కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన సెల్ఫ్ సెన్సెస్ పోర్టల్‌ను జనగణన చేపట్టే యంత్రాం గం రూపొందించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశ పౌరులు ఆధార్ లేదా మొబైల్ నంబరును అందించాల్సి ఉంటుంది. అలాగే జనగణన పోర్టల్‌లో 31 ప్రశ్నలు రూపొం దించారు. ఇంట్లో ఎంతమంది నివసిస్తు న్నారు? యజమాని ఎవరు? టెలిఫోన్ కనెక్షన్, ఇంటర్నెట్ కనెక్షన్, మొబైల్ లేదా స్మార్ట్‌ఫోన్, సైకిల్, ద్విచక్రవాహనాలు, కారు, జీపు, వ్యాను వంటివి ఏమైనా ఉన్నాయా? తినడానికి వినియోగించే ప్రధాన ఆహారధాన్యా లేమిటి? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గొడవ అందరూ చూస్తుండగానే దారుణ హత్య

**న్యూఢిల్లీ, మే 29:** దేశరాజధానిలో దారుణ ఘటన జరిగింది. అందరూ చూస్తుండగానే 16 ఏళ్ల బాలికను ఓ యువకుడు (20) విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. బాలికపై 22సార్లు కత్తితో పొడిచాడు. అంతటితో ఆగకుండా పెద్ద బండరాయితో బాలిక తలపై పలుసార్లు మోదాడు. దీనితో ఆ బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. ఇంత ఘోరం జరుగుతున్న నిందితున్ని ఒక్కరు కూడా నిలువరించలేదు. ఈ వ్యవహారం మొత్తం అక్కడి సిసిటీవిల్లో రికార్డు అయింది. ఢిల్లీ రోహిణి ప్రాంతంలోని షహబాద్‌లో 16 ఏళ్ల బాలిక నివసిస్తోంది. సాహిల్ అనే 20 ఏళ్ల యువకుడితో బాలిక స్నేహంగా ఉండేది. ఇటీవల వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తన స్నేహితురాలి కుమారుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లడానికి ఇంటి నుంచి బయటకు వచ్చింది. అదే సమయంలో ఆమెను అడ్డగించిన నిందితుడు బాలికపై కత్తితో అత్యంత పాశవికంగా దాడి చేశాడు. ఏకంగా 20 సార్లు కత్తితో పొడిచాడు. ఒకదశలో బాధితురాలి తలలో కత్తి ఇరుకుపోయేంత విచక్షణా రహితంగా దాడి చేశాడు. అంతటితో ఆగకుండా బండరాయితో మోదాడు. ఇంత ఘోరం జరుగుతున్నా చుట్టుపక్కల వాళ్లు నిందితున్ని ఆపే ప్రయత్నం చేయలేదు.

అనంతరం ఘటనా స్థలం నుంచి నిందితుడు పారిపోయాడు. ఈ దృశ్యాలు సిసిటివిలో రికార్డు అయ్యాయి. నిందితున్ని సాయిల్‌గా గుర్తించారు. అయితే బాధితురాలు, సాయిల్ ప్రేమించుకున్నారని సమాచారం. అమ్మాయి అతనితో గొడవపడిన అనంతరం నిందితుడు ఇంతటి ఘోరానికి పాల్పడినట్లు తెలుస్తున్నది.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-06-23): PX19GOL4314006 ఆదోని (13-06-23): P4J4GOL4215582, 4301907, 4298530 అక్కయ్యపాలెం జీఎల్ GI (13-06-23): PI90GOL3900034, 3957149, 4208946, 4376818, 4382768, 4394275 అమలాపురం (13-06-23): P5T2GOL4043552, 4136424, 4144481, 4144423, 4207083, 4209469, 4209354, 4366216, 4207033, 4209531 అనకాపల్లి (13-06-23): P570GOL3870771, 3901115, 3957605, 3964427, 4010167, 4036430, 4036149, 4122038, 4139675, 4254614, 4276457, 4288797, 4373586, 3957725, 4036116, 4254686 అనంతపూర్ (13-06-23): P567GOL3965140, 4106473, 4236320 భీమవరం (13-06-23): P519GOL4109972, 4222529, 4375665 చీరాల (14-06-23): P6R9GOL3857854, 3877223, 3877116, 3929011, 3928269, 3965326, 4144082, 4177479, 4260472, 4288578, 4298188, 4340014, 3965223 కడప (14-06-23): P583GOL4277925, 4333147, 4391417 దాబాగార్డెన్స్ జీఎల్ (14-06-23): PI55GOL4135721, 4201094, 4218634, 4246978, 4246553, 4247160, 4255506, 4256482, 4262668, 4264030, 4271502, 4309399, 4313610, 4325480, 4331330, 4345049, 4376860, 4383362, 4330377 ధర్మవరం (14-06-23): P6Z7GOL4040020, 4230637, 4260359 ద్వారకానగర్ జీఎల్ (14-06-23): PI52GOL4203973, 4239475, 4252558, 4253766, 4261532, 4289017, 4300309, 4301084, 4321289, 4339193, 4357861, 4360797, 4360566, 4376665, 4376404, 4376750, 4376880 ఏలూరు (14-06-23): P566GOL4027620, 4044084, 4170710, 4217073, 4224211, 4251135, 4268998, 4305607, 4338691, 4360032, 4251070, 4269140, 4360172 గుడివాడ (14-06-23): P563GOL4037119, 4061447, 4144541, 4222462, 4259581, 4271034, 4297608, 4336842, 4360050, 4036294, 4037080, 4222396, 4336749, 4336772, 4360161 గూడూర్ (14-06-23): P5N7GOL4305555 గుంటూర్ (14-06-23): P443GOL4287984, 4299513, 4315329, 4390324 హెచ్‌బి కాలోని జీఎల్ (14-06-23): PI58GOL4210634, 4275037, 4343682, 4357527, 4365707 హిందూపూర్ (15-06-23): P4J6GOL4275663, 4299218, 4305495, 4323031, 4329003, 4384444, 4385492, 4382753 జంగారెడ్డిగూడెం (15-06-23): PU29GOL4078628, 4110801, 4129077, 4136662, 4171932, 4216524, 4243520, 4255183, 4262732, 4271535, 4276277, 4289250, 4329473, 4330273, 4359169, 4079049, 4216460 కాకినాడ (15-06-23): P469GOL4224717, 4300008, 4299943, 4300099, 4299892, 4299844, 4299994 కంచర పాలెం జీఎల్ (15-06-23): PI54GOL3900108, 4088619, 4211606, 4221348, 4238998, 4246546, 4244703, 4252634, 4314704, 4349125, 4373334 కాసీబుగ్గ (15-06-23): P6X9GOL4289635, 4330086, 4353137, 4391453 కావలి(15-06-23): P6L6GOL4037013, 4053945, 4070150, 4095278, 4232318, 4239950, 4246658, 4285187, 4036870, 4053779, 4239455 కొత్తపేట గుంటూర్ (16-06-23): P73FGOL4020830, 4045155, 4046883, 4153142, 4224362, 4239490, 4289075 కూర్మన్నపాలెం జీఎల్ (16-06-23): PI57GOL3849004, 3934880, 4231826, 4259709, 4288187, 4290056, 4289499, 4290334, 4290164, 4289762, 4299828, 4297149, 4299681, 4308439, 4314939, 4343692, 4348847, 4349708, 4359791, 4356728, 4374101, 4391231, 4393966, 4289945, 4290628, 4290454, 4290242, 4290118, 4359895, 4359999 కర్నూల్ (16-06-23): P482GOL3878452, 3915634, 4009470, 4006802, 4259373, 4267327, 4276731, 4307056, 4313873, 4336520, 4385131, 4390193, 4006725, 4306922, 4307113, 4307160 మదనపల్లి (16-06-23): P6Q8GOL4300740 మధురవాడ జీఎల్ (16-06-23): PI93GOL3940733, 4225264, 4229707, 4253504, 4315936, 4365210 మార్కాపూర్ (16-06-23): PW03GOL3890258, 4028101, 4185393, 4211112, 4218337, 4238065, 4252161, 4331243, 4374414, 4374190, 4210950, 4374548 మర్రిపాలెం జీఎల్ (16-06-23): PI94GOL4110570, 4238111, 4244493, 4351486, 4376021, 4238077, 4376521, 4376135, 4376261, 4376444 నంద్యాల్ (17-06-23): P4J5GOL4282137 నరసారావుపేట (17-06-23): P6W7GOL3993876, 4315320, 4321886, 4376587, 4376429, 4376511 నెల్లూర్ (17-06-23): P468GOL3871161, 3952571, 3952550, 4015750, 4192139, 4210145, 4209900, 4223998, 4231827, 4236173, 4263342, 4272245, 4270526, 4272584, 4299701, 4308887, 4313630, 4321152, 4329379, 4343647, 4352477, 4351497, 4348886, 4359262, 4357330, 4379149, 4381431, 4393829, 3949417, 3952632, 3952476, 4015682, 4262432, 4262528, 4272438, 4299552, 4299653, 4352201, 4352502, 4352361, 4352259, 4352419, 4352117, 4352315, 4379059, 4379097, 4393795 నెల్లూరు జీఎల్ (17-06-23): P19IGOL3844124, 3877685, 3913876, 3950861, 3965215, 3964256, 4052219, 4052286, 4071067, 4103284, 4105799, 4111730, 4217154, 4232365, 4239782, 4243679, 4252782, 4254569, 4251217, 4269287, 4278750, 4281645, 4288646, 4318175, 4322669, 4329504, 4338412, 4337266, 4343664, 4358294, 4379365, 4381585, 3950942, 3964348, 4052372, 4052515, 4052559, 4052447, 4232298, 4243640, 4252849, 4318293, 4329459, 4358114, 4358205, 4379104 కొత్త గాజువాక జీఎల్ (17-06-23): PI53GOL4221590, 4239781, 4284322, 4315997, 4358993, 4385714 పాత గాజువాక జీఎల్ (17-06-23): PB47GOL4202582, 4211467, 4217624, 4217555, 4225183, 4299900, 4328561, 4337188, 4358420, 4368521, 4377337, 4385888, 4385780, 4391396, 4390465, 4217701, 4217426, 4377411 ఒంగోలు (17-06-23): P564GOL4110463, 4110459, 4165421, 4214203, 4244679, 4290014, 4314557, 4315805, 4323042, 4394325, 4394197, 4394480, 4393997 పాలకొల్లు (19-06-23): P6Y1GOL4357298 పెద్దవాల్తేర్ జీఎల్ (19-06-23): PI56GOL4259905, 4356754 పెందుర్తి జీఎల్ (19-06-23): PI92GOL3836890, 3848317, 3863745, 3868021, 4045755, 4059978, 4061166, 4081692, 4082890, 4099077, 4158761, 4165207, 4177206, 4203633, 4210758, 4207155, 4214709, 4214871, 4229710, 4239207, 4236719, 4260366, 4268095, 4284603, 4283239, 4281780, 4284404, 4288266, 4297809, 4297197, 4321897, 4321329, 4337524, 4353167, 4357190, 4382055, 4386196, 4383812 పీలేరు (19-06-23): P6U9GOL3959935, 3985920, 4325200, 4325312 ప్రొద్దుటూరు (19-06-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (19-06-23): PW04GOL3707820, 3951543, 3948650, 4238558, 4251200, 4368026, 4367920, 4368068 రాజమండ్రి (19-06-23): P467GOL3856472, 4063230, 4088613, 4154403, 4206981, 4224876, 4229942, 4253419, 4275254, 4330988, 4330182, 4385501, 4382144, 4389962, 4225118, 4225111 రాజాం (19-06-23): PU36GOL4078571, 4180310, 4236521, 4306056, 4393316 రవీంద్ర నగర్ జీఎల్ (19-06-23): PI95GOL4006971, 4246884, 4253904, 4350576, 4393298 రాయచోటి (19-06-23): P6Y3GOL3830950, 3830741, 3912759, 3980690, 4095959, 3831329, 4196228, 4209855, 4246375, 4244689, 4282403, 4288842, 4289301, 4289498, 4289534, 4305929, 4329311, 4371731, 4376053, 3980592, 4096081 శ్రీకాకుళం (20-06-23): P525GOL4207110, 4253134, 4307865, 4330855, 4365448, 4375497, 4375023, 4375295, 4375345, 4375113, 4375194, 4374946, 4375242, 4375401, 4375526 శ్రీకాళహస్తి (20-06-23): PX96GOL3914375, 4135608, 4208986, 4261241, 4275401, 4283353, 4297801, 4369756, 4261143 శృంగవరపు కోట (20-06-23): P25WGOL3958943, 4016236, 4112310, 4221915, 4252030, 4261778, 4263135, 4283652, 4289053, 4328861, 4329579, 4336722, 4261876, 4289162, 4328944, 4329618 సూళ్లూరుపేట (20-06-23): PT47GOL3836644, 3914634, 4159068, 4210114, 4252092, 4261218, 4278764, 4325198 తాడేపల్లిగూడెం (20-06-23): P6I5GOL4161778 తాడిపత్రి (20-06-23): P6F5GOL4129074, 4252719, 4283726, 4348521, 4348977, 4348782, 4348669, 4348876 తణుకు (20-06-23): P6I4GOL4208652, 4254940, 4282439, 4316548, 4349104, 4369165, 4366329, 4376652, 4374130 తెనాలి (21-06-23): P5L0GOL4359571, 4366989, 4359608, 4359498, 4367039 తిరుపతి (21-06-23): P442GOL3854993, 3935662, 3963964, 3971932, 3982702, 3982533, 3978428, 4071618, 4079471, 4121065, 4180539, 4208294, 4239466, 4391136, 3963991, 3972037 తుని (21-06-23): P6I3GOL4275408 విజయవాడ (21-06-23): P409GOL3855064, 3904629, 3935136, 3935003, 3959384, 3967349, 3966781, 4020660, 4028779, 4078535, 4131568, 4131551, 4139740, 4137196, 4208639, 4237954, 4287729, 4289040, 4298192, 4316921, 4323601, 3904621, 4368342, 4393036, 3967037, 3967104, 4139716, 4139778, 4208709, 4208791, 4368298 విజయవాడ అడిషనల్ (21-06-23): PA76GOL4124781, 4130299, 4282104, 4309566, 4308516, 4309446, 4323612, 4309652, 4309360 వైజాగ్ (21-06-23): P408GOL3849360, 3980569, 4207452, 4210308, 4217322, 4215939, 4215348, 4223120, 4229642, 4237815, 4245931, 4255788, 4253440, 4253505, 4263492, 4270281, 4268970, 4276976, 4288025, 4298017, 4299378, 4297176, 4300913, 4309555, 4307519, 4314528, 4315193, 4324474, 4322354, 4332043, 4329663, 4330797, 4330003, 4332923, 4352537, 4349195, 4351605, 4368426, 4367772, 4367922, 4365723, 4367744, 4365256, 4367095, 4376856, 4373734, 4383274, 4384472, 4384369, 4386003, 4382237, 4384840, 4393463, 4394834, 4217393, 4216656, 4217193, 4288221, 4288156, 4298572, 4305969, 4332123, 4330887, 4329817, 4352785, 4352649, 4368014, 4368325, 4368196, 4368065, 4367851, 4368128, 4368268, 4382301 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (21-06-23): PB91GOL3985237, 4194688, 4217303, 4224754, 4244227, 4244846, 4260440, 4281949, 4315411, 4317800, 4331999, 4350853, 4350910, 4367126, 4369644, 4376015, 4244247 విజయనగరం (21-06-23): P470GOL3673016, 3705484, 3885548, 3924659, 3932839, 3933237, 3978936, 4099026, 4106816, 4138061, 4160326, 4173200, 4170150, 4187753, 4211879, 4208139, 4221491, 4288436, 4352875, 4357352, 3924587, 4375405, 4395080, 3933095, 4173121, 4207985, 4352982

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఎన్టీఆర్‌కు చంద్రబాబు, లోకేష్ వారసులు కాలేరు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు,ఆయన కుమారుడు ఎన్నటికి దివంగత ఎన్టీరామారావుకు వారసులు కాలేరని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) వ్యాఖ్యా నించారు. ఎన్టీఆర్ శత జయంతిని చంద్రబాబు కేవలం తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నారు. ఏ అర్హతతో చంద్రబాబు ఈ ఉత్సవాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. రామారావును అధికారం నుంచి దించి.రాజకీయంగా క్షోభ పెట్టినందుకా ? అన్నది తెల్పాలన్నారు.వైకాంగ్రెస పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొడాలి నాని సోమవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర పదజాలంతో చంద్రబాబు,నారా లోకేష్‌లపై ధ్వజమెత్తారు.


కొడాలి నాని

మహానాడులో చంద్రబాబు మాటలు అబద్దాల న్నారు. ఆయన మేనిపెస్టో అమలుకాని చెత్త కాగితమన్నారు. ఇటువంటి హామీలతో కూడిన మేనిఫెస్టోల తోనే 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ వాగ్దానం నేరవేరా ్చరో చెప్పాలన్నారు. డ్వాక్రా గ్రూపు రుణాలు మాఫీ, రైతుల రుణమాఫీ, నిరుద్యో గులకు భృతి ఇస్తానన్నారు.అవి అమలు అయ్యాయా ? అన్నారు. చంద్రబాబు 30లక్షల మందికి పెన్షన్ ఇస్తే, జగన్ 60లక్షల మందికిపైగా పెన్షన్ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చంద్రబాబు మోసాలు గ్రహించాలన్నారు. మహానాడులో తివంగత తారక రత్న ఫోటో ఎక్కడన్నారు.లోకేష్ పాదయాత్రకు వచ్చి చనిపోతే కనీస గౌరవం ఇవ్వడా ? అని ప్రశ్నించారు.పోనీ ఎన్టీఆర్ కుమారుడు బాలకృష్ణ ఫోటో వేదిక మీద పెట్టారా? ఆయనను అమాయకుడిని చేసి చంద్రబాబు తన వెంట తిప్పించు కుంటు న్నారన్నారు. ఎన్టీఆర్ చైతన్యరథ సారధి నందమూరి హరికృష్ణను ఈ సభలో గుర్తుకు తెచు ్చకున్నారా? అని ప్రశ్నించారు.ఎన్టీఆర్ వారసులను దూరంగా పెట్టి మహానాడు చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.తాను చెప్పడం కాదుగాని,వచ్చే ఎన్నికల్లో జనమే చంద్రబాబుకు బుద్ది చెబుతారనా ్నరు.అస్సలు మహనాడు స్పందన ఎక్కడని ప్రశ్నించారు.టీడీపీ ఎప్పటికైనా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులే దిక్కు అన్నారు. ఎన్టీఆర్‌కు వారసుడిగా లోకేష్‌ను, చంద్రబాబులను జనం ఆమోదించరన్నారు.వేరే పార్టీల ఎన్నికల ప్రణాళికలు కాపీ కొట్టి తన పార్టీ ప్రణాళికని చెప్పు కుంటున్నాడన్నారు.తెలుగుదేశం పార్టీ ఇక రాష్ట్రంలో విపక్షంగా కుడా ఉండదన్నారు.

# దుర్గామల్లేశ్వర స్వామి వార్ల గిరిప్రదక్షిణ


సమావేశంలో మాట్లాడుతున్న పాలక మండలి ఛైర్మన్, ఈవో, పాలక మండలి సభ్యులు ఆలయ అధికారులు, అనధికారులు

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖారు ్జన మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**- ఆలయ పాలక మండలి సమావేశం :** శ్రీ దుర్గామల్లేశ్వర వార్ల దేవస్థానం పాలక మండలి సోమవారం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించి పలు అంశాల్లో దాతలే దేవుళ్లనే అంశంలో వారిని గౌరవంగా ఆహ్వానించే పద్ధతిలో భాగంగా కొండపైన రూ.15లక్షలతో ప్రోటోకాల్ ఆఫీస్ పక్కన డోనర్ ఆఫీసు సెల్ ఏర్పాటుకు ఆమోదం తెలియచేయడమైనది. అలాగే ఆలయానికి సంబంధించి పలు విభాగాలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది. కార్య క్రమంలోఆలయ పాలక మండలి ఛైర్మన్, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, బచ్చు మాధవీకృష్ణ, తొట్టడి వేదకుమారి, కొలుకులూరి రామసీత, అనుమోలు ఉదయలక్ష్మి, ఆలయ ఈఈ మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఒంగోలులో ముదురుతున్న ఫ్లెక్సీల రగడ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఒంగోలులో ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. నగరంలో వైసీపీ ఫ్లెక్సీలను జనసేన కార్యకర్తలు చింపేయగా జనసేన ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించివేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత దారి తీసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు జనసేన జిల్లా అద్యక్షులు షేక్ రియాజ్ మధ్య వాగ్వాదం జరిగింది. జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రాజకీయ చర్చకు తావిచ్చాయి. వైసీపీ శ్రేణులు పేదలకి పెత్తనం దారులకి మధ్య జరిగే యుద్ధం అంటూ సీఎం జగన్ చిత్రంతో నగరంలో పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీటికి కౌంటర్గా జనసేన నేతలు రాక్షస పాలన అంతం.. ప్రజా పాలనకు ఆరంభం అంటూ ఫ్లెక్సీలు కట్టారు. ఫోటాపోటీ ఫ్లెక్సీలతో జిల్లాలో రోజురోజుకి రాజకీయ వేడి పెరుగుతోంది. ఒంగోలు నగరంలో కలెక్టర్ ఆఫీసు సమీపంలో, బైపాస్ కూడలిలో ఏర్పాటు చేసిన వైసీపీ జనసేన పార్టీల ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను జనసేన కార్యకర్తలు చించివేయగా జనసేన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించి వేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్తిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో జనసేన నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో జనసేన నాయకులు పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు.

# నాలుగేళ్లు నిండిన జగన్ జనరంజక పాలన
# ప్రజాసంక్షేమమే పరమావధిగా అయిదో సంవత్సరంలోకి: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త** నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన కొనసాగుతున్న సుపరిపాలన నేడు 2023 మే 30 మంగళవారం రోజున ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదున్నర కోట్ల ఏపీ ప్రజలు గతంలో అంటే 1953 అక్టోబర్ 31 మధ్యన (నాటి ఆంధ్ర రాష్ట్రంలో) గాని లేదా 1956 నవబంర్ 1-2014 జూన్ 1 మధ్యన (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) గాని కనిపించని ప్రభుత్వ జన సంక్షేమ పథకాలను, సర్వతోముఖ ప్రగతిని స్వయంగా చూశారని అన్నారు. పేద ప్రజలు, బలహీనవార్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అన్నివర్గాల ప్రజలు చేయిచేయి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్సీపీ సర్కారు 2019 మే 30 నుంచి నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004-2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కారు ఇలాంటి ప్రజాసంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేసింది 2014-2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనతో కుదేలైన ఏపీ ప్రజీనీకాన్ని ఆదుకోవడానికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే జగన్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. ప్రమాణస్వీకార వేదికపైనే వృద్ధ్యాప్యపింఛన్లను పెంచుతూ పైలుపై సంతకం చేశారు. ఇలా మొదలైన పరిపాలనతో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు తన ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేశామని ఈనెల 23 సాయంత్రం ప్రియతమ ముఖ్యమంత్రి ట్విటర్ ద్వారా చేసిన ప్రకటన అక్షర సత్యం. మరోసారి తెలుగు ప్రజలకు సేవచేయడానికి ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 175 గెలుచుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్న జగన్ మాటలు వైఎస్సార్సీపీ ఆత్మవాశ్వాసాన్ని మాత్రమేగాక క్షేత్రస్థాయిలో పాలకపక్షానికి ప్రజల అనుకూల స్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఏ ప్రభుత్వమైనా ప్రజల్లో వ్యతిరేకతను, అసంతృప్తిని ఎదుర్కొంటుందని. అలాంటిది ఏపీలో 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాష్ట్ర సర్కారు పాలనపై జనామోదం నిరంతరం వ్యక్తమౌతూనే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపే అధికారంలోకి వచ్చాక జరిగిన పంచాయితీ, పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో, శాసనమండలికి జరిగిన అన్నిరకాల ఎన్నికల్లో జనం తమ పాలకపక్షానికి నీరాజనం పట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జయాపజయాలపై కన్నా అన్ని వృత్తులు, రంగాల్లో ఉన్న ప్రజల ఆయురారోగ్యాలకే ప్రాధాన్యం ఇస్తూ అమలుచేస్తున్న పథకాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలను నగదు బదిలీ ప్రక్రియ ద్వారా అమలు చేయడం వల్ల అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా పోయింది.

# తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో కొత్తదనం లేదు: సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఎటువంటి కొత్తదనం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జ ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.2014లో ఏ హామీలనైతే చేస్తానని, ప్రజలను నమ్మించి అధికారంలో వచ్చిన చంద్రబాబు ఇప్పుడు అవే వాగ్దానాలు చేస్తున్నారన్నారు.అయిదేళ్ళ తన పదవి కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబు ఇప్పుడు కొత్త నాయకుడి మాదిరిగా పాత కబుర్లు్ల నూతనంగా చెబుతున్నారన్నారు.మహిళలకు,రైతులకు డ్వాక్రా రుణాల మాఫీలో విఫలమైన చంద్రబాబు తాను అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఏంచేసాడో చెప్పాలన్నారు.సోమవారం మీడియాతో మాట్లాడుతూ పేదలకు ఇంగ్లీష చదువు ఉండకూడదు,ఇళ్ళు ఇవ్వకూడదు,వారు ఆర్ధికంగా నిలబడకూడదనే లక్ష్యంతో చంద్రబాబు గత నాలుగేళ్ళగా అనేక సంక్షేమ పథకాలకు న్యాయస్ధానాల పరంగా ఎంత ఇబ్బంది కలిగించారో ప్రజలకు తెలుసునన్నారు.పేదలను ధనవంతులను చేస్తానంటూ బురిడి కబుర్లు చెబుతున్నాడనా ్నరు.అమరావతిలో పేదలుంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని వాదించిన చంద్రబాబు ఓట్లు కోసం ఇప్పుడు మాటలు మారుస్తున్నాడన్నారు.ఓట్ల బిచ్చగాడిలా పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన మొదటి సారి మేకప్ వేసుకున్న నటుడి మాదిరిగా ఉన్నాడన్నారు.చంద్రబాబు మహానాడు ప్రసంగానికి,మేనిఫెస్టో ప్రకటిస్తు ్తంటే కనీస స్పందన రాలేదన్నారు.ఆయన పార్టీ కార్యకర్తలే ఆయనను నమ్మడం లేదన్నారు.చంద్రబాబు మానిప్యులేటర్ అన్నారు.తమ ప్రభుత్వం అన్ని వాగ్దానాలను నేరవేర్చిందన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.సీపీఎస్,ఓపీఎస్‌కు మధ్యే మార్గ ం ఆలోచన చేస్తున్నామన్నారు. వారికి నచ ్చవిధంగా పెన్షన్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. 2024లోను,2029లో ప్రజలు వాగ్దానాలు అమలు సంక్షేమం పట్ల అత్యంత గౌరవభావం ఉన్న సీఎం జగన్‌నే మళ్ళీ,మళ్ళీ గెలిపిస్తారన్నారు.తమ ప్రభుత్వం ఇప్పటికే యువతకు,మహిళలు, విద్యార్ధినిలకు,అణగారిన వర్గా ల అభ్యుదయం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు.ప్రతి పథకాన్ని అత యంత పారదర్శకంగా అవినీతికి తావులేకుండా అమలు చేసో ్తందన్నారు.



# టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను చించి చెత్తబుట్టలో వేసిన మంత్రి జోగిరమేష్

**విజయవాడ,మే29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెసో ్టను ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి చించి చెత్తబుట్టలో వేసారు.సోమవారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీడీపీ ఎన్నికల ప్రణాళికపై జోగి రమేష్ మాట్లాడుతూ తీవ్ర స్ధాయిలో చంద్రబాబుపై మండిపడ్డారు. మేనిపెస్టో మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.ఆయన చరిత్రే నకిలీదన్నారు.ఆల్ కాఫీ బాబు,నకిలీ బాబుకు 2024లోను ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు.పొత్తులు లేకుండా ఎన్నికలు వెళ ్ళలేని పిరికితనం చంద్రబాబులో ఉందన్నారు.డర్టీబాబు,టిష్యూ మేనిఫోసోంటంట అంటూ ఆవేశపడ్డారు.ఆ ఉద్వేగంలోనే ఆయన టీడీపీ మేనిఫెస్టో ముక్కలు,ముక ్కలు చించేసి డెస్ట్‌బిన్ వేసారు.టీడీపీ 2014 ఎన్నికల వాగ్దానాలు చేసి గాలికోదేలాసాడు,వాటిలో 10 వాగ్దానాలను నేరవేర్చలేదన్నారు.14 ఏళ్ళు అధికారంలో ఉండి చంద్రబాబు చేయలేని అభివృద్ధిని కేవలం నాలుగేళ్ళలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేసి చూపించారు. వచ్చే ఎన్నికల్లోను సింగిల్‌గానే పోటీ చేస్తాం,పోత్తులు లేకుండా చంద్రబాబు ఎన్నికలకు వెళ్ళగలరా అని ప్రశ్నించారు.పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే,ఇళ్ళ స్ధలాలు ఇస్తుంటే,నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే ,వాలంటరీ వ్యవస్ధ ఏర్పాటు చేస్తే తట్టుకోలేని చంద్రబాబు. కోర్టు ద్వారా వాటిని అడ్డుకోవాలని ప్రయత్నించి భంగపడిన చంద్రబాబు.ఇప్పుడు పేదరిక ం గురించి మాట్లాడటం చోద్యంగా ఉందన్నారు.పేదరికం నిర్మూలించే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉందన్నారు.పేదలకు మనిషి జగన్ అన్నారు.చంద్రబాబు అబద్దాలు,పేదలను,బీసీలను మోసం చేసే పనులు మానుకొకుంటే ఆయన కరకట్ట మీద ఇంటి వెళ్ళి నిలదీస్తానన్నారు.




# మార్గదర్శి ఆస్తులు రూ.792కోట్లు అటాచ్ చేసిన ఎపి సిఐడి

**విజయవాడ, మే29, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ మార ్గదర్శి సంస్థపై దూకుడు పెంచింది.ఈ సంస్థకు చెందిన రూ.793 కోట్లు విలువైన ఆస్తులరు అటాస్ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ఏపీ సీఐడీ వెల్లడించింది.భారీగా నగదు, బ్యాంకు ఖాతాల్లో నిధులు, మ్యూచువల్‌ఫండ్‌లో డిపాజిట్లును అటాచ్ చేసింది.మార్గదర్శిలో నిధుల మళ్ళింపు, చట్ట వ్యతిరేకత స్కీమ్‌ల నిర్వహణ, చందా దారుల నిధలు చెలి ్లంచకపోవడబ వంటి అక్రమాలను గుర్తించినట్లు సీఐడీ ప్రకటించిది. మార్గదర్శిల ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్. ఫోర్‌మెన్.అడిటర్లు కుట్రతో నేరానికి పాల్పడినట్లు పేర్కొంది. మార్గదర్శి చిట్స్ ద్వార సేకరించిన డబ్బును హైదారాబాద్ కార్పోరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచ్యువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వెల్లడించింది.

# జగనన్నతో చెబుదాంలో సమస్యలను సత్వరం పరిష్కరించాలి!
## ప్రతి సమస్య సొంత సమస్యగా చూడాలి ఎంపిడిఓలు, తహశీల్దార్ల టెలికాన్ఫరెన్సులో ఆర్‌డిఓ

**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నతో చెబుదాంలో ప్రజలు విన్నవించే సమస్య పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని,మళ్ళీ మళ్ళీ చెప్పించుకోకూడదని శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ కె.యస్, రామారావు అన్నారు. సోమ వారం ఆయన శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ పరిధిలోని తహ శీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫ రెన్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. ప్రతి పంచాయతీ,సచివాలయ పరిధిలోని ఉద్యోగులు ప్రజలు అందించే సమస్య లపై సత్వర పరిష్కారానికి చొరవ చూపాల న్నారు.శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని ఎంపిడిఓల పనితీరు శ్రీకాళహస్తి మున్సిపల్ పనితీరు ఆశాజనకంగా లేదని ఆర్‌డిఓ రామారావు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తొట్టంబేడు మండల ఎంపిడిఓ మాటలు కాకుండా చేతల్లో పరిష్కారాలు చూపాలన్నారు. మళ్ళీ మళ్ళీ తమ వద్ద చెప్పించుకోకూడదన్నారు. అలాగే రేణిగుంట తహశీల్దార్ తమ మండల పరిధిలో ఉన్నత స్థాయి టీం పరిశీలనకు వచ్చినపుడు తమకు సమాచారం అందించాలని ఆర్‌డిఓను కోరారు. దానికి స్పందించిన ఆర్‌డిఓ మాట్లాడుతూ సమస్యలను ప్రజలు విన్నవించినపుడు క్షేత్ర స్థాయిలో పరిష్కరిస్తే తాము ఉన్నత స్థాయి కమిటిని ఎందుకు వంవుతామని ప్రశ్నించారు. అయితే కమిటి వచ్చినవ్వడు రాబోవు రోజుల్లో ఆయా మండల తహశీల్దార్లకు, ఎంపిడిఓలకు సమాచారం అందిస్తామని వివరించారు. ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రజలు విన్నవించే సమస్యపై పరిశీలన, పరిష్కారం ఉండాలన్నారు. ప్రజల ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కారానికే ముఖ్యమంత్రి విన్నూత్నంగా ‘జగనన్నకు చెబుదాం’ కార్యక్రమాల్ని రూపొందించారన్నారు .ఇందులో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ప్రజలు వివరించినపుడు మీ పరిధిలో పరిష్కారం కానపుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భూ సమస్యలు అత్య ధికంగా ఉన్నా యని వాటి పరి ష్కా రానికి అవ సర మైతే సర్వే య ర్లను పంపు తామన్నారు. ప్రతి మండలంలో భూసమస్యల పరిష్కారానికి సర్వేయర్లు చొరవ చూపాలన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముఖ్యంగా హౌసింగ్ సమస్య చోటు చేసుకుందన్నారు. తొట్టంబేడు,శ్రీకాళహస్తి మున్సిపాలిటిల్లో హౌసింగ్ అమలు నత్తనడక నడుస్తుందని ఆర్‌డిఓ టెలికాన్ఫరెన్సులో అసంతృప్తి వ్యక్తం చేసారు. గృహనిర్మాణానికి చిన్న చిన్న సమస్యలు సిమెంటు, ఇసుక, కమ్మిలాంటి సమస్యలున్నా యని వాటిని పరిష్కరించుటకు స్థానిక అధికారులు కృషి చేయాలని ఆర్‌డిఓ సూచించారు.మళ్ళీ మళ్ళీ తన వద్ద చెప్పించుకునే పరిస్థితి కల్పించవద్దన్నారు. ‘జగనన్నకు చెబుదాం’కార్యక్రమాల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించబడకపోతే ఆయా ప్రాంతాల్లో సిబ్బంది ఇబ్బంది పడతారని సునిశితంగా హెచ్చరించారు.ఇక ఆయా మండలాల్లో జర్నలిస్టుల సమస్యల్లో ముఖ్యమైనది ‘ఇంటినివేశన స్థలాలు’ కాబట్టి ఆయా మండలాల్లో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ఇంటి నివేశన స్థల పట్టాలతో పాటు గృహనిర్మాణాల్లో కూడా పొందుపరచాలని మండల రెవెన్యూ అదికారులకు ఆదేశించారు.




# రాష్ట్రంలో ఆదాయంలేని రైల్వే స్టేషన్ల మూసివేత

**గుంతకల్లు రైల్వే, మే 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సంఖ్య తగినంతగా లేక పోవడంతోపాటు ఆదాయం లేనందున ఆయా రైల్వే స్టేషన్లను మూసివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-గూడూరు సెక్షన్‌లో కొలనుకొండ, విజయవాడ-దువ్వాడ రైల్వే స్టేషన్‌లో, విరవల్లి, ఉంగుటూరు, బ్రహ్మగూడెం, బాలభద్రాపురం, తిమ్మాపురం, అలాగే విజయవాడ-నర్సాపూర్ సెక్షన్‌లో చింతపర్రు రైల్వేస్టేషన్లను మూసివేస్తున్నా మన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో టీచింగ్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ

**విజయవాడ,మే29, ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖ పరిధిలోని సమగ్రశిక్షా సొసైటీ నిర్వహించే రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన మొత్తం 1358 మంది టీచింగ్ సిబ్బందిని ఈ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది.ఆ మేరకు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 30 నుంచి జూన్ 4వ తేది ఇంచుమించు అర్ధరాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటారు.కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 92 ప్రిన్సిపాల్ పోస్టులు, 846 పోస్టు గ్రాడ్యుయేట్ టీచరు పోస్టులు 374 సీఆర్టీ పోస్టు 46 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఆయా ఉద్యోగాలను అనుసరించి డిగ్రీ,పీజీ,బీఈడీ,బీపీఈడీ కనీస ఉత్తీర్ణను అభ్యర్ధులు కలిగి ఉండాలి.18 నుంచి 42 ఏళ్ళ వరకు వయోపరిమితి ఉంటుంది.ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అయిదేళ్ళు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడేళ్ళు, దివ్యాంగులకు 10 ఏళ్ళు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ప్రిన్సిపాల్స్‌కు రూ.34,139లు, సీఆర్టీలకు రూ.26,759లు,పీజీటీలకు రూ.26,759,పీఈటీలకు రూ.26,759 చొప్పున నెల వారి గౌరవ వేతనాన్ని అందిస్తారు.దరఖాస్తు రుసుము రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# కావలి పంచాయతీరాజ్ కార్యాలయంపై ఏసిబి దాడులు
## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

**కావలి(నెల్లూరు), మే 29 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై ఏసిబి అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్‌కుమార్ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. కావలిలో ఏసిబి దాడులు అన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో ఒక్కసారిగా అవినీతి అధికారులు ఉలిక్కిపడ్డారు.కొన్ని కార్యాలయాలలో పనిచేస్తున్న పలువురు అధికారులు పరారయ్యారన్న ప్రచారం జోరుగా సాగింది. కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై జరిగిన ఆకస్మిక దాడుల వివరాల్ని ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్ తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంకు చెందిన కాంట్రాక్టర్ మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు ఏసిబి అధికారులు వలపన్ని లంచం తీసుకుంటుండగా కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్ పట్టు బడ్డాడు. గుడ్లూరు మండలంలో 40 లక్షలతో గ్రామ సచివాలయం, 21 లక్ష 40 వేల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, 17 లక్షల పైచిలుకు వ్యయంతో వైఎస్ ఆర్ విలేజి క్లినిక్ నిర్మాణాలు కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. బిల్లుల కోసం కాంట్రాక్టర్ మాధవరెడ్డి కార్యాలయ అధికారుల చుట్టు తిరుగుతున్నాడు. నెల్లూరుకు చెందిన సి.హెచ్.మనోజ్‌కుమార్ పది నెలల క్రితమే ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడంలో పై అధికారులు ముడుపులు ఇస్తేనే చెల్లింపులు చేయమన్నారో తెలియదు కానీ 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఈ ఉద్యోగి మనోజ్‌కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి



అధికారులకు పట్టుబడ్డాడు. దీంతో ఈ కార్యాలయంలోని ఉద్యోగులు ఒక్కసారిగా భీతిల్లిపోయారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్‌తో పాటు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు రమేష్‌బాబు, కిరణ్, వేణు, జి.ఎల్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఏసిబి అధికారులు అక్కడికక్కడే విచారణ చేపట్టారు.ఈ లంచం ఎవరు తీసుకోమంటే తీసుకున్నావు అన్న వివరాల్ని సేకరించడంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులను విలేకర్లు మాట్లాడారు. కావలి పట్టణంలోని పలు కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు యథేచ్ఛగా లంచాలు తీసుకుంటుంటే కనపడలేదా, పట్టిస్తేనే పట్టుకుంటారా అన్న ప్రశ్నలకు ఏసిబి అధికారులు సమాధానం దాట వేశారు.

# ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను తుంగలో తొక్కిన మోడీ!
## వివేకా హత్య కేసులో జగన్ పాత్ర తేలిపోయింది - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 29 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను మోడీ తుంగలో తొక్కారనడానికి నిదర్శనమే నిన్నటి రోజున పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ మండిపడ్డారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం సిగ్గుచేటన్నారు.బిజెపి నేతలు మూఢ విశ్వాసాలను ప్రగాఢంగా నమ్ముతారు కాబట్టే రాష్ట్రపతి ముర్ముకు ఐదవతనం లేని కారణంగా ఆహ్వానించి ఉండరని అనుమానం వ్యక్తంచేశారు.పార్లమెంట్ సభ్యులందరూ కలిసి ఎన్నుకున్న దేశ అధ్యక్షురాలిని పిలవకపోవడం దారుణమని,దీనిపై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆదేశిక సూత్రాలను,రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తున్న మోడీకి కర్ణాటక తరహాలో బుద్ధి చెప్పే రోజులు త్వరలో ఉన్నాయన్నారు.ఆదివాసీ మహిళ అయిన ఒక రాష్ట్రపతిని మోడీ అవమానించారని,దీనిని 22 రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయని అన్నారు.సిబిఐ,న్యాయస్థానాల పరువు దిగజార్చే విధంగా మోడీ పదవులు అంటగడుతున్నారని,దీనికి ఉదాహరణ బిజెపికి అనుకూలంగా ఉన్న కర్ణాటక డిజిపికి సిబిఐ డైరెక్టర్ పదవి ఇవ్వడమేనని దుయ్యబట్టారు.దేశంలోని బిజెపి శక్తులను ఏకంచేసి మోడీని గద్దె దింపడమే




అక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తామని,జూలైలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సిగ్గు విడిచి మోడీ కాళ్ల ముందు మోకరిల్లుతున్నాడని ధీత్కరించారు.తనపై ఉన్న సిబిఐ కేసులు,కోర్టు గొడవల పరిష్కారం కోసమే జగన్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని అన్నారు.వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో ఆయన మరణ వార్త బాహ్య ప్రపంచానికి తెలియక ముందే జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని సిబిఐ కోర్టుకు నివేదిక సమర్పించిందని, దీంతో జగన్ పాత్ర తేలిపోయిందని పేర్కొన్నారు.తక్షణం జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా,తన సిఎం పదవికి రాజీనామా చేసి సిబిఐ విఛారణకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు.

# పండుగలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

## అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్, అధికారులు

**సంగారెడ్డి బ్యూరో, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆవతరణ దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు అట్టహాసంగా నిర్వహించతలపెట్టిన రాష్ట్రఆవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరిం చుకుని సోమవారం సచివాలయం నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లు సన్నద్ధత గురించి జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి శాఖల వారీగా ఫ్లెక్సీలు, కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవాల మొదటి రోజు జూన్ 2న మొదటగా అమరవీరుల స్తూపాల వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించాలని, ఉదయం 9 గంటలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలకు సంబంధించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని సిఎస్‌కు తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి రమణకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌ఓ నగేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ సాకారం కాని తెలంగాణ స్వప్నం

## కెసిఆర్ పాలనలో రాష్ట్రం నలిగిపోయింది

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చిన స్వప్నం ఇంకా సాకారం కాలేదని, కెసిఆర్ పాలనలో తెలంగాణ నలిగిపోయిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, సంగిశెట్టి జగదీష్, సమీరుల్లాలతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావ కార్యక్రమ నిర్వహణ కోసం కమిటీలు వేస్తున్నామన్నారు. జూన్ 2న తెలంగాణలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని టిపిసిసి నిర్ణయం తీసుకుందన్నారు. అమరవీరుల స్థూపం నుంచి గాంధీభవన్ వరకు భారీ ర్యాలీని చేపడుతున్నామన్నారు. తెలంగాణ ఎవరివల్ల వచ్చిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. తెలంగాణ ఎలా మోసపోయిందో ప్రజలకు వివరించేలా కాంగ్రెస్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలంగాణ కోసం కష్టపడ్డ ఎంపిలకు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు జూన్ 2 గాంధీభవన్‌లో సన్మానం చేపడుతున్నట్లు తెలిపారు. కెసిఆర్ కుటుంబానికి తప్ప ఉద్యమకారులకు ఉద్యోగాలు దక్కలేదన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలు ఇంకా సహాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన వాళ్లు కెసిఆర్ కేబినెట్‌లో ఉన్నారన్నారు. బంగారు తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతు న్నాయన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కెసిఆర్ ప్రజలందరికి మోసం చేశాడనన్నారు. కెసిఆర్‌కి ఓటేస్తే తెలంగాణ భూములు ఆక్రమించుకున్నారన్నారు. డికె శివకుమార్, షర్మిల కలవడం మంచి పరిణామం అని, సెక్యులర్ పార్టీలు ఎవరైనా కాంగ్రెస్ నేతలను కలవవచ్చునని ఆయన అన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పిజి ఇసెట్-2023 పరీక్షలు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలు జూన్ 1 వ తేది వరకు జరగనున్నాయి. మొదటి రోజు జరిగిన పరీక్షకు ఉదయం సెషన్‌లో 6054 మందికి గానూ 5820 మంది(96.13శాతం) హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కు 4597 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4046 మంది(88.01శాతం) హాజరైనట్లు పీజీఈసెట్-2023 కన్వీనర్ డాక్టర్ బి రవీంద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగనున్నాయి.

# ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద దొంగల ముఠాపై పోలీసుల కాల్పులు

**నిజామాబాద్, మే 29, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద పోలీసులు దొంగల ముఠా నుంచి రక్షణ కోసం కాల్పులు జరపడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత ఏర్పడింది. కొంతసేపటి వరకు ఏమి జరిగిందో అర్థం కాక ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వారు ఆందోళనకు గురయ్యారు. దొంగల ముఠా పయనిస్తున్న కారుతో పోలీసు వాహనాన్ని ఢీకొని వెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంతరాష్ట్ర ముఠాను పట్టుకోవడానికి కాపుకాచి ఉన్న పోలీసులపైకి ముఠా పయనిస్తున్న కారు దూసుకురావడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చింది. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ కాయిల్ వైర్లను దొంగల ముఠా చోరీకి పాల్పడింది. అంతర్జాతీయ స్థాయి ముఠా ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించి వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న సిసి పుటేజీలను పరిశీలించారు. ఈ క్రమంలో ఈ దొంగల ముఠా ఇందల్వాయి మీదుగా వెళుతున్నట్లు స్పష్టమైన సమాచారం వారికి లభించింది. దీనితో వెంటనే ఇందల్వాయి, దర్పల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు, ఇందల్వాయి ఎస్ఐ నరేష్, దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డిలు తమ సిబ్బందితో ఇందల్వాయి టోల్‌గేటు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో దొంగముఠా అక్కడకి చేరుకుంది. పోలీసులు తనిఖీలు చేస్తున్న విషయాన్ని గ్రహించి అక్కడి నుంచి పారిపోయే యత్నం చేశారు. ఈ సమయంలో వారిని పట్టుకోవడానికి ముందుకు వచ్చిన దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి వాహనాన్ని ఢీకొన్నారు. అనంతరం ఎస్ఐని సైతం వాహనంతో ఢీకొట్టడానికి ప్రయత్నించడంతో ఆత్మరక్షణ కోసం గాలిలో కాల్పులు జరిపారు. దొంగలు తప్పించుకుని అతివేగంతో అక్కడి నుంచి పారిపోయారు. అంతరాష్ట్ర ముఠాపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సమాచార కమిషన్‌ను పునరుద్ధరించి..

# చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లను తక్షణమే నియమించాలి

## సిఎస్ శాంతికుమారిని కోరిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను వెంటనే పునరు ద్ధరించాలని, ఏళ్ల తరబడి ఖాళీగా వున్న చీఫ్ కమిషనర్, కమిషనర్ల పోస్టులను అర్హులైన వారితో వెంటనే భర్తీ చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేర కు సంస్థ కార్యదర్శి ఎం.పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి సోమవారం లేఖ రాశారు. పాలనలో పారదర్శకత కోసం 2005లో కేంద్ర ప్రభుత్వం సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాలలో ఇది అమలయ్యేలా ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలలో ఒక చీఫ్ కమిషనర్, పది మందికి తగ్గకుండా కమిషనర్లను ప్రభుత్వాలు నియమించాయని ఆయన తెలిపారు. తెలంగాణ వరకు వస్తే రెండేళ్ల క్రితం చీఫ్ కమిషనర్ పదవీ విరమణ చేయగా ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవరినీ నియమించలేదని, ఇదే సమయంలో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో మిగతా ఐదుగురు కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో సమాచార కమిషన్ కార్యాలయం పూర్తిగా మూతపడిందని పద్మనాభ రెడ్డి తెలిపారు.

దీనిపై ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ గత ఏడాది డిసెంబర్ నెలలోనే సర్కారుకు లేఖ రాసి సమాచార కమిషన్ పూర్తిగా మూతపడకుండా చూడాలని కోరడం జరిగిందని, అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన వెల్లడించారు.

2023 ఫిబ్రవరి నాటికి కమిషన్ వద్ద 9244 అప్పీళ్లు పెండింగ్‌లు వున్నాయని, దీంతో పాటు ప్రతీనెల 650 అప్పీళ్లు సమాచార కమిషన్‌కు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇదే సమయంలో సర్కారు జారీచేస్తున్న ముఖ్యమైన జిఓలు వెబ్‌సైట్‌లో వుంచడం లేదని, దీంతో ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు తెలియడం లేదని, దీనివల్ల పారదర్శకత లోపించి ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ సమాచార కమిషన్ వుండివుంటే ప్రభుత్వ విభాగాల్లో అవినీతి, బంధుప్రీతి కొంతరకైనా తగ్గే వీలుండని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సర్కారీ విభాగాల్లో జరుగుతున్న విచ్చలవిడి అవినీతి, బంధుప్రీతితో పాటు జవాబుదారితనం లేకపోవడం వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార కమిషన్‌ను వెంటనే పునరుద్ధరించాల్సి న అవసరం వుందని ఆయన తెలిపారు. దీనిపై వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని ఆయన కోరారు.

# బంగారం షాప్‌లో చోరీ కేసు నలుగురి అరెస్టు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మే 29, ప్రభాతవార్త:** సికిందరాబాద్ పాట్ మార్కెట్ బంగారం దుకాణంలో జరిగిన దోపిడీ ఘటనలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిసింది. ఇన్‌కమ్‌టాక్స్ అధికారుల ముసుగులో దొంగతనానికి పాల్పడిన నిందితులు జాకీర్, రహీం, ప్రవీణ్, అక్షయ్‌లను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మార్కెట్ పోలీసులు అరెస్టుచేసి విచారిస్తున్నట్లు తెలిసింది. నిందితులంతా మహారాష్ట్రకు చెందిన వారని పోలీసులు తెలిపారు. వారికోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇంటిదొంగల సహకారంతోనే చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు వివిధ కోణాల్లో వివరాలు సేకరిస్తున్నారు. దుకాణాల యజమానులు, అందులో పనిచేస్తున్న సిబ్బంది ఫోన్ కాల్స్ డాటాను సేకరిస్తున్నట్లు తెలిసింది. చోరీకి పాల్పడిన నలుగురి నింది తుల ను ఉత్తర మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 అడ్మిట్‌కార్డులు విడుదల

## జూన్ 4న రెండు సెషన్లలో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన (జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023కి సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో పొందుపర్చినట్టు ఐఐటీ గువాహటి ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఐఐటీ గువాహటి అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు 1.90 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు అధికారులు ప్రకటించారు. ఇందులో 1.46 లక్షల మంది బాలురు ఉండగా.. 44వలే మంది బాలికలున్నారు. పరీక్షను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్షను జూన్ 4న ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు .. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులకు పరీక్ష నిర్వహించిన అనంతరం జూన్ 9న అభ్యర్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు. అలాగే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ కీని 11న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. జూన్ 18న ఫలితాలను విడుదల చేయడానికి అధికారులు ప్రణాళికను రూపొం దించు కున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యా ర్థులు ఉండే అవకాశం ఉంటుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత



జి-20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశ ఏర్పాట్లపై డిజిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డిజిపి అభిలాష్ బిస్త్. చిత్రంలో శాంతిభద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్ జైన్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి తదితరులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** జూన్ నాలుగు, ఐదు, ఆరవ తేదీల్లో శివార్లలోని హెచ్ఐసిసిలో జరగనున్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భద్రతా ఏర్పాట్లపై పోలీసు సహా ఇతర సర్కారీ విభాగాల అధికారులు సోమవారం భేటీ అయ్యారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ భేటీకి పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్ అధ్యక్షత వహించారు. ఇందులో శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి సహా పాస్ పోర్టు, సహస్ర సీమా దళ, ఐబి, కస్టమ్స్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిలాష్ బి స్త్ మాట్లాడుతూ కేంద్రంతో పాటు రాష్ట్ర సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి..20 హెల్త్ వర్కింగ్ కమిటీ సమావేశానికి భారీ భద్రత కల్పించనున్నట్లు తెలి పారు. ఇందుకోసం హెచ్ఐసిసిలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూంను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంగా ముందుకు సాగాలని ఆమె కోరారు.

# కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికెతో వైఎస్ షర్మిల రెండోసారి భేటీ



**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** కర్ణాటక ఉపముఖ్య మంత్రి డికె శివకుమార్‌తో వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. సోమవారం ఉదయం బెంగుళూరు శివకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని రావడానికి ఎంతో కష్టపడ్డారని, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని షర్మిల డికెను అభినం దించారు. మహానేత వైఎస్సార్‌తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా డికె గుర్తుచేసుకున్నారు. ఇటీవల డికె శివకుమార్ జన్మదినం సందర్భంగా షర్మిల కలిసి శుభాకాంక్షలు తెలిపింది. షర్మిల కాంగ్రెస్‌కు వెళ్తారన్న ప్రచారం జోరుగా జరుగుతున్న నేపథ్యంలో డికెతో తరుచుగా భేటి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా డికె ద్వారానే షర్మిల కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారంటూ వార్తలు గుప్పుమంటున్నాయి.

# రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా?

## ● కేంద్రం తీరుపై మంత్రి కెటిఆర్ ధ్వజం

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** కేంద్రం రెజ్లర్ల విషయంలో వ్యవహరిస్తున్న తీరుపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లను అరెస్టు చేయడంపై మంత్రి కెటిఆర్ స్పందించారు. రెజ్లర్లకు మంత్రి మద్దతు ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. రెజ్లర్ల తీరుపై ఢిల్లీ పోలీసులు తీరును తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ వేదికపై దేశ ఖ్యాతిని చాటిన రెజ్లర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు పట్ల ఈ విధంగా ఎందుకు ప్రవర్తించాల్సి వచ్చిందో కేంద్ర మంత్రులు ఎవరైనా వివరణ ఇవ్వగలరా? అంటూ ప్రశ్నించారు. రెజ్లర్లకు దేశ ప్రజలకు మద్దతుగా నిలవాలని, వారికి మనందరం గౌరవం ఇవ్వాలంటూ ట్విట్టర్ వేదికగా కోరారు.

**మహిళా రెజ్లర్లపై దాడి అమానుషం: సిపిఐ నేత కూనంనేని**

తెలంగాణ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆదివారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై పోలీసులు దాడి చేయడం అమానుషమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. అక్రంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ రాజధానిలోని జంతర్‌మంతర్ దగ్గర దేశానికి ఎన్నో పతకాలు సాధించి కీర్తి సంపాదించి పెట్టిన మహిళా రెజ్లర్లపై రెజ్లర్ల శిక్షణా విభాగానికి చీఫ్‌గా వ్యవహరిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైగింక వేధింపులకు పాల్పడుతున్నారని.. గత 35 రోజులుగా రెజ్లర్లు తమ నిరసన తెలపుతున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ఎంపీని అరెస్టు చేయకపోవడం మహిళల పట్ల బీజేపీకి ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందన్నారు. నూతన పార్లమెంటు ప్రారంభోత్సవం జరుపుకుంటూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై అరాచక పద్ధతుల్లో దాడి చేయడం అమానుషమన్నారు. బేటీ బచావో.. బేటీ పడావో అంటూనే మహిళలను భక్షిస్తున్నారని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు క్షమాపణ చెప్పాలని.. బ్రిజ్ భూషణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు.

# టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని నియమించిన రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారు. ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుందని ప్రకటించారు. కమిటీకి చైర్మన్‌గా టిపిసిసి సీనియర్ వైస్ ప్రసిడెంట్ నిరంజన్, కన్వీనర్‌లుగా రాజేష్‌కుమార్, సభ్యులుగా రామచంద్రారెడ్డి, నరేంద్ర తన్నీర్, మహ్మద్ వాజీద్‌హుస్సేన్, రామకృష్ణలు ఉన్నారు.

# నాకే రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు!

## పొంగులేటి, జూపల్లిపై బిజెపి ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నుంచి బహిష్కృత నేతలు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు బిజెపిలో చేరే అంశంపై బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం నగరంలో ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలన సందర్భంగా కార్యక్రమంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి, జూపల్లిలు బిజెపిలో చేరడం కష్టమే అన్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉందని, బిజెపి బలంగా లేదు. పొంగులేటి, జూపల్లితో రోజు మాట్లాడుతున్నానని అయితే వారు నాకు రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారన్నారు. ఇప్పటి వరకు వారు కాంగ్రెస్ పార్టీలో చేరకుండా మాత్రమే ఆపగలిగాను అన్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఇప్పటికీ కమ్యునిస్టు ఐడియాజీ ఉన్న జిల్లా ఖమ్మం అన్నారు. దేశానికి కమ్యునిస్టు సిద్దాంతం నేర్పిన గడ్డ తెలంగాణ అన్నారు. ఖమ్మంలో వామపక్షాలు, టిడిపి సహా అన్ని పార్టీలు ఉన్నాయన్నారు. ప్రియాంకగాంధీని అప్పట్లో పొంగులేటి కలిసారని, అంతకుముందే తాను ఖమ్మం వెళ్లి పొంగులేటితో చర్చించినట్లు తెలిపారు. కానీ వారు రివర్స్‌లో మాట్లాడుతున్నారన్నారు.



ఐక్యతను చాటుతున్న మాల సంఘాల నేతలు. చిత్రంలో జి.చెన్నయ్య తదితరులు

# 'మాలల భవన్'ను నిర్మించాలి

## 5 ఎకరాల భూమి కేటాయించాలి: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సబ్బండ కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం 'మాలల భవన్' నిర్మించకపోవడం అన్యాయమని నూతనంగా ఎన్నికైన మాలల జెఎసి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మాలల భవన్‌కు 5 ఎకరాల భూమిని, నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎసి గార్డ్స్‌లోని వేటూరి టవర్స్‌లో మాల సంఘాల నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ 125 అడుగుల ఎత్తుగల రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రతిష్ఠించడం, తెలంగాణ రాష్ట్ర సచివాలయంకు అంబేద్కర్ పేరు నామకరణం చేయడం, దళితుల సంక్షేమం కోసం 'దళిత బందు' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాల సంఘాల జి.చెన్నయ్యను మాలల జెఎసి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. వర్కింగ్ ఛైర్మన్‌లుగా బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, మట్టుపల్లి సుబ్బారాయుడు, గద్ద శ్రీనివాస్, గోపాజు రమేష్, కావలి అనంతరాములు, పుణ్య భానుప్రకాష్, మంచాల లింగస్వామి, పేరోజి మహేశ్వర్‌ను ఎన్నుకున్నారు. తనను జెఎసి ఛైర్మన్‌గా ఎన్నుకున్నందుకు మాల సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అమరవీరులను కించపరిచేలా ఆర్థికమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్ మే 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు మాట్లాడిన మాటలు అమరవీరులను కించపరిచేలా ఉన్నాయని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుల నిరంజన్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలగాణ ఏర్పాటుకు మూలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరుపున 20 రోజులు పాటు ఆవిర్భావ వేడుకలు జరుపుతున్నట్లు వెల్లడించారు. బిఆర్ పార్టీ కెసిఆర్ పాలనలో ఏ విధంగా ఫెయిల్ అయిందో ప్రజలకు వివరిస్తామన్నారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద వేలాది మందితో నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే వాటి గురించి ప్రజలల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇప్పటికే రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ ప్రకటించనున్నట్లు తెలిపారు. చరిత్ర అనేది బయటకు రాకుండా కెసిఆర్ వల్లనే తెలంగాణ వచ్చిందనేది ప్రజలకు తప్పుగా తెలుపుతున్నారన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో ప్రజలను ఎలా మోసం చేసేశాడనేది ఈ 20 రోజుల్లో తీసుకుని వెళ్తామన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినంది కాంగ్రెస్ పార్టీ అన్నారు. బిఆర్ నాయకుల వితండ వాదలు వాదనలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాధికారంతోనే సామాజిక అభివృద్ధి

## బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 29, ప్రభాతవార్త:** దళిత, గిరిజన, వెనుకబడిన అన్ని కులాలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధికారం సాధించాలని, రాజ్యాధికారంతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ అన్నారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో దళితబందు కొరకు ఎస్సీ 57 ఉపకులాల లొల్లి పేరుతో తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి బిఎస్పీ నేత ఆర్.ఎస్.ప్రవీణ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

వారు మాట్లాడుతూ జనాభాలో పదిశాతం ఉన్నవాళ్లు పాలిస్తూ ఉంటే తొంభై శాతం ఉన్న బహుజనులు అణచివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం అడగాల్సింది దళితబంధు కాదని, రాజ్యాధికారం కోసం పోరా డాలని, ఉపకులాల నుండి కూడా ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాజ్యాధికా రమే అంతిమలక్ష్యం అన్న అంబేద్కర్ స్ఫూర్తితో ఓటును అమ్ముకోకుండా, మనకు కిరీటంపెట్టే వారికే మన ఓటు వేసుకుని రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు.

ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ టంటం జహంగీర్, ప్రధాన కార్యదర్శి బాణాల మంగేష్ మాట్లాడుతూ దళిత బందు ప్రతి నియోజకవర్గంలో 25 శాతం ఉపకులాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఇవ్వాలని, ఎస్సీ కమీషన్ ఛైర్మన్ ఉపకులాలకు ఇవ్వాలని, గవర్నర్ కోటా కింద ఉన్న ఎంఎల్‌సీ పదవులు ఉపకులాలకు ఇవ్వాలని, 57 ఉపకులాలకు ఐదు ఎకరాలలో భవనం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# తెలంగాణలో ఏం ఒరగబెట్టారని దశాబ్ది ఉత్సవాలు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మే 29, ప్రభాతవార్త:** దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతితో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం జరిపించకుండా ప్రధాని నరేంద్రమోడీ తన ఆధిపత్యాన్ని చెలాయించారని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. దేశంలోని ప్రజాప్రతినిధులను ముచ్చెమటలు పట్టేలా చేస్తున్న మోడీ తన పక్షం కోసమే పాకులాడుతూ తన పార్లమెంట్ సభ్యులను వెనకేసురావడంపై విరుచుకుపడ్డారు. దేశంలో ప్రధాని వ్యవహారం ఇలా ఉంటే ఇక్కడ తెలంగాణలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఏం ఒరగబెట్టాడని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నాడని ప్రశ్నించారు. ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని వృదా చేస్తున్న వైనాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో దశాబ్ది ఉత్సవాలలో హామీలను నెరవేర్చు తున్నట్లుగా ప్రకటించాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. జూన్ నాలుగున ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షమంది సమీకరణతో భారీ బహిరంగసభను నిర్వహించనున్నట్లు చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గడిపె మల్లేష్, జాగీరు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షంతో రైల్వేస్టేషన్‌లోనే

# ధోనీ ఫ్యాన్స్ పాట్లు




### ఈరోజు ఫుల్ వినోదం అని భరోసా ఇచ్చిన ధోనీ

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ తుది మ్యాచ్‌ను వీక్షించేందుకు అహ్మదాబాద్‌చేరుకున్న ధోనీ ఫ్యాన్స్ అనేక పాట్లుపడ్డారు. వర్షం కారణంగా మ్యాచ్‌రద్దుకావడంతో ఫ్యాన్స్ స్టేడియం చుట్టూతా ఉన్న రోడ్లపైనా, రైల్వేస్టేషన్లలోనే పడుకుని వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. తమిళనాడునుంచి గుజరాత్ వచ్చిన ఫ్యాన్స్ అర్ధరాత్రి అర్థాంతరంగా హోటల్స్ వెదుక్కోలేక అనేక తిప్పలు పడ్డారు. అనేకమంది రైల్వేస్టేషన్‌లోనే ఉన్నారు. ప్లాట్‌ఫారాలపై పడుకుని నిద్రపోయారు. ఇవిచూసిన చెన్నై ఫ్యాన్స్ ధోనీపై అభిమానంతోనే వీరంతా అహ్మదాబాద్ వెళ్లి కష్టాలుపడ్డారని భావిస్తున్నారు. దీనిపై టాస్ గెలిచిన అనంతరం ఫైనల్ పరంగా ధోనీ మాట్లాడుతూ మాకోసం ఎంతో కష్టపడ్డారని, మ్యాచ్‌ను వీలైనంతగా ఎంటర్‌టైన్‌చేస్తామని వారికి హామీ ఇచ్చాడు. వర్షం కారణంగా టీమ్ మొత్తండ్రెస్సింగ్‌రూమ్‌కే పరిమితం అయ్యామని, మాకంటే ఎక్కువగా అభిమానులే బాధపడ్డారని ధోనీ అన్నాడు. నిన్నటిమ్యాచ్‌కోసం రాత్రంతా ఎదురుచూసి నిరాశచెందారని, ఈరోజు వారికి ఫుల్ వినోదం అందుతుందని చిన్న నమ్మకమని ధోనీఅన్నాడు. వర్షంకారణంగా అంతరాయంకలిగితే ఐదు ఓవర్ల మ్యాచ్ ఆడే అవకాశాలుంటాయనుకున్నామని, కానీ ఈరోజు 20 ఓవర్ల కోటా గేమ్ జరుగుతున్నదని, అలా అయితేనే టోర్నీకి సరైన ముగింపు ఉంటుందని ఇక క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఫైనల్‌బరిలోకి వచ్చామని అభిమానులకు ధోనీ భరోసా ఇచ్చాడు.

## ఐసిసి అంపైర్లలో కెటిల్‌బరోపై
# ఫ్యాన్స్ ఆగ్రహం

**దుబాయ్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు సంబంధించి అధికారిక జాబితాను అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ సోమవారంప్రకటించింది. జూన్ ఏడునుంచి 11 వరకూ ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగాజరగనున్న ఈ మెగా ఫైనల్‌లో ఆస్ట్రేలియా భారత జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇపుడు ఐసిసి ప్రకటించిన మ్యాచ్ అధికారుల జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ కూడా ఉన్నారు. న్యూజిలాండ్‌కు చెందిన క్రిస్ గాఫనే ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా కొనసాగుతారు. ఇంగ్లండ్‌కే చెందిన రిచర్డ్ కెటిల్‌బరో టివి అంపైర్‌గా పనిచేయనున్నాడు. ఐసిసి ప్రకటించిన ఈ జాబితాలో రిచర్డ కెటిల్‌బరోపేరుచూసి భారత్‌ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఆతడు అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్‌ఓడింది. దాంతోనే ఆతడిని అంపైర్‌గా తీసుకోవద్దని ఫ్యాన్స్ ఐసిసికి సూచించాయి. 2014 టి20 ప్రపంచకప్‌నుంచి 2021 వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ ఓటమి పాలయింది. 2014టి20ప్రపంచకప్ ఫైనల్‌లో రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేయగా ఈమ్యాచ్‌లోధోనీసేన శ్రీలంకజట్టుచేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిచవిచూసింది. తర్వాత 2015 వన్డే వరల్డ్‌కప్‌లోనూ భారత్‌కు ఇదేపరిస్థితి. దీనితో కెటిల్‌బరో ఐరన్‌లెగ్ అంపైరింగ్ అని ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.




# సన్‌రైజర్స్‌పై ఫ్యాన్స్ మండిపాటు


**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో తనకంటూ ప్రత్యేకస్థానంలో కొనసాగిన సన్‌రైజర్స్ లీగ్‌లోకి ప్రవేశించిన తొలి ఏడాదే 2013లో ప్లేఆఫ్స్‌చేరిన సన్‌రైజర్స్ 2016లో టైటిల్ గెలిచింది. తర్వాత వరుసగా నాలుగేళ్లపాటు ప్లేఆఫ్స్‌చేరడమే కాకుండా 2018లో రన్నరప్‌గా నిలిచింది. 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్‌గా ఇదేరోజు అంటే మే 29న గెలిచింది. ఆమ్యాచ్‌లోసన్‌రైజర్స్ ఓదశలో ఓటమి దిశగా సాగుతున్నట్లనిపించినా చివరి ఏడేనిమిది ఓవర్లలో ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పుంజుకుని జట్టును ఎనిమిది పరుగుల తేడాతో గెలిపించారు. సన్‌రైజర్స్ చరిత్రలోనే ఇది గుర్తుంచుకోదగ్గ విజయం. ఆరోజు తమ ఆటగాళ్లు టైటిల్ గెలిచిన ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేసే సన్‌రైజర్స్ ఈరోజును కనీసం గుర్తుంచుకోకపోవడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. యశస్వి జైస్వాల్ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం లండన్ వెళుతున్న విమానంలో సెల్ఫీదిగిన ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేసింది.

రెడ్‌బాల్‌క్రికెట్‌మోడ్ ఆన్ అంటూ క్యాప్షన్ జతచేసింది. యశస్వికి ఆల్‌దిబెస్ట్ చెప్పాలని కోరింది. తన జట్టు ఆటగాడు కాకపోయినా ఆతడిని ట్వీట్‌చేసిన సన్‌రైజర్స్ తాను ట్రోఫి గెలిచిన రోజును గుర్తుంచుకుని షేర్‌చేయకపోవడం ఫ్యాన్స్‌ను అసహనానికి గురిచేసింది. డేవిడ్ వార్నర్‌మీద కోపంతోనే ఆతడి కెప్టెన్సీలో గెలిచిన కప్‌ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేయడంలేదని ఫ్యాన్స్ మండిపడ్డారు. కనీసం డేవిడ్‌భాయ్‌లేని ఫోటో అయినా వేయాలి కదా అని కొందరు చెపుతున్నారు. ట్రోఫీ పోస్టు ఎక్కడా సిగ్గుచేటు ఐపిఎల్ 2016 విన్నర్ ఫోటోను ట్వీట్‌చేయలేని ఫ్రాంచైజీ శుద్ధదండగ అంటూ పోస్టులతో వెల్లువెత్తించారు. 2016సీజన్‌లో 848 పరుగులుచేసిన వార్నర్ సన్‌రైజర్స్ టైటిల్ గెలవడంలో కీలకంగా నిలిచాడు.

# ఐపిఎల్‌లో ధోనీ అరుదైన రికార్డు!




**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సరికొత్త రికార్డు సాధించాడు. ఐపిఎల్ చరిత్రలో 250 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడిగాధోనీ రికార్డుల్లోకి వచ్చాడు. ఐపిఎల్ 2023లోభాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు బరిలోకి దిగిన ధోనీ ఈ ఘనతను తన పేరిట రాసుకున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జాబితాలో ధోనీ తర్వాత ముంబయి కెప్టెన్ రోహిత్‌వర్మ 243, ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ 242, ఆర్సీబీ విరాట్‌కోహ్లీ 237, సిఎస్కే రవీంద్రజడేజా 225, పంజాబ్ సారధి శిఖర్‌ధావన్ 217, సిఎస్కే మాజీ ప్లేయర్లు సురేశ్‌రైనా 205, రాబిన్ ఊతప్ప 2025, అంబటిరాయుడు 203, రాజస్థాన్ అల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ 197 వరుసగా పదిస్థానాల్లో నిలిచారు. ఇకఫైనల్‌లో టాస్‌గెలిచిన ధోనీ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఇపుడు సిఎస్కే ఫైనల్‌మ్యాచ్ తలపడింది. ఎలాంటి మార్పులు లేకుండా రెండుజట్లు తుదిసమరంలో పాల్గొన్నాయి.



# రోహిత్‌తో కుర్రహీరో సెల్ఫీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌కు టీమిండియానుంచి లండన్‌కు పిలుపు అందింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో స్టాండ్‌బై ప్లేయర్‌గా జైస్వాల్‌కు అవకాశం వచ్చింది. రుతురాజ్‌గైక్వాడ్ పెళ్లికావడంతో ఆతనిస్థానం జైస్వాల్‌తోభర్తీ చేసారు. ఐపిఎల్ రెండో క్వాలిఫయర్‌లో ఓటమి తర్వాత ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ఉన్న టీమిండియా ఆటగాళ్లుకూడా ఇంగ్లండ్ బయలుదేరారు. ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మతోకలిసి జైస్వాల్‌కూడా విమానం ఎక్కాడు. ఈ సందర్భంగా రోహిత్‌తోకలిసి సెల్ఫీదిగిన ఆతడు దాన్ని సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఇంగ్లండ్‌కువెళుతున్నా. అదినేను నమ్మే రోహిత్‌శర్మతో కలిసి అని తన ఫోటోకు క్యాప్షన్ పెట్టాడీ లెఫ్ట్‌హ్యాండ్ ఓపెనర్. ఐపిఎల్‌లో జైస్వాల్ అద్భుతంగా ఆడాడు. మొత్తం 14 మ్యాచ్లఉ ఆడిన ఆతడు 163.61 స్ట్రైక్‌రేటుతో 625 పరుగులుచేసాడు. ఈ క్రమంలో ఒకసీజన్‌లో అత్యధికపరుగులుచేసిన అన్‌క్యాప్డ్‌ప్లేయర్‌గా రికార్డుసాధించాడు. కాగా ఈ మ్యాచ్‌కు రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యార్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్ వంటి కీలకమైన ఆటగాళ్లు దూరం అయ్యారు. ఇప్పటివరకూ ఎంపికయిన బృందంలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేశ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లున్నారు.


# ఐపిఎల్ ఫైనల్ తర్వాతనే ఆసియాకప్ వేదిక నిర్ణయం



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఫైనల్‌జరిగే సమయంలో ఆసియాకప్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ లీగ్‌కు ఆతిథ్యం ఇచ్చే ఛాన్స్ పాకిస్తాన్‌కు దక్కింది. అయితే తమ జట్టును పాక్‌కు పంపడం బిసిసిఐ కుదరదని తేల్చింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును పాక్‌కు పంపలేమని ఖరాఖండిగా చెప్పింది. ఇపుడు ఐపిఎల్ ఫైనల్‌మ్యాచన వీక్షించేందుకు ఆసియామండలి సభ్యదేశాల ప్రతినిదులు కూడా హాజరవుతున్నందున వారితో చర్చించి తుదినిర్ణయం తీసుకునేందుకు జైషా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. టోర్నీ ఫైనల్ తర్వాతనే ఎసిసి సెక్రటరీ జైషా ఆధ్వర్యంలో కార్యనిర్వాహక బోర్డు సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని చెపుతున్నారు. టోర్నీలో ఆరుదేశాలు ఆడతాయని, మిగిలిన 19 దేశాలకు ఈ విషయమై ఎలాంటి అవగాహన ఉండదని, వారి వైఖరి ఎలా ఉంటుందోకూడా చెప్పలేమని, అలాంటప్పుడు వారు ఈవిషయంలో ఎలా ఓట్లువేస్తారని ఎసిసి సభ్యుడొకరు చెప్పారు. ఐపిఎల్‌ఫైనల్ వీక్షించేందుకు బంగ్లాదేశ్, శ్రీలంక, ఆప్ఘనిస్తాన్, శ్రీలంక క్రికెట్‌బోర్డుల అధ్యక్షులు భారత్‌కు వస్తున్నారు. ఈసందర్భంగా ఆసియాకప్ పరంగాకూడా ఒకనిర్ణయానికి వచ్చేఛాన్స్ ఉందని తెలుస్తోంది. బిసిసిఐ కోరినట్లే జరగాలంటే ఆసియాకప్ వేదికను శ్రీలంక లేదా బంగ్లాదేశ్‌కు మార్చాల్సి ఉంటుంది. పాకిస్థాన్ మాత్రం అందుకు అంగీకరించడంలేదు.

# రోల్స్ రాయిస్‌కు కేంద్రం షాక్

**ముంబై, మే 29:** ప్రముఖ కార్ల కంపెనీ రోల్స్‌రాయిస్‌పై సిబిఐ కేసు నమోదైంది. భారత ప్రభుత్వాన్ని మోసం చేసిందనే ఆరోపణల నేపథ్యంలో రోల్స్ రాయిస్‌పై సోమవారం సిబిఐ కేసు నమోదు చేసింది. 24 హాక్‌జెడ్, 115 అడ్వాన్స్ కొనుగోలులో అవినీతికి పాల్పడిందని సిబిఐ పేర్కొంది. బ్రిటిష్ ఏరోస్పేస్ కంపెనీ రోల్స్ రాయిస్ ఇండియా ప్రైవేట్




లిమిటెడ్, టిమ్ జోన్స్, డైరెక్టర్ రోల్స్ రాయిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్రైవేట్ డీలర్స్ సుధీర్ చౌదరి, భాను చౌదరి, పలువురు ప్రభుత్వ ఉద్యోగులపై సిబిఐ కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. 2003 సెప్టెంబరు 3న జరిగిన రక్షణ మంత్రిత్వ శాఖకు సంబంధించిన సమావేశంలో కేబినెట్ కమిటీ, 66 హాక్ 115 విమానాల సేకరణకు భారత్, యుకె ప్రభుత్వాల మధ్య ఒక అంతర్ ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుంది. అయితే నిరంతర ఉత్పత్తి కోసం మార్చి 19, 2004న రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ఒప్పందాలలో మధ్యవర్తిత్వం వహించిన రోల్స్ రాయిస్, ప్రభుత్వానికి ఎటువంటి సిఫార్సు చేయలేదని, ఒప్పందం కూడా కుదుర్చుకోలేదని సిబిఐ పేర్కొంది. దీంతో భారత్, ఇతర దేశాలలో ప్రాజెక్ట్‌లను భద్రపరచడంలో రోల్స్ రాయిస్ అవినీతి కార్యకలాపాలకు పాల్పడిందన్న ఆరోపణలపై సిబిఐదర్యాప్తు చేస్తోంది. అంతేకాకుండా రోల్స్ రాయిస్ కంపెనీ పన్ను వ్యవహారాలపై విచారణను అడ్డుకునేందుకు ఇన్‌కం టాక్స్ అధికారులకు కూడా లంచాలు ఇచ్చిందని యుకే ఎస్సీఓ విచారణలో వెల్లడైంది. అంతేకాకుండా యుద్ధ విమానాల కొనుగోలు కోసం రష్యాతో రక్షణ ఒప్పందాలకు సంబంధించి సుధీర్ చౌదరితో సంబంధమున్న పోర్ట్స్‌మౌత్ అనే కంపెనీ పేరిట స్విస్ బ్యాంకు ఖాతాలో రష్యా ఆయుధ కంపెనీలు 100 మిలియన్ల జిబిపిని డిపాజిట్ చేసినట్లు విచారణలో వెల్లడైంది.

# గుర్తింపు కార్డు లేకుండానే నోట్ల మార్పిడి: ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 29:** ఎలాంటి గుర్తింపు రుజువు అవసరం లేకుండా రూ.2వేల నోట్లను మార్చుకోవడానికి అనుమతించే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నోటిఫికేషన్‌లను




సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. రిక్విజిషన్ స్లిప్, గుర్తింపు రుజువు లేకుండా రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు వీలు కల్పిస్తూ ఆర్‌బిఐ, ఎస్‌బిఐ చేసిన నోటిఫికేషన్‌లను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్‌లతో కూడిన డివిజన్ బెంచ్ తిరస్కరించింది. 'వేర్పాటువాదులు, ఉగ్రవాదులు, మావోయిస్టులు, మాదక ద్రవ్యాల స్మగ్లర్లు, మైనింగ్ మాఫియాలు, అవినీతిపరులు రూ.2వేల నోట్లు మార్పిడి చేసుకునే అవకాశం ఉంది' అని పిటిషనర్, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ వాదించారు. నోటిఫికేషన్‌లు ఏకపక్షంగా, అహేతుకంగా ఉన్నాయని, రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ చలామణి నుంచి ఉపసంహరించుకున్న రూ.2వేలనోట్లను మార్చుకోవడానికి ఎటువంటి ఫారమ్, గుర్తింపు రుజువు అవసరంలేదని ఎస్‌బిఐ తెలిపింది. "ప్రజలందరికీ ఒకేసారి రూ.20వేల పరిమితి వరకు రూ.2వేల మార్పిడిసౌకర్యం ఎటువంటి రిక్విజిషన్ స్లిప్ పొందకుండా అనుమతించబడుతుంది' అని బ్యాంకు మే 20 సర్క్యులర్‌లో పేర్కొంది. ఇందుకు గుర్తింపు రుజువు అవసరం లేదని పేర్కొంది. కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే లక్ష్యం నెరవేరిందని ఆర్‌బిఐ మే 19న రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. రూ.2వేల నోట్లు చట్టబద్ధమైన టెండర్‌గా కొనసాగుతాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది.

# ఐసిఐసిఐ లాంబార్డ్ షేర్లు జోష్

**ముంబై, మే 29:** ఐసిఐసిఐ లాంబార్డ్‌లో 4శాతం వాటాను పెంచుకోవాలని ఐసిఐసిఐ బ్యాంకు బోర్డు నిర్ణయం తీసుకోవడంతో ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కో లిమిటెడ్ షేర్లు ప్రారంభ ట్రేడ్‌లో 11శాతం ర్యాలీ చేశాయి. ఐసిఐసిఐ బ్యాంకు బోర్డు మే 28న జరిగిన ఎక్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్‌లో బహుళ లావాదేవీలలో 4శాతం వాటాను పెంచడానికి ఆమోదించింది. సాధారణబీమా విభాగంలో బ్యాంకు 48.02 శాతం వాటాను కలిగి ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు సెప్టెంబరు 9, 2024 నాటికి 4శాతంలో కనీసం 2.5శాతం కొనుగోలు చేయాలని యోచిస్తోంది. బీమా వెంచర్లలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా బ్యాంకులు 30శాతం కంటే తక్కువ, 50శాతం కంటే ఎక్కువ కలిగి ఉండవచ్చు. దేశంలోని రెండవ అతిపెద్ద ప్రైవేట్ రంగ రుణదాత ఐసిఐసిఐ బ్యాంకు, సాధారణ బీమా సంస్థలో తన వాటాను 30శాతం కంటే తక్కువకు తగ్గించుకోవాలని గతంలో కోరింది. ఆర్‌బిఐ ఆమోదానికి లోబడి డిసెంబరు 23, 2023 నుంచి డిసెంబర్ 22, 2025 వరకు అమల్లోకి వచ్చే మరో రెండేళ్ల పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సందీప్ బాత్రాను మళ్లీ నియమించేందుకు తమ బోర్డు ఆమోదం తెలిపిందని ఐసిఐసిఐబ్యాంకు ఎక్ఛేంజీలకు తెలియచేసింది. ఈ పునరుద్ధరించబడిన రెండు సంవత్సరాల పదవీ కాలం వాటాదారులచేగతంలో ఆమోదించబడిన ఐదు సంవత్సరాల వ్యవధిలో ఉందని బోర్డు గుర్తించింది అని అది పేర్కొంది. అదనంగా హరి ముంద్రా, బి శ్రీరామ్, ఎస్ మాధవన్‌లను ఐసిఐసిఐ బోర్డు రెండవసారి తిరిగి నియమించింది.

# ఆర్థిక వృద్ధికి పన్ను తగ్గింపులే మేలు

**న్యూఢిల్లీ, మే 29:** మోడీ ప్రభుత్వం గతంలో ఉన్న వివిధ పన్నులను తీసివేసి వాటి స్థానంలో ఒకే పన్నుగా జిఎస్‌టిని ప్రవేశపెట్టింది. ఆదాయపు పన్ను విషయంలోనూ గతంలో ఉన్న శ్లాబులను తగ్గిస్తూ, ఈ యేదాది కొన్ని సంచలన నిర్ణయాలను కూడా తీసుకుంది. అయితే ఇప్పటికే పర్సనల్ టాక్స్‌పై విమర్శలు వస్తున్నాయి. భారతదేశం ప్రపంచంలో అత్యంత ధనిక దేశం కాకపోయినప్పటికీ, ఇక్కడ పన్నుల వసూళ్లు అత్యధికంగా ఉన్నాయని ప్రఖ్యాత ఆర్థికవేత్త సుర్జిత్ భల్లా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతమున్న ఆదాయపు పన్ను రేటును 40 నుంచి 25శాతానికి తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి టాక్స్ తగ్గింపు మంచి మార్గమని సూచించారు. కేంద్రం, రాష్ట్రాలతో పాటు స్థానిక సంస్థల వారీగా చూస్తే పన్నుల వసూళ్ల దేశ జిడిపిలో దాదాపు 19శాతం ఉన్నట్లు భల్లా చెప్పారు. మనం దీనిని 2 శాతం తగ్గించే దిశగా ప్రయత్నం చేయాలి. ప్రత్యక్ష పన్నుల విషయానికి వస్తే, మొత్తం




టాక్స్ రేటు 25శాతం కంటే ఎక్కువ ఉండకూడదని నేను భావిస్తున్నాను. సర్ ఛార్జీలు మొదలైన వాటితో కలిసి ప్రస్తుతం ఇది 40 శాతానికి దగ్గరగా ఉంది. కార్పొరేట్ పన్ను మాదిరి గానే ఆదాయపు పన్ను రేటు కూడా ఉండాలి అన్నారు. కేవలం ఏ ఒక్క వర్గానికి కాకుండా సమాజంలో అందరిపై పన్నులు తగ్గించాల్సిన అవసరం ఉంద ని భల్లా అభిప్రాయపడ్డారు. పన్ను ఎగవేతలను తగ్గించేందుకు ట్యాక్సేషన్ విధానాన్ని మరింత క్రమబద్ధీకరించాలని సూచించారు. అయితే 2023-24 బడ్జెట్‌లో హై నెట్ వర్త్ ఇండివిద్యువల్స్‌పై విధించే సర్ ఛార్జ్‌లో కోత విధించడం ద్వారా అత్యధిక ఆదాయ టాక్స్ రేటు 42.74శాతం నుంచి తగ్గించబడింది. ఫలితంగా ప్రస్తుతం ఇండియాలో అత్యధిక ఆదాయపు పన్ను రేటు 39శాతంగా ఉంది.

# యూరప్ ఎగుమతులకు జర్మనీ మాంద్యం ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, మే 29:** జర్మనీలో ఆర్థిక మాంద్యం కారణంగా భారత్‌లోని కెమికల్స్, యాంత్రాలు, దుస్తువుల, ఎలక్ట్రానిక్స్ వంటి వివిధ రంగాల నుంచి యూరప్‌కు ఎగుమతులపై ప్రభావం పడుతుందని సిఐఐ ఎక్జిమ్ కమిటీ చైర్మన్‌అన్నారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ వృద్ధి రేటు గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో 0.5 శాతం పడిపోయింది. అంతకుముందు త్రైమాసికంలోనూ 0.3శాతం పడిపోవడంతో మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటోంది. 2022లో భారత్ మొత్తం ఎగుమతుల్లో జర్మనీ 4.4శాతం వాటాను కలిగి ఉంది. అందులో అత్యధికంగా సేంద్రీయ రసాయనాలు, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, పాదరక్షలు, ఇనుము, ఉక్కు, తోలు ఉత్పత్తులున్నాయి. ప్రస్తుతం జర్మనీలో




మాంద్యం కారణంగా వీటి ఎగుమతులు తీవ్రంగా దెబ్బతింటాయని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అంతేకాకుండా మరోవైపు జర్మనీ మాంద్యంతో మొత్తం యూరప్‌కు జరిగే ఎగుమతులపైనే ప్రభావం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్ ఎగుమతుల్లో యూరప్ వాటా 14శాతం ఉంది. అందులో జర్మనీ అగ్రస్థానంలో ఉండగా, నెదర్లాండ్స్, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానంలో ఉన్నాయి.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 344 పాయింట్లు పెరిగి 62,846 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 99 పాయింట్లు పెరిగి 18,598 పాయింట్ల వద్ద నిలిచింది. 2025 వరకు 31.4 లక్షల కోట్ల డాలర్ల రుణ పరిమితిని నిలిపివేయడం ద్వారా ఆర్థికంగా అస్థిరపరిచే డిఫాల్ట్‌ను నివారించడానికి కాంగ్రెస్ రిపబ్లికన్ మెకార్తీ, యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్ అంగీకరించారు. దీంతో మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, టాటా మోటార్స్, ఎస్‌బిఐఎన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐటిసి,



మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ఉన్నాయి. సన్‌ఫార్మా, టెక్‌మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతిసుజుకి, ఇన్ఫోసిస్, విప్రో, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్‌ఎం స్టాక్ దాదాపు 4శాతం లాభపడింది. మంచి ఫలితాలతో పాటు మోతీలాల్ ఓస్వాల్ ఎంఅండ్‌ఎంకు టార్గెట్ ధర రూ.1500 ఇచ్చిం ది. దీంతో స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. ఎన్‌డిటివి స్టాక్ అప్పర్ సర్క్యూట్‌లో లాక్ అయింది. ఈ స్టాక్ 5శాతం పెరిగింది. ఐటి, ఆయిల్ అండ్ గ్యాస్ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు మెటల్ ఇండెక్స్ ఒకశాతం వృద్ధితో ముగిశాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.4శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3శాతం పెరిగాయి. ఎస్‌ఎంఎల్ ఇసుజు ఆదాయం మార్చితో ముగిసిన త్రైమాసికంలో 70శాతం పెరిగింది. నికర లాభం రూ.26.79 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు సోమవారం రూ.1,124 వద్ద ఏడేళ్ల గరిష్టానికి చేరి, చివరికి 4.80శాతం లాభపడి రూ.1,069 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.64 రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14